epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

6-7-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 157
పేజీలు: 10+4 వెల: 6.50



శుక్రవారం లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద సతీమణితో కలిసి కీర్‌స్టార్మర్ విజయ దరహాసం

# బ్రిటన్‌లో 'లేబర్'కు జై

## సాధారణ ఎన్నికల్లో కంగుతిన్న కన్సర్వేటివ్‌లు

## ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా

## సునాక్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఓటమి

## కొత్తనేతగా కీర్ స్టార్మర్

## బకింగ్‌హామ్ ప్యాలెస్ నుంచి ప్రకటన రాగానే ప్రధానిగా స్టార్మర్ బాధ్యతల స్వీకారం

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ అనూహ్య విజయం సాధించింది. ఇప్పటివరకూ అధికారంలో ఉన్న కన్సర్వేటివ్స్ భారీ ఓటమి చవిచూసారు. రిషిసునక్ పాలన యంత్రాంగం ప్రజలకు రుచించలేదు. మొత్తం 650 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ 412 స్థానాల్లో విజయం సాధించింది. కన్సర్వేటివ్స్ 121 స్థానాల్లో విజయం సాధించారు. ఎల్డీ పార్టీ 71 స్థానాల్లోను, ఎస్ఎన్‌పి తొమ్మిది, ఎస్ఎఫ్ ఏడు, ఇతరులు 28 స్థానాల్లో గెలిచారు. 2019 నాటి ఎన్నికల్లో లేబర్ పార్టీకి వచ్చిన స్థానాలకంటే అదనంగా 211 స్థానాలు వచ్చాయి. అలాగే కన్సర్వేటివ్స్‌కు మాత్రం 250 స్థానాలు తగ్గాయి. అదేవిధంగా లిబరల్‌డెమొక్రాట్స్‌కు 63 స్థానాలు ఎరిగాయి. అదేవిధంగా ఎస్ఎన్‌పీకి 38 స్థానాలు తగ్గాయి. ఎస్ఎఫ్ స్థానాలు యధాతథంగా ఉంటే ఇతరులు 28 >>2

| మొత్తం సీట్లు - 650 | |
|---|---|
| లేబర్ పార్టీ | 412 |
| కన్సర్వేటివ్స్ | 121 |
| లిబరల్ డెమొక్రాట్స్ | 71 |
| స్కాటిష్ నేషనల్ పార్టీ | 9 |
| సిన్‌ఫీన్ | 7 |
| ఇతరులు | 28 |

# ఆర్థికసాయం అందించండి

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

## అమరావతి అభివృద్ధి, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సహకరించాలని వినతి

## కేంద్రబడ్జెట్‌లో ఎపికి నిధులు పెంచాలని కోరిన సిఎం

## గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, మరికొందరు కేంద్రమంత్రులతో భేటీ



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పుల భారంతో ఉన్న ఆంధ్ర పదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వయంగా విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నగరంతో పాటు వెనుబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు. ఢిల్లీలో శుక్రవారం కుడా ముఖ్యమంత్రి చంద్ర బాబు పర్యటన కొనసాగింది. ఈ రోజు ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అవసరతలు, ఆయా ప్రాజెక్టు నిధులు, విభజన వాటాలు తదితరం శాలపై ఆమెకు వినతి పత్రం సమర్పించారు. దాదాపు 50 నిమిషాల పాటు ఆమెతో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-2019 మధ్యకాలంలో ఎన్డీఏ ప్రభుత్వ కాలంలో రాష్ట్రం బాలారిష్టాలను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో ఆత్మ విశ్వాసంతో అడుగులు వేసిన విషయాన్ని చంద్రబాబు నిర్మలాసీతారామన్‌తో ప్రస్తావించారు. 2019-24 మధ్య అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. ఆ ప్రభుత్వ దుష్ప రిపాలన కారణంగా రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. ప్రభు త్వరంగ సంస్థలన్ని ఆర్థిక సంక్షోభాన్ని చవిచూ స్తున్నాయన్నారు, నగర, పట్టణ, గ్రామీణాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రహదారుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. 2023-24లో రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో 33.32శాతానికి చేరకు న్నాయన్నారు. 2019-20లో అది 31.02శాతమే ఉందని గుర్తు చేసారు. రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక అవసరాలను ఆమెకు వివరించారు, ఏపీకి నిదులు కేటాయింపులు ఎందుకు పెంచాల్లో తమకు వినతిపత్రంలో సవివరంగా తెలిపినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించాలని నిర్మలా సీతారామన్ సీఎం చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో పనిచేయకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ దారుణంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సహజ వనరుల దోపిడీ, మానవ వనరుల అభివృదిని గత ప్రభు త్వం విస్మరించిందన్నారు. ఆదాయాలు పడిపోయి అప్పులు భారీగా పెరిగిపోయినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పోలవరం ప్రాజెక్టు, ఇతర జలవనరులు, రహదారులు, రాజధాని నిర్మాణం గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. దీని వలన చాలా నష్ట పోయామన్నారు. రాష్ట్ర ఆదాయం కంటే జీతాలు, పింఛన్లు, అప్పులు చెల్లింపులు పెరిగిపోయాయన్నారు. దీని వల్ల మూలధన వ్యయం కోసం ప్రభుత్వంవద్ద ఆర్థిక వనరులు లేకుండా పోయాయని ఆర్థిక మంత్రికి చంద్రబాబు తెలిపారు. మద్యంపై భవిష్యత్తులో వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కొలుకోలేని స్థితికి తీసుకొని వచ్చిందన్నారు. >>2



కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకి వినతి పత్రం అందిస్తున్న రాష్ట్రమంత్రి భరత్

## విజయవాడ, కర్నూలు మధ్య త్వరలో విమానాలు

### మంత్రి టిజి.భరత్

**విజయవాడ, జులై 5, ప్రభాతవార్త :** రాష్ట్రరాజధాని అమరావతి నుండి కర్నూలుకు త్వరలో విమానసర్వీసులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్రపరిశ్రమలశాఖా మంత్రి టి.జి.భరత్ తెలిపారు. ఈమేరకు న్యూడిల్లీలో కేంద్ర పౌరవిమానయాన శాఖా మం త్రి కింజారపు రామ్మోహననాయుడును కలిసి వినతి పత్రం అందచేసారు. కర్నూలు విమానసౌకర్యం కల్పించటంతోపాటు కర్నూలువిమానాశ్రయంలో నైట్‌ల్యాండిగ్ సౌకర్యం కల్పించాలని రామ్మోహన్‌నాయుడుకు విజ్ఞప్తి చేసారు. కర్నూలుకు విమానసౌకర్యం కల్పిస్తే ఓర్వకల్లులోని పారిశ్రామిక >>2

# నేడు రేవంత్‌తో బాబు భేటీ

## విభజన సమస్యలపై చర్చించనున్న ఇద్దరు సిఎంలు

## తెలంగాణతో ఇంకా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు

## హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరగనున్న సమావేశం

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీకి హైద రాబాద్ ప్రజాభవన్‌లో ఈ నెల 6న జరుగుతుంది. అత్యంత ప్రాధాన్యతాంశాల్లో ఒక నిర్ణయం తీసుకునే దిశలో ఈ సమావేశం జరుగుతుంది. ఇందుకు అవసరమైన దస్త్రాలతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు ఇప్పటికే తమ, తమ రాష్ట్రాల సమస్యలపై ఢిల్లీల్లో పర్యటించారు. కీలకంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ క్రమంలో ఎపీ సీఎం చంద్రబాబు, టీజీ సీఎం రేవంత్‌రెడ్డి తమ రాష్ట్రాల పరిధిలోని పలు అంశాలపై కీలకంగా చర్చించి పరిష్కరించుకోనున్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే మొదటి సారి, ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10 లో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశముంది. విద్యుత్ సంస్థలకు సంబందించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశముంది. దాదాపు రూ.24వేలకోట్లు ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని తెలంగాణ చెబుతోంది. కానీ, రూ.7వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఏపీ పట్టుబడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలుచేపట్టిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకక దృష్టి సారించారు. మార్చి నెలలో సీఎం చొరవతో దిల్లీలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి సంభందించిన చిక్కుముడి కూడా వీడిపోయింది. ఇప్పటి వరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్యదాదాపు 30సమావేశాలు జరిగాయి. షెడ్యూల్ 9లో ఉన్న మొత్త 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంభందించి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంకుదరలేదు. పదో షెడ్యూల్‌లో ఉన్న 142సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి.



## ఎపి పునర్నిర్మాణమే

# కీలక లక్ష్యం

### కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం లభిస్తుందని ఆశిస్తున్నా: ఢిల్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణమే తమ ముందున్న కీలక లక్ష్యమని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. అయిదేళ్ళపాటు ఆ దిశలో తమ అడుగులు ముందుకు వేస్తామన్నారు. ఇందుకు కేంద్రం నుంచి తమకు సంపూర్ణ సహకారం లభిస్తోందన్న ఆశాభావంతో ఉన్నామన్నారు. ఢిల్లీ పర్యటన ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదే. పదే జగన్ ప్రస్తావన తీసుకుని రావడం తమకు ఇష్టం లేకున్నా, ప్రజలకు వాస్తవాలు చెప్పక తప్పడంలేదన్నారు. అయిదేళ్ళ జగన్ పాలనలో సరిదిద్దలేనంతగా రాష్ట్రానికి అన్ని రంగాల్లో నష్టంజరిగిందన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేని గొప్పవనరులు మా రాష్ట్రా నికి ఉన్నాయన్నారు. నదుల అనుసంధానం >>2

## గృహ నిర్బంధంలో రైల్వే ఉన్నతాధికారి

### సిబిఐ సోదాల్లో భారీ ఎత్తున నగదు, బంగారం లభ్యం

### అరెస్టు కోసం రైల్వేజిఎం అనుమతి కోరిన సిబిఐ

**గుంతకల్లు, జులై 5:** దక్షిణమధ్యరైల్వే గుంతకల్లు డివిజన్ అత్యున్నత హోదాలో పనిచేస్తున్న ఉన్నతాధికారిని సిబిఐ అదుపులోకి తీసుకునేందుకు జనరల్‌మేనేజర్ అనుమతి మంజూరుచేసినట్లు అభిజ్ఞవర్గాల సమాచారం. గురువారం సిబిఐ అదుపులోకి తీసుకున్నా ఐదుగురు సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు డివిజన్‌లో పనిచేస్తున్న అత్యున్నత ఉన్నతాధికారి నివాసం నుంచి వస్తున్న సమాచారం మేరకు రెండు కిలోల బంగారం భారీ ఎత్తున నగదు లభించిందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే సిబిఐ అదుపులో ఉన్న నిందితులు ఇచ్చిన సమాచారంమేరకు సిబిఐ అధికారులు డివిజన్‌లో పనిచేస్తున్న అత్యున్నత ధికారిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు జనరల్‌మేనేజర్ అనుమతి కోరగా ఆయన మంజూరు చేసినట్లు సమాచారం. గతంలో గుంతకల్లు డివిజన్‌లో పనిచేసి సికింద్రాబాద్‌కు ఇటీవల బదలీ అయిన ఒక ఇంజనీరింగ్ కేడర్ ఉన్నతాధికారిని కూడా విచారణనిమిత్తంప్రత్యేక వాహనంలో గుంతకల్లుకు రప్పిస్తున్నారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే ఉన్నతాధికారి గృహనిర్బంధంలోఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఆయన ఇల్లు కార్యాలయం అన్నింటా సిబిఐ సోదాలుచేస్తోంది. కిలోల కొద్దీ బంగారం, భారీ ఎత్తున నగదు ఇప్పటికే స్వాధీనంచేసకున్న అధికారులు ఆయన్నుఅదుపులోకి తీసుకుని మరింతగా విచారించాలని జనరల్‌మేనేజర్ అనుమతి పొందినట్లు తెలుస్తోంది.

## కృష్ణా ఆయకట్టుకు

# ఆగస్టు దాకా నీరు అసాధ్యం

### రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జూలై5, ప్రభాత వార్తప్రతి నిధి:** కృష్ణా డెల్టాఆయకట్టుకు ఆగస్టు వరకు సాగునీరు అందివ్వడం సాధ్యం కాదని ఏపీ జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేసారు. శుక్రవారం సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. అనం తరం ఆయన పబ్లిసిటిసెల్‌లో మీడియాతో మాట్లాడుతూ .రైతులకు సాగునీరు అందించే విషయంలో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. పులిచింతల ప్రాజెక్టులో గతంలో 40 టీఎంసీలు నిల్వ ఉంచుకుని వాడుకునే వాళ్ళమన్నారు. పులిచింతల రిజర్వాయరులో అర టీఎంసీ కుడా నీరు లేదన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు కొంచెం మంచినీరు. సాగునీరు ఇవ్వగలుగుతున్నా మన్నారు. ఐదేళ్ళగా నిర్వహణ సరిగ్గా లేనందున పట్టిసీమ మోటార్లు పనిచేయడం లేదన్నారు. ఎంతో దూరదృష్టితో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును నిర్మించారన్నారు. అయితే కేవలం కక్ష సాధింపు వైఖరిలో జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మూలనపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. చివరికి వర్షాభావ పరిస్థితుల్లో ఈ పట్టిసీమ ఎత్తిపోతలే దిక్కు అయిందన్నారు. జగన్ పరిపాలన వల్ల జలవనరుల శాఖ బాగా నష్టపోయిందన్నారు. అసమర్థపాలన వల్ల సాగునీటి ప్రాజెక్టులు 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళాయని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టు పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ మన జీవనాడి అన్నారు. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టును నిర్మించే దిశలో సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పోలవరం 72శాతం పూర్తయితే, వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కేవలం 3.84శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్ళించారు. తెలుగుదేశం హయంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కాయి. గిన్నిస్ బుక్ రికార్డు పనుల సందర్భంలో లభించింది. ఏజెన్సీ మార్చకపోతే 2020 నాటికే ప్రాజెక్టు పూర్తయింది. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యుత్తు ఉత్పత్తి కోల్పోయాం, దీని ద్వారా రూ.3వేల కోట్లు నష్టపోయామన్నారు. పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45వేల కోట్లు నష్టం జరిగిందని వివరించారు. అంతరా జతీయ ,దేశీయ నిపుణుల సాయంతో సమస్యని అధిగమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్ళు అధిగమిస్తామన్నారు. ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మత్తు ఇంకా కష్టమైన పని, పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృధా చేసారు., అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయన్నారు., కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియని వారు మాపై విమర్శలు చేసారన్నారు. పోలవరంపై సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేసారన్నారు. విదేశీ నిపుణులు పరిశీలించారన్నారు. వారు దయాఫ్రం వాల్ తిరిగి కట్టాలంటున్నారన్నారు. ప్రాజెక్టు ఎంత కాలంలో బాగు చేయగలమో నిపుణులే తేల్చాలన్నారు. జగన్ అరాచకంతో నిపుణులు కుడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారులన్ని మారుస్తున్నామన్నారు. ఇరిగేషన్ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సి, ఎస్ఈలు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.



## డిప్యూటీ సిఎం పవన్ వారాహి దీక్షపూర్తి

**అమరావతి, జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని కాంకిస్తూ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చేపట్టిన వారాహి ఏకాదశ దిన దీక్ష వారాహి అమ్మవారి ఆరాధాన, కలశోద్వాసన క్రతువుతో పరిసమాప్తమైంది. ప్రదోషకాలానా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్యదీక్షాబద్దులైన పవన్ వారాహి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏక హారతి, ద్వి హారతి, త్రి హారతి, చతుర్ధ, పంచ, నక్షత్ర హారతులను అమ్మవారికి సమర్పించారు. చివరగా, కుంభ హారతితో వారాహి ఏకాదశ దిన ఆరాధన సంపూర్ణంఅయ్యింది. వేదపండితులుబ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్‌శర్మ, హరనాధ్ శర్మ, వేణుగోపాల శర్మ పూజా క్రతవు పూర్తిచేసి ఆశీర్వచనాలు అందజేశారు.

**చాతుర్మాస దీక్ష:**

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చాతుర్మాస దీక్ష చేయనున్నారు. గృహస్తాచారరీతిలో ఈ దీక్షను తలపెడుతున్నారు. అధికారిక కార్యకలాపాలు కొనసాగిస్తూనే శుభతిథుల్లో మాత్రం దీక్షవస్త్రాలను ధరిస్తారు. దీక్షా కాలంలో సాత్వికాహారం మాత్రమే ఆయన స్వీకరించనున్నారు.

## జగన్‌తో ముద్రగడ, మహేష్ రెడ్డి భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** కాపులను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలంటూ ఉద్యమాలు నిర్వహించిన ఆ సామాజిక వర్గ నేత మాజీ సీఎం జగన్‌ను కలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎంఎల్ఏ కాసు మహేష్‌రెడ్డి జగన్‌ను కలుసుకున్నారు. ఇటీవల బెంగుళూరు నుంచి తాడేపల్లిలోని తమ కార్యాలయానికి చేరుకున్న జగన్‌ను అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమవుతున్నారు. ఆయా జిల్లాల నేతలకు ఒడిన నేతలకు ఆయన కౌన్సిలింగ్ చేస్తున్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్తున్నారని కొందరు నేతలు ఆయన దృష్టికి తీసుకుని వస్తున్నారు. వెళ్ళేవారిని ఆపాలన్న ఆగరు, కాబట్టి ఆ దిశలో ఆలోచించవద్దని జగన్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలిస్తే తన పేరు చివర రెడ్డి చేర్చుకుంటానన్న కాపు నేత ముద్రగడ పద్మనాభం అన్నట్లుగానే గెజిట్ పరంగా తన పేరును కాపుల నుంచి తీవ్ర వ్యతిరేక వ్యక్తమవుతున్న పద్మనాభరెడ్డిని మార్చుకున్నారు. తనకు ఎవ్వరులేని ఆయన వ్యాఖ్యానించినట్లు కథనాలు >>2



శుక్రవారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాస గృహాలను పరిశీలిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు

# 9నెలల్లో పూర్తి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**సచివాలయం,జూలై 5,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల భవనాలను 9నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యాన పాత్రుడు సిఆర్డీఏ అధికారులను కోరారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్లో సిఆర్డీఏ, అసెంబ్లీ అధికారులతో అసెంబ్లీ భవనం, ఆ ప్రాంగణంలోని మీడియా పాయింట్‌తో కూడిన అనెక్సా భవనం నిర్వహణ, రాయపూడిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల భవన సముదాయాలపై ఆయన సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, >>2




శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఆర్థికసాయం అందించండి

>> ప్రజావసరాలు తీర్చడానికి ప్రస్తుతం ఆర్థిక వనరులు లేని పరిస్థితి తలెత్తిం దన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను ఇవ్వకపోతే ఈ సవాళ్ళు నుంచి బయటపడటం కష్టమని ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు తెలిపారు. గాడి తప్పిన ఏపీ ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే కేంద్ర సహకారం తప్పని సరి అన్నారు. ఈ నెల్లో ప్రవేశపెట్టే కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఏపీకి నిధులు భారీగా కేటాయించాలని కోరారు. సీఎం చంద్రబాబుపై విజ్ఞప్తిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలరీతిలో స్పందించారు. వీలైనంత వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఆర్థిక భరోసా అందిస్తామని ఆమె వాగ్దానం చేసారు. నిర్మలా సీతారామన్‌ను ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. సీతారామన్‌తో చంద్రబాబు నిర్వహించిన బేటీలో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, పలువురు ఎన్డీఏ ఎంపీలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, రహదారులు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, ఇంధనశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, పెట్రోలియం శాఖా మంత్రి హర్‌దీప్‌సింగ్‌పురి, 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాలతో వరుసగా సమావేశమయ్యారు. రాష్ట్రాన్ని ఆర్థిక సహకారంతో పాటు పలు రంగాల్లో కేంద్ర సహకారాన్ని అభ్యర్థించారు. రాష్ట్రానికి స్వల్ప కాలానికి రాష్ట్రానికి ఆర్థికంగా చేయూత నివ్వడం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పునః ప్రారంభానికి సత్వర చర్యలు తీసుకోవడం, అమరావతి రాజధాని ప్రాంతంలో ముఖ్యమైన మౌలిక వసతులు, ప్రభుత్వ భవనాల సముదాయం పూర్తి సమగ్ర ఆర్థిక సాయం అందించడం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు ఇవ్వడం. రాష్ట్రాలకు మూలధన వ్యయం అందించే ప్రత్యేక పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనపు కేటాయింపులు జరపడం, రహదారులు, వంతెనలు, మంచినీరు. సాగునీరు ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడటం, బుందేల్‌ఖండ్ ప్యాకేజీ తరహాలో రాష్ట్రానికి వెనుకబడిన ప్రాంతాలకు మద్దతు పలకడం. దుగ్గరాజపట్టణం పోర్టు పూర్తి చేసేలా రాష్ట్రానికి చేయూతను అందించడం వంటి అంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు అందించిన విజ్ఞాపన పత్రాల్లో కీలకంగా అభ్యర్థించారు.

## ఎపి పునర్నిర్మాణమే కీలక లక్ష్యం

>> తో అద్భుతాలు సాధించవచ్చునన్నారు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వొచ్చునన్నారు. కేంద్రం నుంచి ఎటువంటి పదవులు ఆశించలేదన్నారు. వాజ్‌పాయ్ ప్రభుత్వంలోను పదవులు ఆశించలేదన్నారు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని అప్పట్లో వాజ్‌పాయ్ కోరినా అంగీకరించలేదన్నారు. ఎన్డీయే ఉన్నందున అప్పుడు స్పీకరు పదవి తీసుకున్నామన్నారు. ఇప్పుడు కుడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నామన్నారు. జగన్ పాలనతో అమరావతిపై జనాకర్షణ తగ్గిందన్నారు. రాజధానికి పూర్వవైభవం తీసుకుని రావడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అక్కడ 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయన్నారు. రాజధానికి అసవరమైన మౌలిక వసతులన్ని కల్పిస్తున్నామన్నారు. అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్‌సహా అన్ని పూర్తి చేస్తామన్నారు. తొలుత నిర్మాణంలో ఉన్నవాటికి ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో కుల గణన స్థానంలో నైపుణ్య గణన చేస్తామన్నారు. నైపుణ్యగణనకు త్వరలోమార్గదర్శకాలు విడుదలచేస్తామ న్నారు. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తామన్నారు. స్వల్ప, మధ్య, ధీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తామన్నారు. పీపీపీ నమూనా స్థానంలో పీ-4విధానం తెస్తామన్నారు. దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్ప కుండా హాజరవుతానన్నారు. మళ్ళీ జగన్ వస్తే ఎలాఅని పెట్టుబడుదారులు అడుగుతున్నారు. డెవిల్‌ను నియంత్రించాం. ఇకపై ఎవ్వరికి ఇబ్బంది ఉండదన్నారు. ప్రజలుకు ఇచ్చినవాగ్దానాల న్నింటిని అమలు చేస్తుందన్నారు. కేంద్ర సహకా రంతో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.

## విజయవాడ, కర్నూలు మధ్య త్వరలో విమానాలు

>> వాడలోని పారిశ్రామికవేత్తకు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుందని, తద్వారా ఓర్వకల్లు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని భరత్ తెలిపారు. భరత్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి విజయవాడ-కర్నూలు మధ్య విమానసర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని, సంవత్సర కాలంలో కర్నూలో నైట్ ల్యాండింగ్ ఏర్పాట్లు చేయిస్తామని కేంద్రమంత్రి హామీ ఇవ్వటంతోపాటు ఈమేరకు పనులు ప్రారంభించాలని మంత్రి ఆధికారులను ఆదేశించినట్లు భరత్ తెలిపారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి భరత్ ఈసందర్భంగా తెలిపారు. **ముంబాయికి మరో విమానసర్వీసు :** రాష్ట్రరాజ ధాని అమరావతి నుండి దేశ ఆర్థికరాజధాని ముంబాయికి మరో విమానసర్వీసు అందుబాటు లోకి రానుంది. ఈమేరకు అగష్టు 16వతేదీ నుండి ఈరెండు పట్టణాల మధ్య నేరుగా విమానసర్వీసులు నడిపేందుకు ఇండిగో సంస్థ ముందుకు వచ్చింది. 180సీట్లుండే విమానం సాయంత్రం 6.30గంటలకు ముంబాయిలో బయలుదేరి రాత్రి 8.20గంటలకు గన్నవరం చేరుకుంటుంది. తిరిగి రాత్రి 9 గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి రాత్రి11 గంటలకు ముం బాయి చేరుకుంటుందని ఇండిగో ప్రకటించింది. కాగా ఇప్పటికే ఎయిరిండియా సంస్థ ముంబాయి-విజయవాడ మధ్య ప్రతి రోజూ విమానసర్వీసు నడుపుతుంది.

## జగన్‌తో ముద్రగడ, మహేష్‌రెడ్డి భేటీ

>> ప్రచారంలోకి వచ్చాయి. ఈ క్రమంలో ఆయన జగన్ పిలుపు మేరకు కలుసు కున్నారు. వారి మధ్య సంభాషణ ఎమీ జరి గిందనే అధికారికంగా రాలేదు. మహేష్‌రెడ్డి ప్రభుత్వ అక్రమ కేసులకు పాల్పడుతుందని జగన్‌కు ఫిర్యాదు చేసారు. ఇక వీటికి స్వస్తి చెబుదాం, తీవ్రంగానే ప్రతిఘటిద్దామని జగన్ ఆయనతో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డాతో చంద్రబాబు భేటీ

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిర్దిష్ట వ్యవధిలో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన శుక్రవారం ఢిల్లీలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌పింగ్, జెపీ నడ్డాలతో వేర్వేరుగా వారి కార్యాలయాల్లో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. తమకు అన్ని విధాలుగా కేంద్రం నుంచి సహకారం అవసరమన్నారు. ఇందుకు కేంద్రమంత్రులు సహకరించాలన్నారు. వైద్య ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వానికి సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో నూతన వైద్యకళాశాలల ఏర్పాటుతో పాటు ఆధునీక వైద్యసదుపాయాలను అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన చేయూతను రాష్ట్రానికి అందించే విధంగా సహకరించాలని కోరారు. కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠావలెతోను చంద్రబాబు బేటీ అయ్యారు. ఫిక్కీ చైర్మన్, ప్రతినిధులను సీఎం చంద్రబాబు కలువనున్నారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలను ఆయన జరిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:05/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NA 097924
2nd Prize Rs.1000000/- 117825
3rd Prize Rs.7000/- 10401
4th Prize Rs.3500/-
06251 12698 17870 31826 53971
62861 66061 68317 75123 77423
5th Prize Rs.200/-
0024 0173 0566 1434 1838
2943 5688 5790 5856 8908
6th Prize Rs.100/-
0925 3030 4552 4955 5009
5064 5204 5825 7943 9413
7th Prize Rs.50/-
039 148 205 397 463
501 677 782 899 992
8st Prize Rs.100000/- 097924
9st Prize Rs. 50000/- 97924
10st Prize Rs. 30000/- 7924
11st Prize Rs. 1000/- 924
12st Prize Rs. 100/- 24
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 883597
2nd Prize Rs.1000000/- 528659
3rd Prize Rs.7000/- 80603
4th Prize Rs.3500/-
03866 06686 17556 21125 44585
48920 62774 74239 77468 81992
5th Prize Rs.200/-
0049 0416 0668 1342 5202
5224 5686 6187 6889 7079
6th Prize Rs.100/-
2104 2402 3234 3329 4275
4992 5664 6330 7481 8647
7th Prize Rs.50/-
002 100 299 341 419
590 616 750 829 926
8st Prize Rs.100000/- 883597
9st Prize Rs. 50000/- 83597
10st Prize Rs. 30000/- 3597
11st Prize Rs. 1000/- 597
12st Prize Rs. 100/- 97
13st Prize Rs. 10/- 7

DrawDate on:05/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KJ 518444
2nd Prize Rs.1000000/- 354454
3rd Prize Rs.7000/- 43632
4th Prize Rs.3500/-
16913 25191 30655 38757 41474
45756 87497 87538 91587 92763
5th Prize Rs.200/-
0916 1057 1317 1656 3271
3328 7144 8042 8931 9306
6th Prize Rs.100/-
0092 0586 1370 1922 4513
5732 6057 6699 7124 8550
7th Prize Rs.50/-
064 126 270 365 428
598 660 783 863 961
8st Prize Rs.100000/- 518444
9st Prize Rs. 50000/- 18444
10st Prize Rs. 30000/- 8444
11st Prize Rs. 1000/- 444
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TC 681486
2nd Prize Rs.1000000/- 433555
3rd Prize Rs.7000/- 57893
4th Prize Rs.3500/-
06068 09891 13984 17783 27829
34012 34707 49820 53094 76226
5th Prize Rs.200/-
0164 0436 2628 3153 4736
5314 6394 6543 6545 9846
6th Prize Rs.100/-
0036 2141 2376 3946 4119
7377 8095 8169 9399 9707
7th Prize Rs.50/-
040 102 238 383 465
514 621 732 811 967
8st Prize Rs.100000/- 681486
9st Prize Rs. 50000/- 81486
10st Prize Rs. 30000/- 1486
11st Prize Rs. 1000/- 486
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

DrawDate on:05/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- DK 321150
2nd Prize Rs.1000000/- 936499
3rd Prize Rs.7000/- 52914
4th Prize Rs.3500/-
03523 04854 20208 27988 32563
48892 50221 71893 79152 83922
5th Prize Rs.200/-
1695 2945 3797 4183 5305
5488 6353 7877 8097 8599
6th Prize Rs.100/-
0428 0776 1416 1736 1920
5735 7266 7491 8671 8916
7th Prize Rs.50/-
052 118 224 371 457
549 696 731 898 934
8st Prize Rs.100000/- 321150
9st Prize Rs. 50000/- 21150
10st Prize Rs. 30000/- 1150
11st Prize Rs. 1000/- 150
12st Prize Rs. 100/- 50
13st Prize Rs. 10/- 0

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DE 361992
2nd Prize Rs.1000000/- 347732
3rd Prize Rs.7000/- 70916
4th Prize Rs.3500/-
08983 13736 26760 28891 43470
59402 63629 83113 96063 96925
5th Prize Rs.200/-
0147 0680 1139 3402 3805
4053 5154 6139 9053 9865
6th Prize Rs.100/-
0660 1160 1571 1623 3756
4581 4603 7246 8402 8883
7th Prize Rs.50/-
079 123 286 311 463
587 645 798 895 904
8st Prize Rs.100000/- 361992
9st Prize Rs. 50000/- 61992
10st Prize Rs. 30000/- 1992
11st Prize Rs. 1000/- 992
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:05/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 921758
2nd Prize Rs.7000/- 55165
3rd Prize Rs.3500/-
07882 11049 11409 26499 32169
37589 41368 42640 81238 96232
4th Prize Rs.200/-
0656 3488 3530 4195 5188
5615 6002 8272 8796 9684
5th Prize Rs.100/-
0120 1184 2756 2759 3675
6040 6792 7164 8460 8973
6th Prize Rs.50/-
058 111 295 342 492
517 650 763 861 995

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 252864
2nd Prize Rs.7000/- 27153
3rd Prize Rs.3500/-
15459 22016 27545 45105 46831
66148 70847 72954 82174 82423
4th Prize Rs.200/-
2856 3029 3708 5220 5757
6084 6450 6568 6807 8622
5th Prize Rs.100/-
0020 0792 1242 1857 1952
2121 3531 5712 7499 8333
6th Prize Rs.50/-
086 184 218 394 454
509 609 702 840 995

DrawDate on:05/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 178417
2nd Prize Rs.7000/- 59151
3rd Prize Rs.3500/-
04378 11748 15647 45252 65122
70541 73755 74810 89981 90969
4th Prize Rs.200/-
1841 1891 1935 2633 4264
4444 4766 7677 8472 8510
5th Prize Rs.100/-
0996 1383 2819 3650 3694
4820 5065 6292 6542 7422
6th Prize Rs.50/-
053 114 284 318 407
515 697 741 811 942

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 236315
2nd Prize Rs.7000/- 46542
3rd Prize Rs.3500/-
04712 08247 14771 16915 37496
41100 43270 60081 62231 65585
4th Prize Rs.200/-
1033 1692 3558 4285 5366
5920 6288 9026 9212 9514
5th Prize Rs.100/-
0142 0957 1013 1196 2680
3564 4641 8104 9345 9638
6th Prize Rs.50/-
007 154 250 397 444
548 643 748 865 953

DrawDate on:05/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 126908
2nd Prize Rs.7000/- 61210
3rd Prize Rs.3500/-
15278 26107 37325 37573 48381
59573 61594 72599 83226 94968
4th Prize Rs.200/-
1311 1486 1507 1902 2057
4555 5372 6333 6386 7538
5th Prize Rs.100/-
2696 4518 4549 4777 5940
7220 9037 9246 9922 9976
6th Prize Rs.50/-
013 171 259 379 418
548 660 703 820 928

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 836813
2nd Prize Rs.7000/- 82163
3rd Prize Rs.3500/-
14498 25658 36273 47820 58544
58983 69798 71275 82809 93413
4th Prize Rs.200/-
0560 1141 1385 2546 3674
4305 5643 5838 8995 9352
5th Prize Rs.100/-
0123 1911 2470 3434 5154
5673 5747 5927 7124 9725
6th Prize Rs.50/-
054 102 233 325 422
597 677 751 814 925



శుక్రవారం లండన్‌లోని ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్‌తో కరచాలనం చేస్తున్న లేబర్ పార్టీ అధినేత స్టార్మర్

# బ్రిటన్‌లో 'లేబర్'కు జై

>> స్థానాల్లో గెలిచారు. గతం కంటే 14 స్థానాల్లో అదనంగా ఇతరుల సంఖ్యపెరిగింది. లేబర్‌పార్టీ చీఫ్ కీర్‌స్టార్మర్ బ్రిటన్ రాజును కలిసి ఎన్నికల వివరాలను అందించనున్నారు. ఆ తర్వాతనే 10 డౌనింగ్ స్ట్రీట్‌నుంచి స్టార్మర్ దేశప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అంతకుముందే ప్రస్తుత ప్రధాని రిషిసునక్ తన ఓటమిని అంగీకరిస్తూ ప్రధానిగా రాజీనామాచేసి లేబర్‌పార్టీ అధినేతను అభినందించారు. అలాగే తాను ఇకపై కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా కూడా వైదొలుగుతానని, అయితే తక్షణమే కాదని స్పష్టంచేసారు. మీ కోపం నేను తెలుసుకున్నానని ఆయన ప్రజలనుద్దేశించి ప్రత్యేక వ్యాఖ్యలుచేసారు.

14 ఏళ్లపాటు సాగిన కన్సర్వేటివ్‌ప్రభుత్వంపై ప్రజలకు ఆసక్తి తగ్గిపోయినట్లు ఈ ఎన్నికలు రుజువుచేసాయి. సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ వెల్లువలాంటి విజయం సాధించింది. మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ లాంటి కీలక నాయకులు కూడా ఓటమి చవిచూసారు. లిబరల్ డెమొక్రాట్లకు కొంతమేలు జరిగితే మరోచిన్న పార్టీ ఎస్‌ఎన్‌పి కొన్ని డజన్ల స్థానాలు నష్టపోయింది. ఎన్నికల్లో ఫలితాలు వెలువడినవెంటనే కీర్‌స్టార్మర్ తన సతీమణితో కలిసి బ్రిటన్‌రాజు కింగ్‌ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు చర్చలు జరిపారు. బకింగ్‌హామ్ ప్యాలెస్‌నుంచి ప్రకటన రాగానే కీర్‌స్టార్మర్‌ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈసందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ వెల్లువలాంటి విజయం గత చరిత్రలో ఎన్నడూలేనివిధంగా లేబర్‌పార్టీని వరించిందని, ఈ విజయంతోపాటు తనపై అతిపెద్ద బాధ్యతలను కూడా ఉంచిందని స్టార్మర్ తమ పార్టీ మద్దతు దారులనుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. కాగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి నిష్క్రమించిన తర్వాత ఏర్పడిన పరిణామాలు బ్రిటన్ ఆర్థికవృద్ధిని కట్టడిచేసాయనే చెప్పాలి. కన్సర్వేటివ్స్ పాలనలోనే బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి విడిపోవాలని ధృఢసంకల్పంతో వచ్చింది, డేవిడ్‌కామెరాన్ రిఫరెండమ్ నిర్వహించడంతో బ్రెగ్జిట్‌కే ఎక్కువ శాతం ఆమోదం తెలిపారు. కామెరాన్ తర్వాత సీనియర్ కన్సర్వేటివ్‌లు థెరాస్సమే పాలనలోకి వచ్చినా ఆమె కూడా స్వల్పకాలంలోనే వైదొలగాల్సి వచ్చింది. ఆతర్వాత బోరిస్ జాన్సన్ ప్రధానిగా పాలనపగ్గాలు చేపట్టి బ్రెగ్జిట్ అమలుచేస్తామని హామీలిచ్చారు. మొత్తంగా చూస్తే ఇపుడు లేబర్‌పార్టీ శకం ప్రారంభం అయింది.

ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతోబ్రిటన్‌లో ఇక మరోపార్టీ తన పాలనపగ్గాలుచేపట్టేందుకు మార్గం ఏర్పడింది.

### ఎవరీ కీర్ స్టార్మర్ ?

యునైటెడ్ కింగ్‌డమ్(యుకె) ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగిన లేబర్ పార్టీకి అధ్యక్షుడుగా కీర్ స్టామర్మర్ కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన మానవహక్కుల న్యాయవాదిగాను, పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేసారు. 50 ఏళ్లబ్రిటన్ చరిత్రలో 61 ఏళ్ల వృద్ధప్రధాని ఇపుడు పాలనపగ్గాలుచేపడుతున్నారు. పార్లమెంటుకు కూడా కీర్‌స్టార్మర్ కేవలం తొమ్మిదేళ్లక్రితమే ఎన్నికయ్యారు. సతీమణితోపాటు ఇద్దరు సంతానంతో ఉన్న కీర్‌స్టార్మర్ ఇతర రాజకీయనాయకులకు భిన్నంగా తనకంటూ ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేసారు.

లండన్‌కు సమీపంలోని చిన్న పట్టణంలో ఆర్థికసమస్యలతో సతమతం అవుతున్న నలుగురు సోదరుల కుటుంబంలో ఒకరిగా పెరిగాడు. 1963లో జన్మించిన స్టార్మర్ ఒక టూల్ మేకర్; నర్సు దంపతులకు జన్మించాడు. లేబర్‌పార్టీ మొట్టమొ దటినేత కీర్ హార్డీ పేరుతో ఆయనకు ఆపేరు కీర్‌స్టార్మర్‌గా నామకరణం చేసారు.

స్టార్మర్ సతీమణి నేషనల్ హెల్త్ సర్వీస్‌లో ఆక్యుపేషనల్ హెల్త్‌విభాగంలో పనిచేసారు. ఇంగ్లండ్‌వేల్స్‌కు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్‌ప్రాసిక్యూషన్స్‌గా నియమి తులయ్యారు. లేబర్ ప్రధానమంత్రి గార్డన్ బ్రౌన్ హయాంలోనే ఆయన ప్రధాని అయ్యారు.

విపరీత ఖర్చులు చేసిన కుంభకోణంలో ఎంపిలపైనా స్టార్మర్‌ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ఫోన్‌హ్యాకింగ్; ఇంగ్లండ్‌లో దాడులకు పాల్పడుతున్న యువతపైనా ప్రాసిక్యూషన్ నిర్వహించడం ద్వారా వెలుగులోకి వచ్చారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు 9నెలల్లో పూర్తి

>>ఎమ్మెల్సీల క్వార్టర్ల భవనాలను ఎట్టిపరిస్థితుల్లో 9నెలల్లోగాపూర్తిచేసి ఇవ్వాలని సిఆర్డీఏ అధికారులను కోరారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా అమరావతి రాజధాని ప్రాంతంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవన సముదాయాలతో పాటు ఇతర భవనాలు, పనులు ఎక్కడివి అక్కడే నిలిచి పోవడంతో వాటికి సంబంధించిన మెటీరియల్ అంతా తుప్పు పట్టిపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అంతేగాక వాటిని పూర్తిచేసేందుకు అయ్యే అంచనా వ్యయం కూడా పెరిగి పోయిందని స్పీకర్ అయన్నపాత్రుడు పేర్కొన్నారు. ముఖ్యంగా అసెంబ్లీకి సంబంధించిన ప్రత్యేక గ్రంధాలయాన్ని అక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికే రామాచార్యులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. అంతేగాక వివిధ అసెంబ్లీ కమీటీల చైర్మన్‌లకు కూడా ఈ భవనంలో రూమ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అసెంబ్లీకి వచ్చేవారికి సౌకర్యవంతగా ఉండే విధంగా చిన న్ క్యాంటిన్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిఆర్డిఏ కమీషనర్ కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ 2019నాటికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లకు సంబంధించి 77శాతం పనులుపూర్తయ్యాయని వివరించారు. మిగతా పనులుపూర్తిచేసి ఆ భవనాలను పూర్తి స్థాయిలో అందుబాటులోనికి తెచే ్చందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపడతామని అన్నారు. చాలా వరకు ఫినిషింగ్ పనులే పెండింగ్‌లో ఉన్నందుకు త్వరితగతిన పనులు నిర్వహిస్తామని తెలిపారు. 9మాసాల్లో పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా శాశ్వత అసెంబ్లీ భవనం అందుబాటులోనికి వచ్చేలోగా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ భవనం నిర్వహణను పూర్తిస్థాయిలో మెరుగు పర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. అలాగే అనెక్సా భవనంలో కూడా సౌకర్యాలను మెరుగుపరే ్చందుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ కె.భాస్కర్ చెప్పారు. అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులతో కలసి అనెక్సా భవనాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికే రామాచార్యులు, ఎమ్మెల్యేలు టి.శ్రావణ్‌కుమార్, విష్ణుకుమార్‌రాజు, అసెంబ్లీ అధికారులు విజయరాజు, పివి సుబ్బారెడ్డి, వనితారాణి ,సిఆర్డీఏ సిఇ ఎన్ ఆర్కె ప్రసాద్, ఈఈ వినోద్, డిఈఈ త్రినాధ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆస్పత్రుల ఏర్పాటుపై 'ఎం-42' ఆసక్తి: మంత్రి సత్యకుమార్



**విజయవాడ, జూలై5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పుష్కల వనరులు, అపార అవకాశాలు ఉన్నాయని..ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అబుదాబికి చెందిన ఎం-42 సంస్థ ప్రతినిధులకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆహ్వానం పలికారు. మంగళగిరిలోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ హెడ్ ఆఫ్ గ్లోబల్ పార్టనర్‌షిప్ లారెన్స్ నేతృత్వంలోని బృందంతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రం లో బల్క్ డ్రగ్ పార్క్ మొదటి స్థానంలో ఉం దని, సుమారు 170 ఎకరాల్లో విస్తరించి ఉన్న మెడ్‌టెక్ జోన్, మూడు ఎకనామిక్ జోన్లలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉందని వివరించారు. సింగిల్ విండో విధానం ద్వారా సహకారం అందిస్తామని, ప్రభుత్వ పరంగా రాయి తీలు ఉంటాయని వారికి తెలిపారు. ముబదల హెల్త్‌గ్రూపు ఎం-42 పేరుతో 20 దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి విలేకరు లతో మాట్లాడారు. అమరావతి ప్రాంతంలోని హెల్త్ సిటీలో గానీ, ఎంపిక చేసిన తొమ్మిది మున్సిపాలిటీల్లోని హెల్త్ హబ్‌ల్లో గానీ ఎం-42 పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల ఏర్పాటుపై ఆ సంస్థ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని వెల్లడించారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాను అణచివేయాలి: డిప్యూటీ సీఎం పవన్

**విజయవాడ.జూలై5, ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం అక్రమ రవాణాను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. తగిన నిఘా పెడితే ఈ స్మగ్లింగ్ వ్యవహారంలో కీలక పాత్రదారులను గుర్తించడం సుళువవుతుందన్నారు. ఈ కేసుల్లో కింగ్ పిన్‌లుగా వ్యవహరించే వారిని పట్టుకోవడం పట్ల శ్రద్ద చూపించాలన్నారు. శుక్రవారం ఏర్రచందనం అక్రమ రవాణా అంశంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల కడప జిల్లాలో జగనన్న కాలనీలో పట్టుబడిన రూ.1.06 కోట్లు విలువ చేసే ఎర్రచందనం డంప్ వివరాలను అధికారులు ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కలప స్మగ్లింగ్‌ను నియంత్రించాలన్నారు. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరలింపబడుతూ పట్టుబడిన ఎర్రచందనం వెనక్కు తెచ్చుకోవాలన్నారు. దీంతో పాటు నేపాల్‌లో ఉన్న ఎర్రచందనం దుంగలను వెనక్కు తేవాలన్నారు. అటవి సంపదను పరిరక్షించే దిశలో దృష్టి పెట్టాలన్నారు. అడవుల పరిరక్షణపై పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 06-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి తె.4.26
పునర్వసు తె.4.47
వర్జ్యం సా.4.26-6.05
దు.ఉ.5.46-7.27
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.30-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ౠణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందు తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధానమంత్రి అవార్డుల ఎంపికపై కలెక్టర్ సమీక్ష



మాట్లాడుతున్న ఏలూరు కలెక్టర్

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ప్రధానమంత్రి అవార్డులు -2023 కోసం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కేంద్ర పరిశీలన బృందానికి అందించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శుక్రవారం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో శ్రేష్టత కోసం ప్రధాన మంత్రి అవార్డులు-2023 ఎంపికలో భాగంగా జిల్లాలో గత నెలలో పర్యటించిన కేంద్రంబృందం పరిశీలించిన అంశాలు సంబంధిత శాఖల అధికారులు కేంద్ర బృందానికి సమర్పించిన నివేధికలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రధానమంత్రి అవార్డులు-2023 కోసం కేంద్రబృందం క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పధకాల అమలు తీరును సంబంధిత వ్యక్తిగత లబ్ధిదారుల ద్వారా సమాచారం సేకరించిందన్నారు. కేంద్రబృందం జిల్లాలోని ప్రధానమంత్రి ఆవాస్ మోజన, హర్ గర్ జల్ యోజన, మిషన్ ఇంద్రధనుష్, ప్రధానమంత్రి జన్‌ఆరోగ్యయోజన, పిఎం ముద్రయోజన, ప్రధానమంత్రి పోషణ యోజన తదితర పథకాలు అమలు చేస్తున్న సంబంధిత శాఖల అధికారులు కేంద్రబృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన అంశాలను, ఆయా పథకాల అమలుపై కేంద్ర బృందానికి తాము అందించిన సమగ్ర సమాచారాన్ని కలెక్టర్‌కు తెలియజేసారు. సమావేశంలో హౌసింగ్ పీడి కె.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్.వి.వి.సత్యనారాయణ, డిఎంహెచ్ డా.శర్మిష్ట, డీఇఓ అబ్రహాం, డీఎస్ఓఆర్ ఎస్.ఎస్.రాజు, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఎల్‌డిఎం నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణానికి టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు విరాళం



చంద్రబాబునాయుడికి అమరావతి నిర్మాణానికి విరాళం అందిస్తున్న ఎంపీ అప్పలనాయుడు

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అమరావతి నిర్మాణానికి తన వంతు విరాళాన్ని సీఎం చంద్రబాబునాయుడికి అందజేశారు. ఎంపీగా అందుకున్న తొలి జీతం రూ.1.57 లక్షల చెక్కును ఏపీ సీఎం చంద్రబాబుకు అందించారు. ఢిల్లీలో తెలుగుదేశం ఎంపీల సమావేశాన్ని చంద్రబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీలందరి సమక్షంలో ఈ చెక్కును అప్పల నాయుడు చంద్రబాబు అందజేసారు. అందజేశారు. దీంతో ఎంపీ అప్పల నాయుడిని చంద్రబాబు అభినందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తున్నారని కితాబిచ్చారు.

# విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి!

**మెంటాడ (ఉమ్మడి విజయనగరం జిల్లా) జూలై 5 ప్రభాతవార్త:** ఉమ్మడి విజయనగరం జిల్లా మెంటాడ మండలంలో విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి చెందారు. మండలంలోని మీసాలపేట గ్రామంలో శుక్రవారం ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కె.ఈశ్వరరావు అనే వ్యక్తి శుక్రవారం ఉదయం పొలంలోకి నీరు కట్టడానికి వెళ్ళి విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలియని ఈశ్వరరావు భార్య ఆదిలక్ష్మి భర్త ఇంకా ఎందుకు రాలేదోనని పొలానికి వెళ్ళింది. పొలంలో భర్త పడి ఉండడాన్ని గమనించి లేపుదామని తాకగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆమె కూడా అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్ ఓఎస్డీగా కడప ఆర్డీవో మధుసూదన్

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పర్సనల్ సెక్రెటరీ (ఓఎస్డీ)గా కడప ఆర్డీవో మధుసూదన్‌ను నియమించారు. కడపతో పాటు ధర్మవరం ఆర్డీవోగా కూడా పనిచేశారు మధుసూదన్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చిన ఆర్డీవో మధుసూదన్ తనను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇక పవన్ కళ్యాణ్ ఓఎస్డీగా బాధ్యతలు తీసుకున్నారు మధుసూదన్. కాగా, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించిన తర్వాత డిప్యూటీ సీఎంతో పాటు కీలక శాఖలు తీసుకున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వరుసగా తన శాఖలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోన్న ఆయన గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులు, ఉన్న నిధులు..చేయాల్సిన పనులపై చర్చిస్తున్నారు.

# మచిలీపట్నంలో రూ.60వేల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటు

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో భారత్ పెట్రోలియం రిఫైనరీ రూ.60 వేల కోట్లతో ఏర్పాటుకానుంది. దిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఇది నాలుగేళ్లలో పూర్తవుతుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. రిఫైనరీ ఏర్పాటుకు సుమారు 2-3 వేల ఎకరాల భూమి అవసరమని కేంద్ర మంత్రి సూచించగా మచిలీపట్నంలో అందుబాటులో ఉందని, ఇంకా కావాలన్నా ఇస్తామని మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి పురి, చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

మచిలీపట్నం అయితే అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని...రాజధాని దగ్గరగా ఉండటంతో పాటు పోర్టు కూడా అందుబాటులో ఉంటుందని చెప్పారు. మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని..భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని బాలశౌరి వివరించారు.

# శ్రీవారి ఆభరణాలపై భక్తుల్లో అనుమానాలు

## తిరుమలను వైఎస్సార్సీ అధర్మక్షేత్రంగా మార్చింది

## - బిజెపి భానుప్రకాష్‌రెడ్డి మండిపాటు



**తిరుమల, జులై 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆభరణాలు భద్రతపై భక్తుల్లోఅనుమానాలు వున్నాయని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బిజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ హిందూ ధార్మికసంస్థ తిరుమలను గతవైసిపి ప్రభుత్వం, వైసిపి నేతలు అధర్మక్షేత్రంగామార్చేశారని ధ్వజమెత్తారు. దర్శన టిక్కెట్ల నుండి ఇంజనీరింగ్ పనుల వరకు అన్నింటిలోనూ వైసిపి నేతలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వందలకోట్ల రూపాయలు కమీషన్‌ల రూపంలోదండుకున్నారని, గతంలో టిటిడి ఛైర్మన్‌గా పనిచేసిన భూమన కరుణాకర్‌రెడ్డిపై తనకు నమ్మకం లేదని, కావున సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలన్నారు. ఇదే విషయంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం స్వామివారి దర్శనానంతరంఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

# తిరుమల సమాచారం

## ఏడుకొండలస్వామికి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో రుచికర అన్నప్రసాదాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణ చక్రవర్తి...కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భోజనప్రియుడుగా కూడా ఖ్యాతిచెందాడు. భక్తులు ప్రియంగా సమర్పించే ఆహారపదార్థాలను స్వామివారు ఇష్టంగా ఆరగిస్తారని విశ్వాసం ఉంది. అదే విశ్వాసంతో స్వామికి ఆలయంలో పరిచారకులు, అర్చకులు నిత్యం రుచిగా శుచిగా తయారుచేస్తున్న అన్నప్రసాదాలను స్వామివారు ఆరగించిన తరువాత భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తుంటారు. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆలయంలో నైవేద్యప్రసాదాల తయారీకి సేంద్రీయ పద్దతిలో ప్రకృతి వ్యవసాయంతో పండించి ఉత్పత్తిచేసిన ఆహారపదార్థాను వినియోగిస్తున్నారు. గత రెండేళ్ళుగా తిరుమల ఆలయంలో ఇదే విధానం అమలవుతోంది. నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి అవసరమైన 12 రకాల ఆహారపదార్థాల ఉత్పత్తులు బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, ఉద్దిపప్పు మార్కెటింగ్ చేసు కుంటున్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల ద్వారా రాష్ట్రరైతు సాధికారసంస్థ కొనుగోలుచేస్తే, ఆ సంస్థ నుంచి మార్క్‌ఫెడ్ కోనుగోలుచేసి తగిన విధంగా టిటిడికి సరఫరా చేస్తోంది. శ్రీవేంకటేశ్వర స్వామికి వైఖానస ఆగమోక్తంగా ఆనంద నిలయంలో మూడుపూటలా నివేదించే పలు రకాల నైవేద్య ప్రసాదాలను గోఆధారిత వ్యవ సాయంతో పండించిన పంటల ఆహారపదా ర్థాలతోనే తయారుచేసి నివేదిస్తు న్నారు. ఆలయంలోపల కట్టెలపొయ్యిమీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారుచేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి,



దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్న లడ్డులను అందిస్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ, దోస, జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా(పంచామృతం) ,శుద్ధన్నం, పాయసం ,నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది. ఇదేగాక స్వామివారికి ప్రకృతిసిద్ధంగా దేశీయ గోవుల నుంచి సేకరించిన పాలు, వెన్న, నెయ్యిని స్వామివారి అభిషేకం, సుప్రభాత సేవలో వినియోగిస్తున్నారు. ఇందుకు తిరుమల, తిరుపతిలోని టిటిడి గోశాలల్లో దేశీయ గోవులను సంరక్షిస్తున్నారు. ఈ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా వినియోగిస్తున్నారు. రోజుకు తిరుమల ఆలయంతోబాటు ఉప ఆలయాల్లో, నైవేద్యాల తయారీకి 60కిలోల స్వచ్ఛమైన దేశీయ గోవు నెయ్యిని కూడా దేశీయగోవుల నుంచి సేకరిస్తున్నారు.

ఏటా టిటిడికి శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీ కోసం 7వేల టన్నుల శనగలు, 896టన్నుల రెడ్‌గ్రామ్‌దాల్, 215 టన్నుల బ్లాక్‌గ్రామ్‌దాల్, 474టన్నుల బెల్లం, 54టన్నుల ధనియాలు, 25టన్నుల పసుపు, 237 టన్నుల సోనామసూరి బియ్యం ,22టన్నుల జీలకర్ర, 83టన్నుల ఎండు మిర్చి, 284టన్నుల పెసరపప్పు, 25టన్నుల శనగకాయలు అవసరం. టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్వామివారికి ముప్పూటలా దిట్టం ప్రకారమే నైవేద్యం సమర్పించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నారు.

## నవీముంబైలో శ్రీవారి ఆలయం పనులు వేగవంతం

### - ఎస్వీ ఉన్నతపాఠశాలలో మెరుగైన విద్యాబోధన

### - టిటిడి ఇఒ శ్యామలరావుతో రేమాండ్స్ అధినేత సింఘానియా

**తిరుమల, జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి సేవలు, కైంకర్యాలను దేశ వాణిజ్యరాజధాని నవీముంబై వాసులకు చేరువచేయడానికి ఆలయాన్ని నిర్మిస్తున్నామని, ఈ పనులు వేగవంతం చేస్తామని రేమాండ్స్ గ్రూప్ సిఎండి గౌతమ్ హరి సింఘానియా తెలిపారు. ఇందుకోసం రేమాండ్స్ గ్రూప్ సంస్థలు పూర్తిసహాయ సహకారాలన్నందిస్తున్నాయన్నారు. నవీ ముంబైలో బాలాజీ మందిర్ నిర్మాణం, తిరుమల ఎస్వీ ఉన్నతపాఠశాలలో సింఘానియా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా మెరుగైన విద్యాబోధన, అధునాతన పరికరాలు సమకూర్పు తదితర వాటిపై శుక్రవారం ఉదయం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, రేమాండ్స్ అధినేత సింఘానియా సుదీర్ఘంగా చర్చించారు. ఉదయం తిరుమల శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్న సింఘానియా అనంతరం అతిధిగృహంలో టిటిడి ఇఒతో కలసి పలు అంశాలపై చర్చించారు. శ్రీవారి అభిషేకసేవలోపాల్గొన్న సింఘానియాకు వేదాశీర్వచనం అందజేసి,



టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు చేరువచేయడంలో భాగంగా ఆయా చోట్ల ఆలయాలను దాతల సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్మిస్తున్న విషయం విదితమే.

# 9,16 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

## - ఆ రెండు రోజులు సిఫార్సు లేఖలు తేవద్దు

**తిరుమల, జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆణిమాసంలో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంతో విశిష్టత ఉన్న ఆణివార ఆస్థానం నిర్వహించడంఆనవాయితీ. ఈ పర్వదినం ముందు మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈనెల9వతేదీ మంగళవారం వెంకన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ,16వతేదీ మంగళవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు సోమవారం 8వతేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 15వతేదీ సోమవారం కూడా 16వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలకు సేవలు :టిసిఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్

**తిరుమల, జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాల నుండి వస్తున్న భక్తు లకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

# విద్యుత్ తీగలు తెగిపడి గేదెలు మృతి



**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త** అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి మడేరు ఆనకట్ట ఒడ్డున వ్యవసాయ పంపు సెట్‌కు విద్యుత్‌ను సరఫరా చేసే విద్యుత్ లైను వైరు తెగిపడటంతోనాలుగు పాడి గేదెలు మాడి మసైపోయాయి. వివరాల్లోకి వెళ్ళితే జెడ్డంగి చైతన్యనగర్‌కు చెందిన గిరిజన రైతు కాకూరి వెంకటేశ్వర్లుకు చెందిన మూడు పాడిగేదెలు, మరో వ్యక్తి ఎ.బాబ్జికి చెందిన ఒక పాడిగేదె గత నాలుగు రోజులుగా ఇంటికి రాకపోవడంతో అన్ని గ్రామాల్లో వెతకడం ప్రారంబించారు. శనివారం స్థానికులు సమాచారం మేరకు మడేరు వాడు ఒడ్డున గల ఓపొలంలో విద్యుత్‌షాక్‌కు గురై చనిపోయినట్లు గుర్తించారు. ప్రమాద ప్రాంతాన్ని రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు, సిబ్బందితో కలిసి చూసారు. విద్యుత్‌షాక్ వల్లే గేదెలు చనిపోయినట్లు ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా వెల్లడించారు. విద్యుత్ షాక్ వల్లే నాలుగు పాడిగేదెలు చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ చేయడం జరిగిందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. పోస్టుమార్టమ్ చేయడానికి కూడా అవకాశం లేదని డా.తరుణ్‌కుమార్ అన్నారు. పాడిగేదెలు చనిపోవడంతో జీవనాధారం పోయిందని రైతులు వెంకటేశ్వర్లు, బాబ్జి విలపిస్తున్నారు. ఒక్కో గేదె విలువ రూ 80 వేలు ఉంటుందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# న్యాయ సంహితతో సమయానుకూల న్యాయం

## కొత్త చట్టాల పై అవగాహన అవసరం

**శ్రీకాళహస్తి జూలై 5 ప్రభాతవార్త:** భారత దేశంలో కొత్తగా వచ్చిన చట్టాలతో సమయాన కూల న్యాయంతో పాటు మహిళలు, పిల్లలపై జరిగే పైశాచికత్వానికి సంబంధించి వెంటనే న్యాయం జరుగుతుందని భారత దేశపు అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ అన్నారు. భారత దేశంలో కొత్తగా అమలులోకి వచ్చిన మూడు చట్టాలకు సంబంధించి ఆయన ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇక్కడి విద్యార్థులకు చదువుతో పాటు జీవితంలో ఉపయోగపడే అంశాలనై డైరెక్టర్ సత్యనారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం క్యాంపస్‌లో కొత్తగా రూపొందించబడి ఈ నెల 1 నుంచి అమలు లోకి వచ్చిన మూడు క్రిమినల్ చట్టాలకు సంబంధించి ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. మనకు పాత చట్టాలతో పాటు భారత ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను స్వతహాగా రూపొందించి అమలు చేసిందని వాటిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ అన్నారు. శుక్రవారం సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ తిరుపతి ఐఐటిని సందర్శించి క్రిమినల్ చట్టాల పై ప్రసంగించారు. భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ సాక్ష్యా అధినయం,
భారతీయ సురక్ష సంహిత మూడు కొత్త చట్టాలపై లక్షణాలను వివరించారు. వీటిపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్గి ఉండాలని పిలుపు నిచ్చారు.



ఐఐటి క్యాంపస్‌లో మాట్లాడుతున్న సొలిసిటర్ నరసింహాశర్మ

ఇది భారతీయ శిక్షాస్మృతి, 1860 క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, 1970 స్థానంలో ఉందని, ఇండిన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872ను కొత్త చట్టాల ద్వారా తీసు కొచ్చిని మార్పుల గురించి తెలియజెప్పారు. కొత్త చటాలకు సంబంధించి విద్యార్థులకు వివరిస్తూ పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలు రూపొం దించబడ్డాయి. కొత్త చట్టాలతో ఒక్కొక్క అంశా నికి సంబంధించి వివరిస్తూ సమయా ను కూలంగా న్యాయం అందించటం జరుగు తుం దన్నారు. అంతేకాక పిల్లలు, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ఆందోళన పెరిగింది.

# పరనిందలోమునిగి పరమాత్ముని ఆంతర్యాన్ని విస్మరిస్తున్నాం :హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్

**శ్రీకాళహస్తి, జూలై 5 ప్రభాతవార్త** మనిషి పరమాత్ముని ఆంతర్యాన్ని విస్మరించి పరనిందలో మునిగి మానసిక ప్రశాంతాన్ని కొల్పోతున్నామని హాపీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన ఇస్లాం మతం వ్యాప్తికి మహమమ్మద్ ప్రవక్త చేసిన కృషిని ఆయన ఆచరించిన విధి విధనాలను వివరించారు. మనిషికి సర్వాంతర్యామి అయిన అల్లాహ్ తన ఆరాధన కోసం సృష్టించాడని అయితే ఇహలోకంలో మనిషి జీవించుటకు సకల సౌఖ్యాలను అందించాడన్నారు. అయితే మనిషి సృష్టిలో తానే సర్వ శక్తుడని విర్రవీగిపోతున్నాడన్నారు. అయితే ఈ సృష్టిని నడుపుతున్నది సర్వాంతర్యామి అనే భావాన్ని విస్మరించి వ్యవహరిస్తున్నారన్నారు. అల్లాహ్‌మీద నమ్మకం, ఆతనే సృష్టిని నడుపుతున్నాడనే భావాన్ని విస్మరించటం వల్ల కష్టాలు, కన్నీళ్లు అనుభవిస్తున్నారన్నారు. అల్లాహ్ మీద నమ్మకం ఉండాలన్నారు. ఈ సృష్టిని పరిపాలించగల శక్తి ఒక్క అల్లాహ్ ఉందని ఆతనే సమాజాన్ని నడిపిస్తుడనే తాము నిమిత్తమాత్రులనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. ఇక మనిషి నిత్యం పరనిందలో సతమతమౌతున్నాడని ఈ విధానాన్ని విడనాడాలన్నారు. ఎవరైనా నేను అందరిక కన్నా తక్కువ అని భావిస్తాడో మనం ఎంత తెలుసుకున్నా ఎదుటి వారితో తక్కువే అనే భావం కల్గి ఉన్నపుడు జీవిత రహాస్యాన్ని తెలుసుకోగల్గుతాడన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
నెం. 01/టి.ఒ/2024-25, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 02.07.2024
పశ్చిమగోదావరి జిల్లాలోని సి.ఎస్.ఆర్ మరియు SDRF గ్రాంటుల నందు మంజూరు కాబడిన 3 పనులకుగాను అంచనా విలువ: రూ.23.40 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు స్వీకరణ తేది: 05.07.2024 నుండి 20.07.2024 మ.3.00గం.ల వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ (ఐ) డివిజన్, నరసాపురము.
DIPR.No. 13660/CL/Advt/1/1/2022-23 తేది: 05.07.2024

MUNICIPAL CORPORATION :: TIRUPATI

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFBNo. | Name of the work | No of Works | ECV amount in Rupees in Crores |
|---|---|---|---|
| IFB No: 01 to 15/MP lads & GEN/24-25/To, Date:-07-2024 | Construction of Community Hall, Providing Street lighting, Repairs and Rennovation, Laying of 160 mm dia HDPE water pipeline, Providing Cement Concrete Ramp and Purchase of A4 Paper Bundles. | 15 Works | 107.61 |
| Total | | 15 Works | 107.61 |

" For particulars please contact Municipal Engineer during office working hours(or) see e- Procurement market place: https://tender.apeprocurement.gov.in

Sd/-xxxx
Commissioner
Municipal Corporation, Tirupati.

# పరిశ్రమదారుల్లో నమ్మకాన్ని పెంపొందించేలా చర్యలు

## -ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతోపాటు కొత్తగా రావటానికి ఆసక్తి చూపే పరిశ్రమదారుల్లో నమ్మకాన్ని పెంపొందించటానికి అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖల ప్రస్తుత స్థితి, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై శుక్రవారం సాయంత్రం మంత్రి సమీక్ష చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఐటి, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలను ఆకర్షించటానికి మెరుగైన విధానాలతో నూతన ఐటి పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో (2019కు ముందు) ఉన్న పోర్టల్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. విశాఖపటనంలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ఫ్లగ్ అండ్ ప్లే ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌పై నివేదిక ఇవ్వాలనిఅధికారులను కోరారు. అదేవిధంగా విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే పరిశ్రమదారులకు ఏ మేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివారలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమదారులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని పరిష్కరించాలని, పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల కార్యదర్శి కోన శశిధర్, జెడి (ప్రమోషన్స్) సూర్జిత్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సిఇఒ అనిల్‌కుమార్, ఎపిటా జనరల్ మేనేజర్ విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం ఉండవల్లిలో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేష్

వార్త

అవినీతికి పాల్పడే వారికి చివరకు మిగిలేది ఆవేదన, అవమానాలే.

-సి. సిమ్సన్

# 'కల్తీ' కాపలాదారులపై చర్యలేవీ?

మానవుడికే కాదు పశుపక్ష్యాదులకు ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలక పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున నకిలీ, నాసిరకం మందులు గురువారం పట్టుబడ్డాయి. ఏకంగా నకిలీ ఔషధాలు తయారు చేసే కర్మాగారాన్నే సైబరాబాద్‌పోలీసులు డ్రగ్‌కంట్రోల్ విభాగం అధికారులు మూకుమ్మడిగా దాడులు చేసి ఈ నకిలీ ఔషధాలను తయారుకు ఉపయోగిస్తున్న ముడిసరుకులతో పాటు యంత్రాలను కూడా స్వాధీనం చేసుకొని నిందితులును అదుపులోకి తీసుకున్నారు. దాదాపు యాభై లక్షల రూపాయల విలువ కలిగిన ఈ నకిలీ మందులు మార్కెట్లోకి పోయి ఉంటే ఎన్నివేల మంది ఆరోగ్యాలను హరించి ఉంటాయో. అంతేకాదు ఎంతకాలం నుంచి ఈ కర్మాగారం నడుస్తున్నదో, ఎన్ని కోట్ల రూపాయల నకిలీ మందులు మార్కెట్లోకి వెళ్లాయో చెప్పలేని పరిస్థితి. సరఫరా అవుతున్న నకిలీ నాసిరకం మందుల్లో పదిశాతం కూడా పట్టుబడడం లేదనేది అందరికీ తెలిసిందే. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగ మంచులా అంతటా విస్తరించినా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ విస్తరిస్తుంది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్ష లాది మంది అధికారులు ఉన్నారు. ఇది మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ రహస్యమే. అనేక హోటళ్లలో కల్తీ ఇష్టానుసారంగా చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006 తీసుకువచ్చినా అమలు విషయంలో పట్టించుకునేవారు లేరు. అది ఎన్నో ప్రమాదాలను ఉద్దేశిస్తున్నది. భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఎఫ్ఎస్ఎస్ఎ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్ఎస్ఎస్ఎ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ అనుమతులు తీసుకోవడం లేదు. అలాగే ఎన్నో చట్టాలను పట్టించుకోవడం లేదు. 1947 వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం, 1992పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం అమలుకు నోచుకోవడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని పూర్తిగా మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడా అక్కడా అనికాదు దేశవ్యాప్తంగా ఈ కల్తీ విజృంభించిపోతున్నది. ఈకల్తీ ద్వారా రకరకాల రుగ్మతలకు గురవుతున్నారు. ముఖ్యంగా గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు విస్తరిస్తున్నాయి. కల్తీకాటుకు యేటా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు డెబ్బైలక్షల మంది వరకు రకరకాల వ్యాధుల బారినపడుతుంటే అందులో ఐదు లక్షల మందిపైగా మరణిస్తున్నట్లు చెప్తున్నారు. అన్నింటికంటే బాధాకరంగా ఇలా మరణించిన వారిలో ముప్పైశాతానికి మించి ఐదేళ్లలోపల ఉన్నబాలబాలికలే. ఇక పాలల్లో కల్తీ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయినట్లు చెప్తున్నారు. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యం పిండి, యూరియా, గ్లూకోస్, హైడ్రో జన్ పెరాక్సైడ్, కాస్టిక్‌సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్ పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. ఈ కల్తీపాలను తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం కూడా ఉందంటున్నారు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపిపదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవై శాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధప్రాంతాల్లో తనిఖీ నిర్వహిస్తే అధిక శాతం కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పమంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్తచట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణ శుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. దీంట్లో మామూళ్ల కోసమో అలక్ష్యంతోనో లేక ఇతర కారణాలతోనో ఈ కల్తీని నిరోధించడంలో విఫలమవుతున్న అధికారులపై పటిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు

**ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలల తరబడి, యేళ్ల తరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. కొన్ని కుటుంబాలు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతుంటాయి. కనిపించిన ప్రతి స్వామీకి బాబాకు మొక్కుతుంటారు. అంజనం వేసి జాడ చెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. దీనికి ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో చెప్పలేం.**

దామెర్ల సాయిబాబ

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెప్తున్నారు. అదృశ్యమైన వారిలో అధికసంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షల అరవై వేల మందివరకు మహిళలు అదృశ్యమయ్యారని గతయేడాది జులైలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి రాజ్యసభలో వివరించారు. ఒక గౌరవ సభ్యుడి ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాలప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్లలో రెండు లక్షల ఇరవైఒక్కవేల మంది మహిళలు, బాలికలు అదృశ్యం కాగా, తెలంగాణలో ముప్పైనాలుగువేల నాలుగు వందల మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండు వందల డెబ్బైఎనిమిది మంది మహిళలు, ఏడువేల తొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. యేదాదియేదాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. 2015-16 మధ్యకాలంలో బాలల అదృశ్య ఘటనలు పదహారు శాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ రాజేంద్రనాథ్ రెడ్డి వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడంవల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నదని వివరించారు. ఆ అంకెలు అంతగా వాస్తవం కాకపోయినా నలభైశాతం మంది మాత్రం తిరిగిరావడం లేదని అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. అదృశ్యమైన వారిలో కొందరు చిన్నారులు అక్రమరవాణా ముఠా చేతికి చిక్కుతుండగా, మరికొందరు వ్యభిచారకూపాల్లో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2021 నుంచి 2024 వరకు మూడేళ్ల మధ్యకాలంలో ముప్పైఒక్కవేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ హోంమంత్రి బాలాబచ్చన్ అడిగిన ప్రశ్నకు రాష్ట్ర శాసనసభలో వివరాలు వెల్లడయ్యాయి. మధ్యప్రదేశ్‌లో సగటున రోజుకు ఇరవై ఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు అదృశ్యమవుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అదృశ్యమైన కేసులను ఛేదించడంలో పోలీసులు అంత శ్రద్ధ చూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థంచేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఎన్నోఉన్నాయి. అలాగే మొన్న కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరిచుట్టు తిరిగినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో న్యాయస్థానాలైనా లేక అధికారంలో ఉన్న పెద్దలైనా

## ఒక్క మాట

పట్టించుకుంటే తప్ప ఫలితంఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలో, ఇంటి పెద్దో మిస్సయితే ఆ కుటుంబమంతాఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుందో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు, కుటుంబ సభ్యులు ఎక్కడఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచి వేస్తూ గుండెలను పిండివేస్తూనే ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎన్నోవేల కుటుంబాలు కళ్లల్లోఒత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో, లేక ఇతర కారణాలతో మరణిస్తే బాధఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నంకావడం, ఇతరపనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచి పోతారు. ఆ వ్యక్తి లేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీమృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథిలాంటి కార్యక్రమాలు పిండప్రదానం వంటివి చేస్తుంటారు. ఇంకొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులు తదితరులు అయితే వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలు పెట్టివారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి, యేళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభవర్ణనాతీతం. కొన్ని కుటుంబాలు గుడులు, గోపురాలచుట్టూ తిరుగుతుంటాయి. కనిపించిన ప్రతి స్వామీకి బాబాకు మొక్కుతుంటారు. అంజనం వేసి జాడ చెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. దీనికి ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం. పోలీసుల దృష్టికి రాని కేసులు కూడా ఎన్నో ఉన్నాయి. కొన్ని కారణాలతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ముఖ్యంగా యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబగౌరవప్రతిష్టలకు ఎక్కడభంగం కలుగుతుందోననే భయం వారిని పక్క వారికి కూడా తెలియకుండా జాగ్రత్తపడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పోయిన యువతి తిరిగివచ్చినా వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో ఇబ్బందులు ఉంటాయని నోరు విప్పలేకపోతున్నారు. ఇలాఎన్నో కేసులు నమోదు కావడం లేదు. నమోదు అయిన కేసులను కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడంలేదు. వారికున్న పనుల ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాల తోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి వివిపి భద్రత లాంటికార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడంలేదు. అయితే ఎవరైనా వివిపినో లేక వారి కుటుంబ సభ్యులో మిస్ అయినప్పుడుమాత్రం పట్టించుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు కన్పించినా ఫలితాలు రావడం లేదు. సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు జి వెంకటస్వామి మనుమడు వికాస్‌అదృశ్యమైన కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్ఠాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత ఆకేసును సిబిఐకి అప్పగించారు. అయినా ఇప్పటికీ ఆ బాలుని ఆచూకీ కనుక్కోలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటినుండివెళ్లి అదృశ్యమయ్యాడు. ఆయనకుటుంబ సభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని అప్పటి హోంమంత్రి, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల చుట్టూతిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకుముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయాడు. ఇలా ఎందరో అదృశ్యమయ్యారు. ఇప్పటికీ అదృశ్యాలు నిత్యం జరుగుతూనేఉన్నాయి. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికి ఉన్నాడో లేదో చెప్పలేరు. ముత్తైదువుగా ఉండాలో లేదో తెలియని అయోమయం. ఏ శుభకార్యాలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండు రోజులుకాదు యేళ్ల తరబడి వేలాది కుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికిసంబంధించి వారసత్వపు హక్కుల ధృవీకరణ పత్రం పింఛన్ లాంటివి అంత సులభంగా రావు. చట్టప్రకారం ఏడు సంవత్సరాలు ఎదురుచూడాల్సిందే. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధ చూపాలి. అవసరమైతే చట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ●

# మత్తుకు బానిసలవుతున్న యువత!


మోటె చిరంజీవి

గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. పట్టణ, మండల సరిహద్దు గ్రామాలతోపాటు గ్రామాల్లోని శివారు ప్రాంతాలు, పడావుపడిన భూముల్లో, పాడుపడ్డ బావుల సమీపాల్లో, చెరువుగట్టుల వద్ద అడ్డాలుగా మార్చుకుని గంజాయి, బోనోఫిక్స్ ఇతర మత్తుపదార్థాలను సేవిస్తున్నారు మత్తు ప్రేమికులు. వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూపులు క్రియేట్ చేసుకొని సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. చదువుకుని ఉద్యోగం చేస్తున్న యువకులే లక్ష్యంగా దందా చేస్తున్నారు. ముందు ఉచితంగా అలవాటు చేసి ఆ రొంపలోకి దింపుతున్నారు. గంజాయి ఆశచూపి విద్యార్థులు, యువతీ, యువకులు లక్ష్యంగా వల వేస్తున్నారు. ముందుగా కళాశాలల్లో ఇద్దరు ముగ్గురు యువకులకు ఉచితంగా అలవాటు చేసి, బానిసలుగా మార్చి, మిగితా వారికి వీరితో సరఫరా చేయిస్తున్నట్లు సమాచారం. పట్టణాల్లో పోలీసుల నిఘా అధికంగా ఉండటం వల్ల పచ్చని పల్లెలవైపు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతున్న సంఘటనలు కన పడుతున్నాయి. పాఠశాల, కళాశాలల్లో ఇది ఎక్కువైంది. మత్తులో యువకులు ఓవర్ స్పీడ్‌తో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. చిన్నతనంలోనే కుటుంబానికి శోకాన్ని మిగులుస్తున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ, బిటెక్, పి.జి విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామశివారులో ఉన్న గుట్టలను, అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు పోలీసులకు నిత్యం ఏదో ఒక చోట పట్టుబడుతున్నారు. ఈ విధంగా పట్టుబడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటుపడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు. గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. యువత లక్ష్యాన్ని మరిచి మత్తులో సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాలు వ్యక్తులుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమై తర్వాత అలవాటుగా మారి అనేక నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మధ్య ప్రధానకారణం. దీంతోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగపడుతున్నారు. పాన్‌షాపులు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ షాపులు, సోడబండ్లు, ఆటో అడ్డాల వద్ద గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. సిగరెట్, పాన్ మసాలా, చాక్లెట్ వంటి వివిధ రూపాల్లో లభిస్తుందని, యువత మత్తులో బానిసలుగా మారడమే కాకుండా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. పేదవాళ్లు, కార్మికుల సంగతి పక్కన పెడితే రిసార్టులు, ఫామ్‌హౌస్‌లు, క్లబ్బులలో కూడా గంజాయి వినియోగం సాగుతుందని వినికిడి. గంజాయి మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ మోతాదులో తీసుకుంటే మెదడు సరిగ్గా పనిచేయడం మానేస్తుంది. అతిగా గంజాయి తీసుకున్నవారు దృష్టిని కోల్పోవడం ప్రారంభమవుతుంది. అలాగే రక్తపోటు కూడా పెరుగుతుంది. దీంతో గుండెపోటు వచ్చేప్రమాదాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్యనిపుణులు. కళ్లు ఎర్రగా కనిపించడం ప్రారంభిస్తాయి. శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూమత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. ●

# అధికార పక్షానికి ఇక దీటైన విపక్షం

డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ తొలి సమావేశం తొలి రోజు నుండే అధికార ప్రతిపక్షాల మధ్య వివాదాలతో ప్రారంభమైంది. ప్రొటెమ్ స్పీకర్ ఎంపికలో ప్రభుత్వం పార్లమెంటరీ సంప్రదాయాలు పాటించలేదని విపక్షాలు ఆరోపించడం, డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయిస్తామనే హామీ ప్రభుత్వం నుండి రాకపోవడంతో 50సంవత్సరాల తర్వాత స్పీకర్ పదవి ఏకగ్రీవం కాకుండా ఎన్నిక జరిగిందనే విషయాన్ని గమనించాలి. గత రెండు లోక్‌సభలకు భిన్నంగా ఈ లోక్‌సభ కనిపిస్తుంది. ఈ లోక్‌సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా పెరగడమే కాదు దశాబ్దం తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షపార్టీ హోదా పొందటం, ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్‌గాంధీ ఎంపిక కావడంతో సభలో అధికార పక్షాన్ని విపక్షం కూడా దీటుగా ఎదుర్కోబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. భాగస్వామ్య పక్షాల బలం ప్రభుత్వాన్ని నడపాల్సి రావడం, సభలో బలమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి రావడం మోడీ ప్రభుత్వానికి సంకటస్థితి అనే చెప్పాలి. లోక్‌సభ సాక్షిగా భవిష్యత్తులో పాత ప్రధానికి కొత్త విపక్ష నేతకు మధ్య జరగబోయే రాజకీయ పరిణామాలు ఎంత వేడి పుట్టించబోతున్నాయో ఈ లోక్‌సభ ప్రారంభ సమావేశాలలో స్పష్టంగా కనిపించిందనే చెప్పాలి. లోక్‌సభ సమావేశాలలో ప్రతిపక్ష నేతగా ఎంపికైన రాహుల్ గాంధీ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారనే చెప్పాలి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ గాంధీ తన ప్రసంగంతో ఆకట్టుకున్నారనే చెప్పాలి. ఇప్పటికే ఐదు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికైన రాహుల్ గాంధీ మొదటిసారి ప్రతిపక్ష నేతగా సభలో దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను లేవనెత్తిన తీరు, ప్రభుత్వంపై చేసిన పదునైన విమర్శలతో రాహుల్ గాంధీ తన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చారనే అభిప్రాయంవ్యక్తం అవుతుంది. అగ్నివీర్ స్కీం వలన సైన్యంలో చేరే యువతకి నష్టం జరుగుతుందని, రైతు రుణమాఫీ చేయాలని, రైతు ఉద్యమాల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు, మణిపూర్ అల్లర్లు, ధరల పెరుగుదల వలన సామాన్యులు పడుతున్న ఇబ్బందులు, ప్రశ్నాపత్రాల లీక్, నీట్ అంశం, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం నోట్ల రద్దు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడి లాంటి అంశాలపై రాహుల్ మాట్లాడిన తీరు ఆలోచింపచేసే విధంగానే ఉంది. మణిపూర్ దేశంలో అంతర్భాగమని, మణిపూర్ అల్లర్లు దేశ ప్రతిష్టను దెబ్బతీశాయని అగ్నివీర్ పథకం సైన్యం రూపొందించింది కాదుఅని, ప్రధానమంత్రి ఆలోచన నుండి పుట్టినదని, వెట్టిచాకిరి చేయించుకొని అవసరం తీరాక వదిలించుకునే పథకమని రాహుల్ గాంధీ సభలో చేసిన విమర్శలు పరీక్షపత్రాల లీక్‌తో విద్యార్థులు పరీక్షల పట్ల నమ్మకాన్ని కోల్పోయారని, నీట్ లాంటి పరీక్ష ధనవంతుల పిల్లల కోసం తీసుకువచ్చారని, రైతులను ఉగ్రవాదులుగా ముద్రవేసిన తీరుని సభలో ప్రభుత్వ వైఖరిని రాహుల్ గాంధీ ఎండగట్టారనే చెప్పాలి. రాహుల్‌గాంధీతోపాటు సభలో మహువా మొయిత్రా, కళ్యాణ్ బెనర్జీ గౌరవ్ గోగోయ్ తమ విమర్శలతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారనే చెప్పాలి. దేశ ప్రజల తరపున పోరాడటానికి దేశం ఎదుర్కొంటున్న సమస్యలను సభలో లేవనెత్తడానికి తన్ను తాను నిరూపించుకోవడానికి భవిష్యత్తు నేతగా ఎదగడానికి ప్రతిపక్షనేత పదవి రాహుల్ గాంధీకి ఒక సాధనంగా ఉపయోగపడుతుందనడంలో సందేహం లేదు. రాహుల్ గాంధీ కూడా ఒక సాధారణ లోక్‌సభ సభ్యునిగా కాకుండా ఒక బాధ్యతాయుతమైన ప్రతిక్షనేతగా కొన్ని భావోద్వేగ సెంటిమెంటుతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయాలపై మాట్లాడే సందర్భంలో ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా, వివాదాలకు తావు ఇవ్వకుండా మాట్లాడాలి. ప్రపంచంలోనే అత్యంత ప్రభావంతమైన మోడీ లాంటి వాళ్లని ఎదుర్కోవాలంటే రాహుల్ గాంధీ మరింత విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. రాజకీయాలకు తావులేకుండా ప్రజల సమస్యలు అవసరాల ప్రాతిపదికగా మొక్కవోని దీక్షతో ధైర్యంతో పోరాడాలి. లోక్‌సభలో తన ప్రభుత్వంపై ప్రతిపక్షం చేసిన ఆరోపణలకి సమాధానం చెప్పే సమయంలో మోడీలో మునుపటి గాంభీర్యత స్పష్టత కనబడలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభలో విపక్ష నాయకుడు లేవనెత్తిన సమస్యలకి, ఆరోపణలకి ప్రధాని సూటిగా సమాధానం చెప్పలేకనే రాహుల్ గాంధీని హిందూ ద్రోహిగా, వ్యతిరేకిగా చిత్రీకరించడానికి చేసిన ప్రయత్నాలు, ఎత్తుగడలు పెద్దగా సఫలీకృతం కాలేదు. హిందువులది హింసాత్మక వైఖరని రాహుల్‌గాంధీ అన్నారని, రాహుల్ గాంధీ హిందూ వ్యతిరేకిగా అపరిపక్వత కల చిన్న పిల్లవాడి మనస్తత్వం కలిగిననేతగా ముద్రవేయాలని ప్రధాని మాట్లాడిన తీరు కానీ సభ మొత్తంలో రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌నే టార్గెట్ చేసిన తీరుతో రాహుల్ గాంధీ ఇమేజ్‌ని ప్రధాని మరింత పెంచారనే చెప్పాలి. గత దశాబ్దకాలంపాటు ఎదురు లేకుండా ప్రభుత్వాన్ని నడిపిన మోడీ భవిష్యత్తులో ఇంటా బయటా అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నారు. గతంలోలాగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ప్రభుత్వానికి కనిపించడం లేదు. మిత్రపక్షాలను సంతృప్తిపరుస్తూ బలమైన ప్రతిపక్షాలను సభలోనూ క్షేత్రస్థాయిలోనూ ఎదుర్కోవటం దేశ సమస్యలను పరిష్కరించడం మోడీకి అంత తేలికైన విషయం కాదు. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల తరువాత జాతీయ రాజకీయ సమీకరణాలలో మార్పువచ్చే అవకాశం లేకపోలేదు. జెమిలీ ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి లాంటి అంశాలు దేశవ్యాప్తంగా కులగణన, రిజర్వేషన్లు, రైతు సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ లాంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టవచ్చు. భాగస్వామ్య పక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పాత ప్రధాని బలమైన ప్రతిపక్షానికి నేతృత్వం వహిస్తున్న కొత్త ప్రతిపక్ష నేతని ఎలా ఎదుర్కోబోతున్నారనేది రాజకీయ ఆసక్తికరమైన అంశం. పాలక ప్రతిపక్షాలు దేశ ప్రయోజనాలు కాపాడగలిగితే ప్రజాస్వామ్యం మరింత పరిఢవిల్లుతుంది. రాజకీయాలు రాజకీయ ఆరోపణలు ఎలాఉన్నా దేశవిశాల ప్రయోజనాలనుకాపాడటంలో పాలకప్రతిపక్షాలు ముందుండాలి. ●



మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సోక్రటీస్

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అజ్ఞానం, అహంకారం, అలసత్వంతో విషాదం

ఉత్తరప్రదేశ్ హత్రాస్‌జిల్లాలో ఒక స్థానిక మత గురువు భోలే బాబా నిర్వహించిన ఒక సభలో తొక్కిసలాట జరిగి 121మంది మృతి చెందారని, 300మంది గాయపడ్డారని వచ్చిన వార్త తీవ్రంగా కలిచివేసింది. ఇది నివారింపదగ్గ పెనువిషాదం. ఏ కార్యక్రమంలోనైనా అదుపుతప్పిన రద్దీ ఏర్పడితే ఆస్థాయిలో ప్రమాదం కూడా పొంచి ఉంటుంది. అలాంటి ప్రమాదాల్ని జరగకుండా నివారించడానికి పలు మార్గదర్శకాలున్నాయి. వాటినిపాటించాల్సిన నిర్వాహకుల్లో ఏంకాదులే అన్న అహంకారం, పాటించేటట్లు చూడాల్సిన అధికారుల్లోఅలసత్వం ఏదిఎటొచ్చినా నష్టపోయేది మేమేకదా అనితెలియాల్సిన ప్రజల్లోఅజ్ఞానం ఇవన్నీకలిసి అమాయకప్రాణాలుగాలిలో కలిసిపోయాయి. ఈఘోరానికిప్రభుత్వమే బాధ్యతవహించాలి. నిర్వాహకుల్నిశిక్షించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చిరుతల బాధ తొలగించాలి

ఇటీవలకాలంలో తిరుమల కొండ మెట్ల దారిలో చిరుతల సంచారం ఎక్కువైంది. స్వామిని దర్శించుకోవడానికి భక్తులు తిరుపతికి వచ్చిమెట్ల దారిగుండా తిరుమలకు చేరుకొని మొక్కులు తీర్చుకుంటారు. ప్రశాంతంగా దైవదర్శనం చేసుకోవాలనే కోరిక ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఈ మధ్య కాలంలో కాలినడక మార్గంలో చిరుతలసంచారం ఎక్కువైంది. అటవీ శాఖ అధికారులు బంధించి జూపార్క్‌కు తరలించినా అడపాదడపా మరల వస్తూనే ఉన్నాయి. భక్తులకు రక్షణ ఏది? కొండపై చిరుతల సంఖ్యను తగ్గించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఫీజులు తగ్గించాలి

నేడు పోటీప్రపంచంలో కార్పొరేట్ విద్యాకీలకంగా మారింది. పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలని తల్లిదండ్రులు అప్పులు చేసి చదివిస్తున్నారు. దాని చనువుగా తీసుకుని ప్రైవేట్ స్కూల్ కాలేజీలు లక్షలలో ఫీజులువసూలు చేస్తున్నారు. దీంతో చిరువ్యాపారులు, దినసరి కూలీలు ప్రైవేట్ ఉద్యోగులువంటి వారు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని దృష్టిలోపెట్టుకుని ప్రైవేట్ స్కూల్ కాలేజ్‌లలో ఫీజులను నియంత్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### ప్రత్యామ్నాయం చూపాలి

ప్రతియేటా ప్రపంచవ్యాప్తంగా 80 లక్షలమంది పొగాకు బారిన పడి మరణిస్తున్నారు. ప్రపంచంలో కేన్సర్‌ద్వారా మరణిస్తున్న వారిలో 25 శాతం మందికి పొగాకు కారణం అవుతోంది అని ఇటీవలే ఐక్యరాజ్యసమితి తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. విస్తృతమైన సోషల్ మీడియా, స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫారమ్ ప్రచారాల ద్వారా యువకులు పొగాకుఉత్పత్తుల ఆకర్షణకుఎక్కువగా గురవుతున్నారు. ఇది వారి ఆరోగ్యానికి ముప్పుగా పరిణమించింది. చాలా దేశాలలో 13-15 ఏళ్ల వయస్సుగల పిల్లలు పొగాకు, నికోటిన్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని ఆయా దేశాలు సర్వేలు చెపుతున్నాయి. పొగాకుపరిశ్రమ కూడా యువతే లక్ష్యంగా రకరకాల ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెస్తోంది. పరిస్థితి తీవ్రతను గమనించిన భారత్‌సహా అనేక దేశాలు బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడాన్ని నిషేధించాయి. ధూమపాన వ్యసనం, ఇతరత్రా పొగాకు ఉత్పత్తుల వినియోగం ఉచ్చునుంచి బాధితుల్ని బయటపడేయడం ఎంత ముఖ్యమో పొగాకు రైతుల్ని ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లించడం అంతే కీలకం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### డ్రెయిన్లు బాగు చేయించాలి!

ఈ నెలలో వానలు సమృద్ధిగా పడతాయని వాతావరణ శాఖ ఇప్పటికే సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నగరాలు, పట్టణాలు, పల్లెల్లో వర్షపు నీరు ఎక్కడా నిలిచిపోకుండా డ్రెయిన్లు బాగు చేయించాలి. రాష్ట్రమంతా డ్రెయిన్లు వ్యర్థపదార్థాలతో నిండిపోయిన దుర్భర పరిస్థితి నెలకొంది. అధికారులు ఏమాత్రం అలసత్వం చూపినా ప్రజాజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారు. పాలనలో కొంత మార్పు కనపడుతున్నా పారిశుధ్య చర్యలు మరింత వేగవంతం కావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిష్కారం చూపాలి

ఆంధ్రప్రదేశ్‌లోని ఎమ్మెల్యేలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం కోసం తమ ఇళ్లవద్ద, ఆఫీసుల వద్ద ప్రతీ గురువారం ఒక కౌంటర్‌పెట్టి ప్రజా సమస్యలు స్వీకరించి వాటిని ఆన్‌లైన్ చేసి అర్జీలు ఇచ్చిన వారికి అకనాలెడ్జ్‌మెంటు ఇచ్చి ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు కృషి జరపాలి. నెలకోమారు అధికారులతో సమీక్షలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే పాలకులపై నమ్మకం ఏర్పడుతుంది. ఈ

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కాశ్మీర్‌పై వివాదాస్పద వైఖరితో కీర్ స్టార్మర్

## భారత్ వ్యతిరేకతను అధిగమించేందుకు ప్రత్యేక వ్యూహం




**లండన్,జులై 5:** బ్రిటన్‌లో ఘనవిజయం సాధించిన లేబర్‌పార్టీ అధినేతగా కీర్‌స్టార్మర్ ప్రధా నిగా బాధ్యతలుచేపట్టనున్నారు. లేబర్‌పార్టీ విజయంతో ఇపుడు భారత్‌తో బ్రిటన్ సంబంధాలపై చర్చలు జోరుగా నడుస్తున్నాయి. గడచిన కన్సర్వేటివ్స్ పాలనలో భారత్‌తో బ్రిటన్ సంబంధాలు స్నేహపూర్వకంగా కొనసాగాయి. అయితే లేబర్ పార్టీపరంగా కాశ్మీర్‌పై పార్టీ అధినేత కీర్‌స్టార్మం చేసిన వ్యాఖ్యలు ఇపుడు చర్చకు తావిస్తున్నాయి. కాశ్మీర్ భారత్ పాకిస్తాన్‌లమధ్య ద్వైపాక్షిక అంశమని లేబర్‌పార్టీ భావించింది. ఆనాడు 2019లో జెరెమీ కోర్బిన్ ఆధ్వర్యంలో ఒక అత్యవసర తీర్మానం కూడా చేస్తూ కాశ్మీర్‌లోకి అంతర్జాతీయ పరిశీలకులను పంపించాలని, అక్కడి ప్రజల మనోగతాన్ని తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించి కోర్బిన్ భారత్ పాకిస్థాన్ హైకమిషనర్లను కూడా కలిసి అణు వివాదంతోపాటు జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో శాంతి సామరస్యవాతావరణం పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టాలని భావించారు. అయితే ఆనాడు చేసిన తీర్మానాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే ఈ తీర్మానం చేసారని విమర్శించింది. అయితే ఆ భావననుంచి భారత్‌ను బయటికి తెచ్చేందుకుగాను స్టార్మర్ తన ఎన్నికల ప్రచారంలో కాశ్మీర్ భారత్ అంతర్గత వ్యవహారమని భారత్ పాకిస్థాన్‌లే పరిష్కరించుకుంటాయని చెపుతూ వచ్చారు. అంతేకాకుండా హిందూ ఓటర్లను ఆకర్షించేందుకు స్వామినారాయణ్ దేవాలయ సందర్శన, దీపావళి, హోలి వంటి పండుగల్లో పాలుపంచుకోవడం ద్వారా వారి దృష్టిని ఆకర్షించారు. ఇపుడు భారత్‌తో స్వేఛ్చా వాణిజ్య ఒప్పందం, దౌత్యబంధంతోపాటు భద్రత, రక్షణ, విద్య, టెక్నాలజీ, వాతావరణ మార్పుల్లో పరస్పర సహకారం వంటివి పెంపొందించుకునే దిశగా ఇపుడు కీర్ స్టార్మర్ అడుగులు వేయాలి. ఇప్పటికే ప్రధాని మోడీ కీర్‌స్టార్మర్ అనూహ్య విజయంపై స్పందిస్తూ లేబర్ పార్టీ అధినేతకు అభినందనలు తెలిపారు.

# క్షమించండి..ఓటమికి బాధ్యత వహిస్తున్నా

## బ్రిటన్ ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా




**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో ఆ పార్టీ నేత, భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ ఓటమిని అంగీకరించారు. ఈ పరాజయానికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 'ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీని విజయం వరించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నాను. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది' అని సునాక్ తెలిపారు. ఫలితాల అనంతరం తన సొంత నియోజకవర్గం రిచ్‌మండ్ అండ్ నార్తర్న్ అలర్టన్‌లోని పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని క్షమించమని కోరుతూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించారు. కాగా, సునాక్ మరో దఫా ఎంపిగా విజయం సాధించారు. ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో గెలుపొందాల్సి ఉంటుంది. గత 14 యేళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికై.. ఈ పదవి చేపట్టిన తొలి భారత సంతతి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పాపులారిటీ తగ్గుతూ వచ్చింది. వలసల కట్టడి, ఇతర అంశాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వచ్చాయి. ఇటీవల ఎన్నికల ప్రచారం సమయంలోనూ సునాక్ పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణల్లో సునాక్, ఆయన కన్జర్వేటివ్ పార్టీ రేటింగ్‌లు పడిపోతూ వచ్చాయి.

# భోలే బాబాకు 100 కోట్ల ఆస్తులు, 24 ఆశ్రమాలు,లగ్జరీ కార్లు..



**లక్నో (హాథ్రస్), జులై 5:** భోలే బాబా నిర్వహించిన సత్సంగ్‌కు హాజరై అనంతరం తొక్కిసలాటలో మరణించిన ఘటనలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటకు కేంద్ర బిందువుగా మారిన భోలేబాబా ఆచూకీ ఇప్పటి వరకూ లభించలేదు. 121 మంది మృతికి కారణమైన ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ దుర్ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరుపుతామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న సూరజ్‌పాల్ అలియాస్ నారాయణ్ సాకార్ హరి అలియాస్ భోలే బాబా దొరికితే ప్రశ్నిస్తామని అలీగఢ్ ఐజీ శలభ్ మాథుర్ తెలిపారు. కేసులో ఆయన్ని నిందితుడిగా చేర్చ లేదని వెల్లడించారు. ఈ క్రమంలో భోలే బాబాకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన ఆస్తులు, విలాసవంతమైన ఓ జాతీయ మీడియా ఛానెల్ విస్తుపోయే నిజాలు వెల్లడించింది. ఆయన ఆశ్రమంలోని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం సేకరించినట్లు వెల్లడించింది. భోలే బాబాకు దేశవ్యాప్తంగా 24 ఆశ్రమాలు ఉన్నాయని సమాచారం. వీటిలో అత్యధికంగా యూపీలోనే ఉన్నాయి. ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ. 100 కోట్లవరకు ఉంటుందని ఆశ్రమంలో విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. శ్రీ నారాయణ్ హరి సాకార్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట వీటిని నిర్వహిస్తున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండేవాళ్లే వీటి నిర్వహణ కార్యకలాపాలు చూస్తుంటారు. నిత్యం తెలుపు రంగు దుస్తులు, టై, కళ్లద్దాల్లో కనిపించే ఆయన అనుచరులకు దర్శనమిచ్చే సమయంలో భారీ పరేడ్‌తో వస్తారు. దాదాపు 16 మంది వ్యక్తిగత కమాండోలు ఆయన కారుకు ముందు 350 మంది సీసీ బైక్‌లపై ప్రయాణిస్తూ దారిని క్లియర్ చేస్తారు. వెనుక 15-30 కార్లతో ఆయన కాన్వాయ్ ఉంటుంది. దీంట్లో తెల్లటి టయోటా ఫార్చునర్ కారులో ఆయన ప్రయాణిస్తారు. కారు సీట్లతో సహా ఇంటీరియల్ సైతం పూర్తిగా తెలుపు రంగుతో ఉంటుందని ఆయన అనుచరుల్లో కొంతమంది తెలిపారు. సూరజ్‌పాల్ మెయిన్‌పురిలోని ఆశ్రమంలో నివాసముంటారు. హరి నగర్‌గా పిలిచే ఈ ఆశ్రమం 13 ఎకరాల్లో విస్తరించి ఉంది. భోలే బాబా, ఆయన భార్య కోసం అందులో దాదాపు ఆరు విలాసవంతమైన గదులు ఉంటాయని సమాచారం. ఆశ్రమంలోకి ప్రవేశిస్తుండగానే దానికి విరాళిచ్చిన 200 మంది పేర్లు కనిపిస్తాయని తెలుస్తోంది. వాటిపై రూ. 10 వేల నుంచి రూ.2.5 లక్షల వరకు ఇచ్చిన దాతల వివరాలు ఉంటాయని సమాచారం. ఇటావాలో మరో కొత్త ఆశ్రమం నిర్మాణంలో ఉంది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దీన్ని రాజకీయం చేయడం తన ఉద్దేశం కాదని.. బాధితులకు భరోసా ఇవ్వడం కోసమే వచ్చినట్లు తెలిపారు.అయితే, సత్సంగ్ నిర్వహణలో అధికార యంత్రాంగంవైపు లోపాలు ఉన్నట్లు తెలుస్తోందన్నారు.

# నిద్ర సరిపోవడం లేదు..రాత్రి 8 తర్వాత ప్రచారానికి రాలేను: జోబైడెన్



**వాషింగ్టన్, జులై 5:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు నిర్విరామంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 81 యేళ్ల వయసున్న అధ్యక్షుడు జో బైడెన్ ఈ ప్రచారపర్వంతో అలసిపోతున్నారట. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా అంగీకరించారు. తాను నిద్రపోవడానికి మరింత సమయం కావాలని, రాత్రి ఎనిమిది తర్వాత ఎలాంటి ప్రచారంలో పాల్గొనలేనని, అర్ధరాత్రి కార్యక్రమాలు వద్దని చెప్పారు. డెమోక్రాటిక్ పార్టీకి చెందిన గవర్నర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ విధంగా వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. గత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన సంగతి తెలిసిందే. దాంతో ఆయన ఇంకా రేసులో ఉండటంపై పలువురు గవర్నర్లు అసంతృప్తిగా ఉన్నప్పటికీ.. ఎవరూ ఆ విషయాన్ని నేరుగా మాత్రం ప్రస్తావించలేదని తెలుస్తోంది. మరోవైపు రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని బైడెన్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి డెమోక్రాటిక్ పార్టీ నామినీని నేనే. నన్నెవరూ తప్పుకోమనడం లేదు. నేను పోటీ నుంచి వైదొలగడం లేదు. తుదివరకు పోరాడతా.. మనమే గెలవబోతున్నాం. దానికి మీ మద్దతు కావాలి' అని తన మద్దతుదారులకు రాసిన లేఖలో ఆయన విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. సంవాదంలో తడబాటుకు గల కారణాన్ని బైడెన్ ఇదివరకే వెల్లడించారు. తన సిబ్బంది ఎంత వారించినా చర్చకు ముందు తాను పలు విదేశీ పర్యటనలకు వెళ్లానని తెలిపారు. దాని వల్ల వచ్చిన అలసట కారణంగానే వేదికపై దాదాపు నిద్రపోయినంత పనైందని పేర్కొన్నారు. అందుకే సంవాదంలో సరిగా వాదించలేకపోయినట్లు చెప్పారు.



# ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా సంజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, జులై 5:** ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌ను ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా ఆ పార్టీ నియమించింది. సంజయ్‌సింగ్ 2018లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయనను ఆప్ రెండో దఫా ఎంపిగా పంపింది. పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన వారు పార్టీ ఎంపిలకు నాయకత్వం వహించాల్సి ఉంటుంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో సంజయ్‌సింగ్ పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన ఎన్డీయే ప్రభుత్వం తమపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. తమను వంద ముక్కలు చేసినా కేంద్రం ముందు తలవంచబోమని పేర్కొన్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సంజయ్‌సింగ్ ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు ఏప్రిల్‌లో ఆయన కు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేందర్‌జైన్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ జైల్లో ఉన్నందున పార్టీ కార్యకలాపాలను సంజయ్ సింగ్ పర్యవేక్షిస్తున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ



**లక్నో (హథ్రాస్),జులై 5 :** యూపీలో హాథ్రస్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన బాధితులను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట యావత్‌దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ ఉదయం ఢిల్లీ నుంచి మార్గంలో బయల్దేరిన రాహుల్ గాంధీ తొలుత అలీగఢ్ చేరుకున్నారు. అక్కడ బాధితుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం హాథ్రస్ చేరుకుని తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. ఆయన వెంటన యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్, పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ తదితరులున్నారు. జులై 2న హాథ్రస్‌లోని ఫుల్‌రయిలో జరిగిన భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో ఈ పెనువిషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. బాబా దర్శనానికి భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగి 121 మంది మృతి చెందారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వీరు భోలే బాబా సత్సంగ్‌లో సేవకులుగా వ్యవహరించారు. తొక్కిసలాట జరిగిన సమయంలో వేదికలోపల వీరే జనాన్ని నియంత్రించే బాధ్యతలను చేపట్టారు. వారు విఫలం కావడంతో తోపులాట జరిగింది. కాగా ఘటన తర్వాత నుంచి భోలే బాబా పరారీలో ఉన్నాడు.


# ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్, 39 మందికి అస్వస్థత

**కౌలాలంపూర్, జులై 5 :** విమానాశ్రయంలో గ్యాస్ లీక్ కావడంతో సుమారు 39 మంది ప్రయాణికులు అస్వస్థతకు గురైన ఘటన మలేషియాలోని కౌలాలంపూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎయిర్‌పోర్ట్‌లోని సదరన్ సపోర్ట్ జోన్ సెపాంగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ఫెసిలిటీ వద్ద గ్యాస్‌లీకైంది. సమాచారం అందుకున్న సెలంగోర్ అగ్నిమాపక విభాగం లీకేజీని నివారించింది. ఈ ఘటనలో దాదాపు 39 మంది ప్రయాణికుల అస్వస్థతకు గురయ్యారు. 14మందిని చికిత్సకోసం ఎయిర్ డిజాస్టర్ యూనిట్ పంపామని, ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

విడుదలైన గ్యాస్‌ను మిథైల్ మెర్ కాప్టాన్‌గా గుర్తించామన్నారు. విమాన రాకపోకల సమయాల్లో ఎటువంటి మార్పులు ఉండవని అధికారులు స్పష్టం చేశారు.

### గంగోత్రికి దగ్గరలో కుప్పకూలిన తాత్కాలిక వంతెన

# నిలిచిపోయిన యాత్రికులు



**డెహ్రాడూన్, జులై 5:** ఉత్తరాఖండ్‌ను ఎడతెరిపిలేని వానలు, పొంగిపొర్లుతున్న నదులు వణికిస్తున్నాయి. గోముఖ్ ఫుట్‌పాత్‌పై గంగోత్రికి 8 నుంచి 9 కిలోమీటర్ల దూరంలో శుక్రవారం విషాదఘటన చోటుచేసుకుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన కుప్పకూల డంతో 30 నుంచి 40మంది యాత్రికులు చిక్కుకుపోయారు. ఇద్దరు యాత్రికులు దేవగఢ్‌లోని నదీ ప్రవాహం ఉధృతికి కొట్టుకుపోయారు. సమాచారం తెలిసిన వెంటనే ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని యాత్రికులు సురక్షితంగా నది దాటించే ప్రయత్నాలు చేస్తు న్నారు. ఇంతవరకు 16మంది యాత్రికులను కాపాడామని, సహాయక చర్యలు కొనసాగుతు న్నాయని ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారులు తెలిపారు. దీనికి ముందు డెహ్రాడూన్‌లోని రాబర్స్ కేవ్ సమీపంలోని ఐలాండ్‌లో చిక్కుకుపోయిన 10 మంది యువకులను ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారు. హరిద్వార్‌లో గత వారంలో భారీ వర్షాలు కురవడంతో గంగానదిలో ప్రవాహం పెరిగింది. వరద నీటిఉధృతికి పలు వాహనాలు కొట్టుకుపోగా, రోడ్డు జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో స్థానికులు, పర్యాటకులు ఎవరూ కూడా నదీస్నానానికి వెళ్లవద్దని స్థానిక యంత్రాంగం హెచ్చరించింది.

# నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు..

## 'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్



**న్యూఢిల్లీ, జులై 5:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదని, ఈ చర్య నిజాయతీ కలిగిన అభ్యర్థుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని స్పష్టం చేసింది. పారదర్శకంగానే పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొంది. నీట్ అక్రమాలపై సిబిఐతో సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామన్న కేంద్రం భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఆధారాల్లేవని తెలిపింది. అలాంటప్పుడు మొత్తం పరీక్షను, ఇప్పటికే ఫలితాలు విడుదలైన ఫలితాలను రద్దు చేయడం సహేతుకం కాదని అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్‌ను రద్దు చేస్తే నిజాయతీగా పరీక్ష రాసిన లక్షల మంది నష్టపోతారని తెలిపింది. దేశంలోని వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు మే 5న నిర్వహించిన నీట్ యుజి 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దుచేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వస్తున్న విషయం తెలిసిందే. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీంకోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది. పలు కోచింగ్ సెంటర్లు, నీట్ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు సమాధానం కోరుతూ ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. మరోవైపు నీట్ పరీక్ష రద్దు చేయవద్దని కోరుతూ 56మంది నీట్ ర్యాంకర్లు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై జులై 8 సిజెఐ ధర్మాసనం విచారణ జరపనుంది.

# వరదలతో అసోం అస్తవ్యస్తం..

## 52కు పెరిగిన మృతులు..21 లక్షల మందిపై ప్రభావం



**గౌహటీ, జులై5:** అసోంలో వరద భీభత్సం కొనసాగు తోంది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న వరద నీరు పోటెత్తుతోంది. కుండపోతతో గ్రామాలకు గ్రామాలే నీట మునిగాయి. ఇక మరిగావ్ జిల్లాలో బ్రహ్మపుత్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. అస్సాం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం గత 24 గంటల్లో వరదల కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది వరదలు,కొండ చరియలు విరిగి పడటం, తుఫానుల కారణంగా రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 52కు పెరిగింది. అదే విధంగా, ఈ వరదలకు 3,208 గ్రామాలు వరదలకు తీవ్ర ప్రభావితమయ్యాయి. 29 జిల్లాలలోని 21లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

# 12వంతెనలు కూలిపోవడంపై బీహార్‌లో 16 మంది ఇంజినీర్ల సస్పెన్షన్




**పాట్నా,జులై 5:** రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో నిర్మాణపనుల్లో నాణ్యతను శంకించేపరిస్థితి ఏర్పడింది. ఈసందర్భంగా అధికారులు చర్యలు షురూచేసారు. గ్రామీణ జలనవరుల శాఖకు సంబంధించి 16 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసారు. బీహార్ డెవలప్‌మెంట్ కార్యదర్శిచైతన్య ప్రసాద్‌మాట్లాడుతూ ప్రభుత్వం ఈ వంతెనల కూలిపోతున్న సంఘటనలు తీవ్రంగా పరిగణిస్తోందని వంతెనల నిర్మాణంలో లోపాలకు కాంట్రాక్టర్లదే బాధ్యత అని ఆయన అన్నారు. వారిని అందరినీ గుర్తించి ఈ నాణ్యతకు వారే బాధ్యులుగా నమోదు చేస్తామన్నారు. సారన జిల్లాలో ముందురోజే మరో బ్రిడ్జి కూలిపోయింది. కేవలం 24 గంటల వ్యవధిలోనే సారన్‌జిల్లాలో మూడు వంతెనలు కూలిపోవడంపై బీహార్‌ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సివాన్, సారన్, మధుబని, ఆరారియా, తూర్పు చంపారన్; కషన్‌గంజ్ జిల్లాలో ఈ మొత్తం వంతెనలు కూలిపోయాయి. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ సంఘటనలపై అధికారులతో సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో ఉన్న మొత్తం పాత వంతెనలను సర్వేచేసి తక్షణ మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో ఇక వంతెనలపై నుంచి వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేత పట్టుకుని వెళ్లాల్సివస్తోందని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. గతనెల 18వ తేదీనుంచి నేటివరకూ మొత్తం 12 వంతెనలు కూలిపోయాయి. అటుప్రధాని నరేంద్రమోడీ, ఇటు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇద్దరూ కూడా మౌనంగానే ఉన్నారని సుపరిపాలన సందేశం ఏమయింది? అవినీతి రహిత ప్రభుత్వం ఇదేనా? అంటూ ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. ఈ వంతెనలు కూలిపోతున్న సంఘటనలు చూస్తుంటే బీహార్‌లో అవినీతి ఏస్థాయిలో కొనసాగుతున్నదో తెలిసిపోతున్నదన్నారు. బీహార్ రోడ్ల నిర్మాణ శాఖ వంతెనల నిర్వహణ ప్రణాళికను రూపొందించింది. అంతేకాకుండా గ్రామీణ పనులశాఖ ఈ ప్రణాళికను ఖరారుచేస్తే ఇక వంతెనల మరమ్మతులు ప్రారంభిస్తామని చెపుతోంది. గ్రామీణ పనులశాఖ మంత్రి అశోక్‌చౌదరి తేజస్విపై ప్రతి విమర్శలు చేస్తూ 15 నెలలపాటు ఈ పోర్టుఫోలియో నిర్వహించినసమయంలో ఏంచేసారని విమర్శించారు. ఆర్జేడి నేత తేజస్వి 15నెలలపాటు ఈ మంత్రిత్వశాఖ నిర్వహించినట్లు మరిచిపో కూడదని,మహాఘటబంధన్ ప్రభుత్వంలో ఆయనే ఈశాఖకు మంత్రి అని అప్పుడు ఏంచేసారని, ఆర్జేడి ఆధ్వర్యంలోని బీహార్ ప్రభుత్వం ఈ నిర్మాణ లోపాలకు బాధ్యత వహించాలని చౌదరి తేజస్వి విమర్శలను తిప్పికొట్టారు.

# యుకె ఎన్నికల్లో తెలుగువారి ఓటమి



**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించింది. ప్రస్తుత ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీని గద్దెదించి 14 ఏళ్ల తర్వాత అధికారం చేజిక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల బరిలో నిలిచిన పలువురు భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ముఖ్యంగా తెలుగు వ్యక్తులిద్దరూ ఓటమిపాలవడం గమనార్హం. అంతర్జాతీయ వక్తగా, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ తరఫున నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ స్థానం పోటీ చేశారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఆయన ఓడిపోయారు. ఈ స్థానంలో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన రిచర్డ్ ఫుల్లర్ 19,981 ఓట్లతో విజయం సాధించగా, నాగరాజు 14,567 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితమయ్యారు. ఈయన స్వస్థలం తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం. యుకెలోని ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పిజి పూర్తి చేశారు. భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు ఈయన బంధువు. తెలుగు సంతతి చెందిన మరో వ్యక్తి చంద్ర కన్నెగంటి కూడా ఓటమిపాలయ్యారు. ఈయన కన్జర్వేటివ్ పార్టీ తరఫున స్టోక్ ఆన్ ట్రెంట్ సెంట్రల్ స్థానం నుంచి పోటీ చేశారు. ఫలితాల్లో చంద్ర 6,221 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక్కడ లేబర్ పార్టీకి చెందిన గారెత్ స్నెల్ విజయం సాధించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందిన చంద్ర చదువు పూర్తయిన తర్వాత లండన్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. జనరల్ ప్రాక్టీషనర్‌గా సేవలందిస్తూనే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. స్టోక్ ఆన్ ట్రెంట్ నగరంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్ గానూ పనిచేశారు.

# సరోగసీ తల్లులకు 180 రోజుల ప్రసూతి సెలవు ఇవ్వాల్సిందే: ఒడిశా హైకోర్టు




**భువనేశ్వర్,జులై 5:** కృత్రిమపద్ధతుల్లో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులు కూడా ప్రసూతి శెలవులకు అర్హులేనని ప్రసూతి శెలవులతోపాటు ఇతర అందరు మహిళలకు ఇస్తున్న ప్రయోజనాలు వీరికి కూడా వర్తిస్తాయని ఒడిశా హైకోర్టు తీర్పు చెప్పింది. జస్టిస్ ఎస్‌కె పాణిగ్రాహి ఆధ్వర్యంలోని సింగిల్‌బెచ్ గతనెల 25వ తేదీ ఈతీర్పు చెప్పింది. సుప్రియా జెనా అనే ఒడిశా ఆర్థికసేవల అధికారి 2020లో ఈ పిటిషన్ దాఖలు చేసారు. కృత్రిమ గర్భంతో జెనా తల్లి అయ్యారు. అయితే అమెకు 180 రోజులప్రసూతి శెలవును ప్రభుత్వం తిరస్కరించింది.దీనితో ఆమె ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఒడిశా హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రసవించిన బిడ్డ ఒక ఏడాది వయసు వచ్చేంతవరకూ ప్రసూతిశెలవుతోపాటే ఇతర మహిళలకు ఇచ్చే సదుపాయాలు కృత్రిమగర్భంతో పిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు కూడా వర్తిస్తాయని చెప్పింది.సహజ గర్భధారణతో మాతృమూర్తులయిన మహిళలతోపాటే వీరికి సైతం అవే సమాన సదుపాయాలు వర్తింపచేయాలని ఆదేశించారు. అయితే దత్తత తీసుకున్న పసికందు ఏడాది వయసు వచ్చే వరకూ కూడా తల్లులకు 180 రోజుల ప్రసూ తిశెలవు సదుపాయం ఉంది. కృత్రిమగర్భ ధారణలోనే ఈ సదుపాయం లేకపోవడంతో జెనా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దత్తత తీసుకున్న తల్లులకు ప్రసూతి శెలవులు ఇవ్వగా లేనిది భర్త సెమనుతోనే కృత్రిమ పిండం తయారుచేసి ఆ పిండాన్నే తల్లి గర్భంలోకి ప్రవే శపెట్టే విధానంతో తల్లి అయిన వారికి ఈశెలవు ఎందుకు ఇవ్వకూడదని హైకోర్టు అభిప్రాయ పడింది. అందువల్లనే సరోగసీ ద్వారా పిల్లల్ని కన్న తల్లులకు సైతం 180 రోజులప్రసూతి శెలవులు ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా పిటిషనర్ సుప్రియా జెనాకు 180 రోజుల ప్రసూతి శెలవును ఉత్తర్వులు వెలువడిన మూడు నెలల్లోపు శెలవు మంజూరు చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా సంబంధిత శాఖ ఇకపై సరోగసి తల్లులకు కూడా ప్రసూతి శెలవులు మంజూరయ్యేవిధంగా తమ నియమనిబంధనలను మార్చాలని సూచించింది. అలాగే శెలవుతో పాటు అన్ని ప్రయోజనాలను సరోగసీ తల్లులకు వర్తింపచేయాలని ఒడిశా హైకోర్టు ఆదేశించింది.

# వైభవంగా మార్టేరు మావుళ్ళమ్మ సంబరం







పెనుమంట్ర, జూలై-05, ప్రభాతావార్త: మండలంలోని మార్టేరులో వేంచేసియున్న కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజుల్లుతున్న శ్రీ మావుళ్ళమ్మ వారి 110వ సంబర మహెూత్సవాలు అంగరంగా వైభవంగా సాగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కాళికా ప్రభ ఊరేగింపుకు భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి పిల్లలు, పెద్దలు అమ్మవారి ప్రభను తమపై నుండి దాటించుకున్నారు. ఇలా దాటించుకుంటే అమ్మవారి కరుణా కటాక్షములు కలుగుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసంగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాళికామాత నృత్యాలు, దేవి నృత్యాలు, గరగనత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలో ని అన్ని విధులు పెద్ద ఎత్తున ఊరేగింపు శోభ సంతరించుకుంది.

## పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## కలెక్టర్ నాగరాణి ని కలిసిన తె.దే.పా. అధ్యక్షుడు రామరాజు.



ఉండి. జులై5. ప్రభాత వార్త.: పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చందలవాడ నాగరాణిని ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు సంబంధించిన పలు విషయాలను ఇరువురు చర్చించారు . ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ సార్వ సాగు పంట, మురుకలువల నిర్వహణ, నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారం ముచ్చటించారు. గత రెండు రోజుల్లో నుండి కురుస్తున్న వర్షాల వల్ల దెబ్బ తిన్న నారుమడుల రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పి ఎం ఎ వై, టిడ్కోఇల్లు నిర్మాణం వేగవంత చేయాలి

### కలెక్టర్ నాగరాణి

భీమవరం జూలై 5 ప్రభాతవార్త :పిఎంఎవై, టిడ్కో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నాగరాణి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి గృహ నిర్మాణం, టిడ్కో ఇంజనీరింగ్ అధికారులతో జిల్లాలోని గృహ నిర్మాణాలపై సమీక్షించారు. జిల్లాలో పీఎంఏవై అర్బన్ క్రింద 70,119 గృహాలు మంజూరు కాగా, 45,843 గృహ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 29,256 గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందడం అందజేయడం అందడం అందడం అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జిల్లా 64% ప్రగతితో మూడో స్థానంలో నిలిచిందన్నారు. అలాగే పిఎం పీఎంఏవై గ్రామీణ్ కింద 3,673 ఇళ్ళు మంజూరు కాగా 3,290 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని, ఇప్పటివరకు 1,803 ఇళ్ళ నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జిల్లా 55% ప్రగతిలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణాలను ఇదే వరవడిలో కొనసాగించి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో రెండు దశల్లో మంజూరైన టిడ్కో గృహ నిర్మాణాలపై సమీక్షించారు. రెండు దశల్లో జిల్లాకు మొత్తం 21,424 ఇళ్లు మంజూరు అయ్యాయాన్ని తెలిపారు. మొదటి విడతలో భీమవరం 8,352, తాడేపల్లిగూడెం 5,376, పాలకొల్లు 6,144 మొత్తం 19,872 ఇళ్ళు మంజూరు కాగా, ఇప్పటివరకు భీమవరంలో 2,944, తాడేపల్లిగూడెంలో 3,232, పాలకొల్లులో 2,560 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా భీమవరంలో 5,408, తాడేపల్లిగూడెంలో 2,144, పాలకొల్లులో 3,584 మొత్తం 11,136 ఇళ్ల నిర్మాణాలు 90 శాతం పైగా పూర్తయినట్లు తెలిపారు. రెండవ విడతలో తణుకు పట్టణంలో 912 ఇళ్ళు మంజూరు కాగా నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరగా అందజేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈ.ఈ బి.వెంకటరమణ, టిడ్కో ఈ.ఈ ఎం.ఎస్ స్వామి నాయుడు, డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభాతవార్తకు విలేకరులు కావలెను


తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు.

ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను.

అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577



## ఎరువులు విత్తనాల షాపుపై ఆకస్మిక తనిఖీలు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ కమిషనర్, గుంటూరు వారి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం మండల వ్యవసాయ శాఖ అధికారి కేవీఎన్.పోశారావు, కే.ఆర్.పురం వ్యవసాయ సహాయ సంచాలకులు పీజీ.బుజ్జిబాబుఏ, రాష్ట్ర విజిలెన్స్ తనిఖీ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, నాగరాజు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్వర్ణాంధ్ర రైతు సేవా కేంద్రం షాపులో అనుమతులు లేని సూక్ష్మ పోషకాల ప్యాకెట్లు 137 కిలోలు విలువ రూ.51,022లు నిల్వలను కనుగొని వాటిని 6(ఏ) కింద సీజ్ చేశారు. సూర్యసీడ్స్ విత్తన షాపులో తనిఖీ చేయగా ధృవీకరణ పత్రం లేని బెండ విత్తనాలు 234 ప్యాకెట్లు విలువ రూ.3,58,020ల నిల్వలను కనుగొని వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. దీనిలో భాగంగా మండలంలోని నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగు మందులు, ఎరువుల విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని రాష్ట్ర స్థాయి విజిలెన్స్ తనిఖీ అధికారులు వర్తకులను హెచ్చరించారు.

## తప్పటడుగులు వేయని నాయకుడు కొల్లు


**దశాబ్దాలుగా దేశం కార్యదర్శి - కొత్తపల్లికి అత్యంత ముఖ్యుడు కొల్లు బాబురావు ఇక లేరు**



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దశాబ్దాలుగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మత్స్యకార నాయకుడు కొల్లు బాబురావు శుక్రవారం కన్నుమూశారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు సైకిల్ ఎక్కిన బాబురావు ఏనాడు పార్టీని విస్మరించలేదు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కు అత్యంత నమ్మకస్తుడు వీరాభిమాని బాబురావు. ఏనాడూ హెచ్చులకు పోకుండా ఎలాంటి రాజకీయ అవినీతి మకిలిని అంటించుకోకుండా నమ్మిన సైకిల్ని చివరి వరకు నడిపిన క్రమశిక్షణ గల కార్యకర్త బాబురావు. ఆయన మృతి పట్ల పలువురు తెలుగుదేశం నాయకులు మత్స్య కార్మిక నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. నరసాపురం నియోజవర్గంలో దాదాపు పది పదిహేను సంవత్సరాలు బాబురావు టిడిపికి కీలక పదవులు పోషించారు. సుబ్బారాయుడు వెన్నంటే ఉన్నారు. ఎన్టీఆర్ వీరాభిమాని బాబురావు. అందరి పట్ల గౌరవంగా ఉంటూ బాబు బాబు అంటూ మాట్లాడేవారు. నిరాడంబరతకు మారుపేరుగా కనబడేవారు.

## సచివాలయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదప్రజలకు ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు సచివాలయ సిబ్బంది చింతలపూడి నియోజకవర్గంలో వందకు వంద శాతం పెన్షన్ పంపిణీ అర్హులకు అందించారు. నియోజపకవర్గంలో సచివాలయాల సిబ్బంది ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆదేశాలను కూడా తక్షణంగా భావించి నూటికి నూరు శాతం పెన్షన్ పంపిణీ చేశారు. పంపిణీ చేసిన అధికారులకు చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ శుక్రవారం వారితో బ్రేక్ ఫాస్ట్ చేయించారు. సచివాలయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి వారికి పుస్తకాలు పంపిణీ చేశారు. ఎన్డీయే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ కోరారు.



## కొత్తదనం సంతరించుకున్న టిడ్కో నివాస కాలనీ

### - మంత్రి రామానాయుడు ప్రత్యేక దృష్టి.

ప్రభాతవార్త....పాలకొల్లు నరసాపురం: పాలకొల్లులో టిడ్కో గృహాల నివాస కాలనీ ప్రాంతం కొత్త కొత్తదనం సంతరించుకుంటుంది. నిన్నటి వరకు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, మురుగు గుంటలు, దుర్వాసన, అంధకారం వంటి పరిస్థితుల్లో కనిపించే కాలనీ నేడు కొత్త రూపు సంతరించుకునే దిశగా అడుగులు వేస్తుంది. సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయి.అందుకు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక దృష్టి సాధించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో కాలనీ ను నిర్లక్ష్యం చేయడంతో కనీస మౌలిక అవసరాలు తీరకపోవడంతో పాటు అనేక సమస్యలు తిష్ట వేసాయి . దీంతో కాలనీవాసులు నిత్యం అవస్థల అనుభవిస్తున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నిమ్మల రామానాయుడు ఈ కాలనీలో సమస్యలు పరిష్కరించేలా తొలి ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగా ఆయన కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. అక్కడ ప్రజలతో మమేకమవుతూ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా ఆదేశాలు ఇచ్చారు. దీంతో దశలవారీగా సమస్యలు తీరుతున్నాయి. కాలనీ వాసులకు తాగునీటి సమస్య ఎదురుగా కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలంటూ పురపాలక ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మంచినీటి ట్యాంకర్ల ద్వారా కూడా తాగునీటి సరఫరా చేస్తున్నారు. మురుగు డ్రైన్లను బాగు చేశారు. మురుగునీరు ఖాళీ స్థలాల్లో నిల్వ లేకుండా పారిశుధ్య కార్మికుల పనులు చేశారు. పిచ్చి మొక్కలు చెత్తాచెదారం తొలగించారు. దీంతో ఆయా ప్రాంతాలు పరిశుభ్రంగా మారాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు వెలిగేలా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. కాలనీవాసులు రేషన్ వాహనం వచ్చే సమయంలో ఇబ్బంది పడకుండా ప్రత్యేక రేషన్ దుకాణం ప్రారంభించబడింది. ఇలా ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారం అవుతుండడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి రామానాయుడుకు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు.





## అనారోగ్య బాధితుడికి రూ.10,000 ఆర్థిక సాయం

పోడూరు, జులై 5, ప్రభాత వార్త : పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన సాయి దుర్గా శ్రీనివాసరావు 17 ఇతనికి నరాల బలహీనత వలన రక్తం లేక తరచుగా ఫీట్స్ వ్యాధి వచ్చి చాలా బాధపడుతున్నాడు ఇతనికి వైద్యం చేయించుకోవడానికి కూడా ఆర్థిక స్తోమత లేదు చాలా చిన్న కుటుంబం ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు గారికి తెలియజేయగా వెంటనే వారు స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చెక్కుగా పంపించినారు ఆ చెక్కును ఈరోజు వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పి బుద్ధరాజు జిన్నూరు గ్రామంలో గల పి బాపిరాజు భవనమునందు జరుగుతున్న టైలరింగ్ యూనిట్ సభ్యుల సమక్షంలో చెక్కును అందజేయడం జరిగినది ఈ సహాయానికి శ్రీనివాస్ తల్లితండ్రులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మంతెన వెంకటరామరాజు గారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ బి అరుణ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను కలిసిన నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : జిల్లా కలెక్టరు సి.నాగరాణిని మర్యాద పూర్వకంగా కలసిన నరసాపురం నియోజక వర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. శుక్రవారం జిల్లా కలెక్టరేటు ఛాంబరులో జిల్లా కలెక్టరు సి.నాగరాణిని నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంలో నరసాపురం నియోజకవర్గంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టరుతో శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చర్చించారు.

## తల్లాడ -దేవరపల్లి రహదారిపై రోడ్డు ప్రమాదం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** తల్లాడ - దేవరపల్లి జాతీయ రహదారి బైపాస్‌లో గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒక లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరో లారీ డ్రైవర్ సురక్షితంగా ఉన్నాడని సమాచారం. భారీ వర్షం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి...

### తమ ప్రాణాలేకాకుండా కుటుంబ సంక్షేమాన్ని గుర్తించుకోవాలి.

ఏలూరు సిటీ ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించడం ద్విచక్రవాహన దారులకు క్షేమమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోవున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనంలో ట్రాఫిక్, ట్రాన్స్ ఫోర్ట్ అధికారులైన ట్రాఫిక్ సిఐ కె. శ్రీనివాసరావు, ఆర్టిఓ కె. శ్రీహరి లతో కలిసి హైకోర్టు ఆదేశాలను అనుసరించి ద్విచక్ర వాహనదారుల భద్రతకు సంబంధించి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3703 మంది రోడ్డు ప్రమాదాలకు గురై మరణించినవారిలో 3042 మంది హెల్మెట్ ధరించకపోవడం కారణమని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్ ను ధరించి ప్రయాణం చెయ్యాలని తెలిపారు. మరి ముఖ్యంగా యువత ద్విచక్రవాహనం అతివేగంగా నడపడం, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదం జరిగి మరణించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ యజమాని, యువత, మరి ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆకుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని . అతివేగం ప్రాణానికి ముప్పుని తెలుసుకుని వాహన నడపాలన్నారు. రోడ్డు భద్రత నియమాలకు, ప్రమాదాలకు సంబంధించి విరివిగా ప్రచారం కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, సంబంధిత ట్రాన్స్ పోర్టు, పోలీస్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేసి హెల్మెట్ లేనివారిపై కేసులు నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. రూల్ 167 ప్రకారం రోడ్డు భద్రతకు సంబందించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమేరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమేరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమేరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు.




కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు వాహనాన్ని నడిపేటప్పుడు తన ప్రాణాన్నే కాకుండా తన కుటుంబ సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని వాహనాన్ని నడపాలని దీనికి సంబంధించిన భద్రత మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారణలో భాగంగా తనిఖీలు ముమ్మరం చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆర్ టిఓ కె. శ్రీహరి మాట్లాడుతూ వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగివుండాలని, హెల్మెట్ ధరించివుండాలని, అతివేగాన్ని నియంత్రించుకోవాలని, వీటిని దిక్కరించి వాహన దారుడు ప్రయాణంచేస్తే కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నేడు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జాంగారెడ్డిగూడెం ప్రాంతీయ పశువైద్యశాలలో ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం శనివారం నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర& పీఎన్.వీ.శేఖర్ దొర తెలిపారు. ఉచితంగా రేబిస్ వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. అనంతరం జూనోసిస్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణ, పరిసర గ్రామ ప్రజలు వారి పశువులకు పెంపుడు జంతువులకు, ముఖ్యంగా కుక్కల యజమానులు వారి కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డాక్టర్ శేఖర్ దొర సూచించారు.

## మంచినీరు వృధాగా పోకుండా చూడండి


### - ఎప్పటికప్పుడు లీకేజీలు అరికట్టాల కేపి పాలెం నార్త్ కుళాయి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త... నరసాపురం రూరల్ : కేపి పాలెం నార్త్ గ్రామంలో గల రక్షిత మంచినీటి సరఫరా విభాగాన్ని, మరియు మంచినీటి చెరువును, నర్సాపురం నియోజకవర్గం శాససభ్యులు బొమ్మిడి నాయకర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమయానికి త్రాగునీరు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే నాయకర్ దృష్టికి తీసుకురాగా, అధికారులను వివరణ కోరి, పలు విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందిచడమే ప్రభుత్వం లక్ష్యమని, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, త్రాగునీరు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా పైపు లైన్లు లీకేజీలు ఉంటే వెంటనే వాటికి మరమ్మత్తులు చేయాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరా విభాగంలో ఫిల్టర్ బెడ్లు, మరియు ఇతర పరికారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ అధికారులు,జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, సచివాలయం సిబ్బంది మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## విజయకనకదుర్గ అమ్మవా -అన్న సమారాధన



నిడమర్రు (ప్రభాతవార్త) : నిడమర్రుపెద్ద తూర్పు గూడెం మంచినీటి చెరువుగట్టున్న విజయ దుర్గ అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమం ప్రతి నెల మొదటి శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం భక్తుల సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు అంబల్ల గోపాలకృష్ణ తెలియజేశారు శుక్రవారం అన్న సమారాధన కమిటీ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు శుక్రవారం జరిగే అన్న సమారాధనకు భక్తులు సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు భక్తులు అమ్మవారిని కోరుకున్న కోర్కెలు నెరవేరినచో అమ్మవారి కన్నా సమారాధన ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తుల భోజనం ఏర్పాటు చేస్తాం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నూజివీడు పట్టణాభివృద్ధికి కృషి - మంత్రి పార్థసారథి

నూజివీడు పురపాలక సంఘం ఎక్స్ అఫిషియో సభ్యులుగా రాష్ట్ర గృహనిర్మాణ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు . ముందుగా మున్సిపల్ సిబ్బంది వేదమంత్రాలతో పూల మాలతో దుశ్శాలువతో మంత్రి నీ సత్కరించి స్వాగతం పలికారు . తదనంతరం మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకటరామిరెడ్డి మంత్రి తో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలో డ్రైనేజీలు , సిసి రోడ్లు, పారిశుద్ధ్యం, గ్రీన్ బెల్ట్ లు, నిరుపయోగంగా ఉన్న పార్కులు అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందజేస్తామన్నారు.



ఈ కార్యక్రమం లో పురపాలక సంఘం చైర్పర్సన్ రామిశెట్టి త్రివేణి, కౌన్సిలర్లు , తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమ నేత అల్లూరి కి ఘన నివాళి

నరసాపురం: ప్రభాతవార్త: కార్మిక ఉద్యమ నేత, సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ జీవితం ఆదర్శ నీయమని సిఐటియూ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం సిఐటియూ కార్యాలయంలో నిర్వహించిన 10 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తొలుత అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మిక సంఘాలు జిల్లాలో పెట్టడం, సమస్యలు తీసుకుని పనిచేయడంలో ఎక్కడా రాజీ పడేవారు కాదన్నారు. కార్మిక హక్కులు సాధించి అమలుకు కృషి చేశారన్నారు. కూలి రేట్లు ఒప్పందంచేసేటప్పుడు ఓపిక గా వ్యవహరించే వారని, పేదల సమస్యలు పరిష్కరించడానికి ఉద్యమాలు నిర్వహించే వారని ఆయన జీవితం ఆదర్శనీయం అన్నారు. ఆశయాలు సాధించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, అడ్డాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని ఎన్. హెచ్. ప్రాజెక్ట్ ల పై దృష్టి పెట్టాలి :కలెక్టర్ నాగరాణి



భీమవరం జూలై 5 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లాలో కొనసాగుతున్న ఎన్.హెచ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత అధికారులకు తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి నేషనల్ హైవేస్ అధికారులతో సమావేశమై ఎన్ హెచ్ 165, ఎన్ హెచ్ 216 ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ పామర్రు నుండి ఆకువీడు మీదుగా దిగమర్రు వరకు ఎన్ హెచ్ 165 నిర్మాణం 104 కిలోమీటర్లు కొనసాగుతుందన్నారు. పామర్రు నుండి ఆకివీడు వరకు 64 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఆకివీడు నుండి భీమవరం మీదగా దిగమర్రు చేరుకునే 40 కిలోమీటర్ల రహదారిలో 17 కిలోమీటర్ల పరిధిలో పనులు చేపట్టాల్సిఉందన్నారు. ఇందు కొరకు భీమవరం బైపాస్ ప్రాంతంలోని ఆరు కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ పనులను వేగవంతం చేయాలని భీమవరం ఆర్డీవో కు జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే కత్తిపూడి నుండి ఒంగోలు ఎన్ హెచ్-216 నరసాపురం దిగమర్రు మీదగా లోసరి కలుపుతూ వెళ్లే మార్గం మధ్యలో మొగల్తూరు మండలం కాళీపట్నం వద్ద నేషనల్ హైవే ప్రాంతంలో సీపేజ్ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ఎన్ హెచ్ అధికారి వివరణ ఇస్తూ స్థానిక నివాస ప్రాంతాల నుండి సీపేజ్ వస్తున్నట్లు గమనించడం జరిగిందని తెలిపారు. స్థానిక గ్రామ ప్రజలతో గ్రామ సభను ఏర్పాటు చేసి పరిస్థితి వివరించి తదుపరి చర్యలను తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఎన్ హెచ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, విజయవాడ నుండి ఆర్ అండ్ బి ఎస్.ఇ సత్యనారాయణ ఆర్ అండ్ బి ఎస్.హెచ్ ఇఇ సంజీవ రాయుడు, కాకినాడ నుండి ఎన్ హెచ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఇఇ ఎల్.ఎస్.సుబ్రహ్మణ్యం, మోర్త్ సహాయం ఇంజనీర్లు ఎన్ వెంకటరత్నం, కె.పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం డబ్బులు కక్కిస్తాం : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

వేలేరుపాడు, జులై 5ప్రభాత వార్త : భూములను కౌలుకు తీసుకున్న ఓ గిరిజనేతరుడు అక్రమంగా పట్టాలు చేయించుకోవడమే కాకుండా భూసేకరణ పరిహారం కూడా కాజేశాడని కుక్కునూరు మండల పరిధిలోని వంజంవారిగుంపు గిరిజన గ్రామానికి చెందిన బాధితులు తెల్లం సాయి, తెల్లం సూరిబాబు లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. మా భూములకు రావలసిన పరిహారాన్ని సదరు వ్యక్తి కాజేశాడని తెలిసినప్పటినుండి సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నామని, ఫిర్యాదులు అందుకున్న ఉన్నతాధికారులు ఎంక్వయిరీ నిమిత్తం అధికారులను పంపగా, పరిహారం పరిహారం కాజేసిన వ్యక్తికి ధన బలం,రాజకీయ పలుకుబడి ఉండడంతో ఎంక్వయిరీ నిమిత్తం వచ్చిన అధికారులను మేనేజ్ చేస్తూ ఉండడంతో అట్టి అధికారులు ఎంక్వయిరీ చేసి తప్పుడు రిపోర్టులను ఉన్నతాధికారులకు పంపిస్తున్నారని, సదరు వ్యక్తి వ్యవస్థలను మేనేజ్ చేయడంలో దిట్టా అని ఎమ్మెల్యే దృష్టికి బాధితులు తీసుకెళ్లగా, అక్రమార్కులకు కొమ్ము కాయడం, వారిని కాపాడడం అనేది గత ప్రభుత్వంలో జరిగి ఉ



ండొచ్చు కానీ ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్క బాధితుడికి న్యాయం జరిగేలా చూసుకునే బాధ్యత ప్రజా ప్రతినిధుల మైన మాపై ఉందని దీనిపై పూర్తి విచారణ జరిపించి అక్రమంగా గిరిజనుల భూములకు రావలసిన భూ పరిహారాన్ని కాజేసిన నిందితుడి నుంచి పరిహారం సొమ్మును రికవరీ చేయించడంతోపాటు కేసులు కూడా నమోదు చేయిస్తామని ఎమ్మెల్యే బాధితులకు హామీనిచ్చారు.

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లాను కలిసిన టిడిపి నాయకులు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మంగళగిరి పార్టీ ఆఫీసులో శు క్రవారం ఉదయం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు దూండీ రాజేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి దుశాల్వాతో సత్కరించి ప్రసాదాలను మెమెంటో ను అందజేశారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూరాకుల బుజ్జి,యిమ్మడి రత్నాజీ గువ్వల మావుళ్ళరావు వున్నారు.



## ఆక్వా రైతుల సహకారంతో పెదలంక రోడ్డుకు మోక్షం

### - ఎమ్మెల్యే కామినేని ఆదేశాలతో ముందుకొచ్చిన దాతలు


కైకలూరు జూలై 5 (ప్రభాతవార్త) :కలిదిండి మండలం గురవాయపాలెం నుండి పెదలంక వరకు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆ ప్రాంతంలో ఉన్న ఆక్వా రైతులను మరమ్మత్తులు చేపట్టాలని కోరగా రైతులు వెంటనే ఆ రహదారి మరమ్మత్తులకు ఎంత ఖర్చైనా తాము బరిస్తామని ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి మరమ్మత్తులు చేపట్టాలని అడిగిన వెంటనే ఆక్వారైతులు స్పందించి సహాయం చేయడం అభినందనీయమని ప్రశంసించారు. గత వైసిపి ప్రభుత్వ పాలకులు ఇలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా ముందుకొచ్చిన దాతలను ఇబ్బందులకు గురి చేశారన్నారు.



పరిపాలించడం చేతకాక పోవడం వలన ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్ ఆర్ జి ఎస్. 17వ విడత సోషల్ ఆడిట ఎంపీడీవో. జి శివరామకృష్ణయ్య అధ్యక్షతన ఏలూరు జిల్లా పిడి ఏ రాము ప్రజా వేదిక జరిపారు మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను గ్రామాల వారీగా పనికి ఆహార పథకం వివరాలను అడిగి తెలుసుకున్నారు టి సతీష్ అని మండలంలో సమస్యలు మాకు తెలియజేయాలని రికార్డులను చూసుకోవాలని పనిలో కి రానటువంటి వాళ్లకి మస్టర్లు రాకుండా చూసుకోవాలని మండలంలో సమస్యలు లేకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి పిఓపిఆర్డి. సూర్యచంద్రరావు. ఆర్డబ్ల్యూఎస్. సుబ్రహ్మణ్యం ఉన్నారు



## ఇరగవరం లో మొక్కలు నాటే కార్యక్రమం.



అత్తిలి – జులై 5( ప్రభాత వార్త ):తల్లి పేరుతో ఒక మొక్క నాటాలంటూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఇరగవరం మండలం ఇరగవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. బిజెపి జిల్లాఅధ్యక్షులు నార్ని తాతాజీ ఆధ్వర్యంలో మొక్కలు నా టా రు. ప్రతి గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాని సంరక్షణ కార్యక్రమం కూడా చూసేలా ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ కన్వీనర్ అయినంపూడి శ్రీదేవి , మండల అధ్యక్షులు కా ట్నం పరిపూర్ణ , సెలబోయిన శ్రీను, ముప్పిడి సుబ్బయ్య ,కోడె భాస్కరరావు , కడలి విజయ్ బాబు , టిడిపి నాయకులు , జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష జరిపిన ఆరిమిల్లి .



అత్తిలి – జూల్కె 5( ప్రభాత వార్త):తణుకు నియోజకవర్గ నీటి పారుదల శాఖ కు సంబంధించిన కాలువలు , డ్రైనేజి అధికారులతో తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాసమావేశంలో ఖరీఫ్లో నీటి సరఫరా గురించి కాలువల్లో డ్రైనేజీల్లో పేరుకుపోయిన తూడు, గుర్రపు డెక్క త్వరితగతిన తీయాలని ఆదేశించారు. రాబోవు వరదలకు అనుగుణంగా కాలవగల గట్లు, డ్రైనేజీ గట్లు , వై డ్రైనేజి లు పరిశీలించి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ ఇన్ లెట్ తలుపులు మరమ్మత్తులు కూడా త్వరగా చేయించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో కాలువల డి ఈ దక్షిణామూర్తి, డ్రైనేజీ ఈ ఈ కిషోర్ డిఇఇ లు కె శ్రీనివాస్ , వరప్రసాద్ , ఏ ఈ లు అనిల్ ,బాలమురళి ,హరికృష్ణ, వివేక్, సత్యనారాయణ, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం – 530003

(Rule 8(1)) **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత (తుంపటి ఆనందరావు) యొక్క లీగల్ వారసులు: 1. శ్రీమతి తుంపటి విజయలక్ష్మి,** భర్త : తుంపటి ఆనందరావు (లేటు), **2. తుంపటి విద్య హాసుమ,** తండ్రి : తుంపటి ఆనందరావు (లేటు), **3. తుంపటి పరిమళ కృష్ణ,** తండ్రి : తుంపటి ఆనందరావు (లేటు), **వీరందరి చిరునామా:** 1-143, వాటర్ ట్యాంక్ దగ్గర, వెంకట కృష్ణాపురం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** ఝాన్సీ ప్యాలెస్, ఫ్లాట్ నెం.502, ఆదిత్య కాలేజ్ దగ్గర, సత్రంపాడు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534007 వారు **తేది.13-11-2023** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.25,24,934/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-11-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. సదరు డిమాండ్ నోటీసు చిరునామాదారు లేనందువలన బట్వాడా కాక తిరిగి వచ్చినది. కావున సెక్షన్ 13(2) ప్రకారం సదరు డిమాండ్ నోటీసు స్థానిక వార్తాపత్రికలలో **తేది.09.04.2024న** ప్రచురించబడినది.

ఋణగ్రహీత యొక్క చట్టరీత్యా వారసులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్,2002 నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.05-07-2024న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత యొక్క చట్టరీత్యా వారసులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.13-11-2023** నాటికి **రూ.25,24,934/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత యొక్క చట్టరీత్యా వారసులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత యొక్క చట్టరీత్యా వారసులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్ నెం.1 :** పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు సబ్ రిజిస్ట్రీ, పెదపాడు మండలం, వట్లూరు గ్రామ పంచాయితీ, వట్లూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.189 లోని 700.00 చ॥గ॥లు లేదా 585.27 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 30 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా స్థలం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.6461/2018, తేది.12.06.2018, ఏలూరు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ తుంపటి ఆనందరావు గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** రోడ్డు – 45.0 అ॥లు, **పడమర :** కొనుకొల్లు సుందరరామయ్య గారి స్థలం కొంతమేర మరియు పిల్లి గంగాజలం గారి స్థలం కొంతమేర – 45.0 అ॥లు, **ఉత్తరం:** పిల్లి గంగాజలం మరియు ఇతరుల స్థలం – 135.0 అ॥లు, **దక్షిణం :** చెన్నారెడ్డి కృష్ణారావు గారి స్థలం కొంతమేర మరియు ఇంటూరి కృష్ణ గారి స్థలం కొంతమేర – 145.0 అ॥లు.,

**ఐటమ్ నెం.2 :** పైన తెలిపిన ఐటమ్ నెం.1 పెద్యూలు ఆస్తిలో నిర్మించిన ఝాన్సీ ప్యాలెస్ అను పేరు గల అపార్ట్మెంట్ నాల్గవ అంతస్తు నందు 1100.00 చ॥అ॥ల విస్తీర్ణం (కామన్ ఏరియాతో కలిపి)తో, ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్స్, స్కూటర్ మరియు కార్ పార్కింగ్తో గల ఫ్లాట్ నెం.502. **హద్దులు : తూర్పు:** ఫ్లాట్ నెం.503, **పడమర :** ఫ్లాట్ నెం.501, **ఉత్తరం :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై.

తేది : 05-07-2024 — సం/- అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్

ప్రదేశం : ఏలూరు — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ఎమ్మెల్యే చొరవతో ఆసుపత్రి నీటి ప్లాంట్ కు మరమత్తులు.



అత్తిలి – జులై 5( ప్రభాత వార్త ):తణుకు ప్రభుత్వ ఆసుపత్రి లో గత టిడిపి ప్రభుత్వలో శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాక్రిష్ణ చొరవ తో ఎన్టీయార్ సుజల మంచినీటి పథకం లో భాగంగా మాజీ శాసన సభ్యులు స్వర్గీయ చిట్టూరి బాపినీడు జ్ఞాపకార్థం నరేంద్ర సుమారు 4 లక్షలు రూపాయలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన మూలన పడిందని టీడీపీ నాయకుడు మల్లిన రాధాకృష్ణ తెలిపారు. ప్రస్తుత శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆకస్మిక తనిఖీలో ఈ విషయం అధికారులు చెప్పడంతో ఆరిమిల్లి చొరవతో దాత చిట్టూరి నరేంద్ర తో మాట్లాడారు. దీనితో ప్లాంట్ రిపేరు చేయించడానికి చిట్టూరి నరేంద్ర అంగీకరించడంతో ఈ రోజు 70 వేలు రూపాయలు ఖర్చుచేసి మరమ్మతులు చేయించారని మల్లిన తెలిపారు. దీనివలన ఆసుపత్రి లో రోగులకు,ప్రజలకు ప్లాంట్ అందుబాటులో వచ్చింది. శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాక్రిష్ణ కి, చిట్టూరి నరేంద్ర కి రోగులు,ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి పార్థసారథి ఆదేశాల మేరకు తక్షణమే పనులు ప్రారంభించిన మున్సిపల్ సిబ్బంది

### డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది


నూజివీడు,జూలై 5 ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను యుద్ధప్రాతిపాదికన పురపాలక సంఘం సిబ్బంది బయటికి తీసిన సంఘటన జరిగింది. నూజివీడు మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా , గురువారం ప్రమాణం చేసిన అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు లేవనెత్తిన ముఖ్యమైన సమస్యల్లో ఒక్కటైన మురిగి నీటి కాలువ పూడికల సమస్యను విన్న రాష్ట్రగృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తక్షణమే డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో తక్షణమే స్పందించిన మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శుక్రవారం పట్టణం లోని కొన్ని వార్డులలో పూడికల తీసివేత పనులు చేపట్టడంతో స్థానిక ప్రజలు మంత్రివర్యులకు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలను



తెలిపారు. నగరంలో ఇకనుండి డ్రైనేజీ సమస్య తీరి దోమల బెడద లేకుండా పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణములో జీవిస్తామని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం.

ఆగిరిపల్లి జూలై 5 ప్రభాతవార్త.: ఆగిరిపల్లి సింగన్నగూడెం బస్టాప్ వద్దగల శ్రీ సర్వ కార్యసిద్ధి షిరిడి సాయిబాబా మందిర 17వ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఉదయం 6 గంటలకు కాకడ హారతి, బాబా వారికి విశేష ఫల అమృతాభిషేకం, విశేషాలంకరణ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ సుమారు 4000 మంది పాల్గొన్నారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సాయి నామ సప్తాహం ఉదయం తో ముగించారు. ఈ కార్యక్రమం సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్, భక్తులు సహాయ సహకారాలతో నిర్వహించబడినట్లు ఆలయ ప్రధాన సేవకులు దేవులపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ



కమిటీ సభ్యులు చిమట రాజేష్, కంభంపాటి శ్రీనివాసరావు, కానోళ్ల కోటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు గొల్లపల్లి లక్ష్మీనరసింహమూర్తి, మాదల శివ రాంప్రసాద్ పలువురు ఆలయ సేవకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాలినడకన ద్వారకాతిరుమల

### - బయలుదేరిన ఆరుగొలను పేట యువత

చాట్రాయి, జులై 5, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఆరుగొలను పేట గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు ద్వారకా తిరుమల కాలినడకన శుక్రవారం బయలుదేరారు. కూటమి ఘనవిజయం సాధించాలని ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నామని యువకులు తెలియజేశారు. ఆ వెంకటేశ్వర స్వామి దయవల్లే కూటమి ఘనవిజయం సాధించిందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. మొత్తం 11 మంది యువకులు ఆరుగొలను పేట నుండి బయలుదేరగా ఇజ్జి గాని నాగబాబు నాయకత్వం వహించారు.



## ఇంటర్నేషనల్ చెస్ రేటింగ్ సాధించిన జంగారెడ్డిగూడెం బాలుడు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన దివ్యాస్ మాస్టర్ చెస్ అకాడమీ ప్లేయర్ప్రగళ్ళపాటి రోహిత్ ఇటీవల భీమవరంలో జరిగిన ఇంటర్నేషనల్ క్లాసికల్ చెస్ రేటింగ్ ప్లేయర్ అయిన సందర్భంగా విజేత అయిన రోహిత్ను శుక్రవారం చెస్ అకాడమి కోచ్ ఎ.నరళ మాధవి అభినందించి, జ్ఞాపికతో సత్కరించారు. రోటరీ సభ్యులు ఎ.చంద్రశేఖర్, జె.ఉమా వెంకటేష్,



## శ్రీదేవీ ల్యాబ్ అధినేత ఈశ్వర్ కన్నుమూత

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన శ్రీదేవీ ల్యాబ్ అధినేత, గత నాలుగు దశాబ్దాలుగా లాబ్ నిర్వాహకులుగా ఆర్ఎం.పీగాను సేవలందించిన గూడూరు ఈశ్వర్ (65) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మండలంలోని లక్కవరానికి చెందిన ఈశ్వర్ స్థానికంగా శ్రీదేవి లాబ్ పేరుతో వేలాది మందికి వైద్య సేవలందించారు. పట్టణ ప్రముఖులుగా సేవాతత్పరుడిగా గుర్తింపుపొందారు. మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యుడిగా గతంలో రోటరీ క్లబ్ సభ్యుడిగా సేవలందించారు. పలువురు ప్రముఖులు శుక్రవారం వీరి కుమార్తె శ్రీలత, కుమారులు రాజేష్లను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఈశ్వర్ భౌతిక కాయానికి నివాళులర్పించి, సంతాపం ప్రకటించారు. తిరుమలాపురం సర్పంచ్ కనుపర్తి శ్రీనివాస్, వైసీపీ మండల నాయకులు గురజాల పార్థసారధి, జర్నలిస్టులు కేవీ.రమణారావు, కేవస్.శంకరరావు, సోషల్ వర్కర్ కేఎల్ఎన్.ధనకుమార్, ఆయన మిత్రులు వంకా నాగరాజు, చక్రధరరావు, పట్టణంలో వైద్య బృందం, పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించిన వారిలో ఉన్నారు.



## విద్యార్థులకు ఉచిత బస్ పాస్ పంపిణీ

### జనసేననాయకుడు కోలా.సీతయ్య నాయుడు ఆధ్వర్యంలో

ప్రభాత వార్త పెరవలి మండలం :పెరవలి మండలం కానూరు గ్రామంలో వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు కోలా సీతయ్య విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ అందచేసారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావన మధుపూర్ణ చందు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు రంగరెడ్డి ప్రసాదు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజేంద్ర మరియు కొమ్మిశెట్టి రామకృష్ణ బండారు నవీన్ నారాయణ బూరుగుపల్లి రాజు సాధనాల చిన్న ప్రసాద్ మరియు జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యక్షులు మరియు స్టాఫ్



## కుక్కల యజమానులు రాబిస్ వ్యాక్సినేషన్ వినియోగించుకోవాలి

కైకలూరు జూలై 5 (ప్రభాతవార్త) : నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కైకలూరు మండలంలోని పశువైద్య కేంద్రాలైన సీతనపల్లి, పల్లేవాడ, భుజబలపట్నం,మరియు కలిదిండి మండలంలో ఉన్న పశు వైద్య కేంద్రాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు యాంటీ రాబిస్ టీకాలు,కుక్కలకు ఉచితంగా వేయబడతాయని,పెంపుడు కుక్కల యజమానులు గమనించి ఈ ఉచిత యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ ను వినియోగించుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి ముస్తఫా ఖాన్ తెలిపారు. కైకలూరు మరియు కలిదిండి మండల కుక్కల యజమానులు ఉపయోగించుకోవాలని, ప్రాణాంతక వ్యాధి అయిన రేబిస్ ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు,తీసుకోవాలని యజమానులు పెంపుడు కుక్కలకు ఖచ్చితంగా,యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ చేయించాలని కైకలూరు పశువైద్య అధికారులు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి ముస్తఫా ఖాన్ తెలియజేశారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం సీతారాంపురం గ్రామంలో ప్రధాన రహదారి గణపవరం నుండి చేబ్రోలు వైపు వెళ్లే ప్రధాన రహదారిలో హైవే. 43.కే. వి స్తంభాన్ని ఢీకొన్న ఏపీ. 29. %%.0680 నెంబరు గల ఆర్టీసీ బస్సు భీమవరం నుండి జంగారెడ్డిగూడెం వైపుకు వెళు తుండగా నారాయణపురం నుండి గణపవరం వైపు వస్తున్న ఐసర్ వ్యాను తప్పించబోయి బస్సు స్తంభాన్ని ఢీ కొట్టడం జరిగినది అని స్థానికులు తెలియజేస్తున్నారు



## మేడేపల్లి నీటి సమస్య పై దుష్ప్రచారం నమ్మొద్దు- సర్పంచ్ ఖండన.



వేలేరుపాడు, జులై 5 ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం మేడేపల్లి గ్రామంలో మూడు నెలలు గా త్రాగు నీరు లేదనే తప్పుడు ప్రచార వార్తలు వినపడుతున్నాయి. ఈ విషయం పై సర్పంచ్ స్పందించారు. ఈ వార్తలు అవాస్తవమని మేడేపల్లి సర్పంచ్ రాంబాబు మరియూ గ్రామస్థులు అంటున్నారు. మేడేపల్లి గ్రామంలో గత రెండు రోజులు మాత్రమే నీరు రావట్లేదని, 3 నెలలు గా నీరు రాకపోవటం అబద్ధం అని ఎంఎల్ఏ కార్యక్రమం అనంతరం మరమ్మత్తు చేపించుదాం అనే లోపే దీనిని అనువుగా చేసుకుని కొంతమంది రాజకీయ నాయకులు తమ లబ్ది కోసం మాపై చెడు ప్రచారం కావాలనే చేస్తున్నారని ఈ విషయాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాను అని సర్పంచ్ రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ మరియూ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెనుగొండ భాష్యం పాఠశాలకు గోల్డెన్ స్కూల్ అవార్డు



పెనుమంట్ర, జూలై-05, ప్రభాతవార్త: పెనుగొండ భాష్యం పాఠశాలకు 2023-24 విద్యా సం.గాను గోల్డెన్ స్కూల్ అవార్డు లభించింది. ముంబైకి చెందిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ వారు దశలవారీగా నిర్వహించిన పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, ఫిబ్రవరి నెలలో జరిగిన ఫైనల్ టెస్ట్ లో తమ విద్యార్థులు జాతీయస్థాయిలో టాపర్లగా నిలిచారని ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు గారు తెలిపారు. స్టేట్ టాపర్లగా నిలిచి, గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు, మరియు నగదు పొందిన కొవ్వూరి కళ్యాణ్ శ్రీ సాయి ఆదిరెడ్డి 3వ తరగతి (గణితం), మండేలా వరుణ్ 7వ తరగతి (గణితం), ఇందుగుమల్లి లక్ష్మీ ప్రసన్న 8వ తరగతి (సైన్స్)లను, ఎక్సలెన్స్ మెడల్ అవార్డ్ పొందిన జనార్దన్ రిత్విక్ మైలే, కందుల వాగ్దేవి, రొచర్ల మనోజ్ సాయి కుమార్, కుసుమే అనన్య, బాగు సాయి వెంకటరామ్ సుశ్విత్, మారుమూడి శామ్యూల్ సత్యాష్ లను ప్రత్యేక అభినందనలతో అభినందించారు. వీరితోపాటు ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు పాల్గొన్నటువంటి విద్యార్థులలో 20 బంగారు పతకాలను, 20 రజత పతకాలను, 20 కాంస్య పతకాలను కైవసం చేసుకున్న విద్యార్థులను కూడా అభినందించారు. విద్యార్థుల అద్భుత విజయానికి కారణం చక్కని క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన, నైపుణ్యులు అయినా ఉపాధ్యాయుల పర్యవేక్షణ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహాయ సహకారాలే అన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల అధినేత శ్రీ భాష్యం రామకృష్ణ, భాష్యం జోనల్ ఇన్చార్జి ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణీ రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మూగజీవాలకు అందించే చేవల్లో లోపాలు ఉండకూడదు :కలెక్టర్ నాగరాణి



భీమవరం జూలై 5 ప్రభాతవార్త మూగజీవాలకు అందించే సేవలలో ఎట్టి పరిస్థితుల్లో లోపం ఉండరాదని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి పశుసంవర్ధక శాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖలో కొనసాగుతున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ మూగజీవాలకు ఉత్తమ సర్వీస్ ను అందించాలని, విధులను అంకితభావంతో నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పని వేళల్లో సిబ్బంది అందరూ కచ్చితంగా విధులకు హాజరు కావాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ సబ్జెక్టు నాకు ఎంతో ఇష్టమైనదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. లైవ్ స్టాక్ సెన్సెస్ ప్రకారం జిల్లాలో 2,23,676 ఆవులు, గేదెలు, 61,569 గొర్రెలు, 43,04,397 మేకలు, పందులు, బాతులు, నాటు కోళ్లు, బాయిలర్, ఫారం కోళ్ళు ఉన్నాయన్నారు. జిల్లాలో వెటర్నరీ ఇన్స్టిట్యూషన్స్ 318 ఉన్నాయని తెలిపారు. కాలానగుణంగా వ్యాప్తి చెందే వ్యాధులకు క్యాలెండర్ ప్రకారం వాక్సినేషన్ అందించాలని సూచించారు. 31 సెంటర్లలో టాయిలెట్స్ అవసరం ఉన్నాయని పశు సంవర్ధక శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలా హాస్పిటల్స్ మరమ్మత్తుల దశలో ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె మురళీకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్లు డా.జవహర్ హుస్సేన్, డా.యల్.కె.సుధాకర్, డా.జి.జేసు రత్నం, టెక్నికల్ ఆఫీసరు నోయల్, సహాయ సంచాలకులు, ఏరియా పశు వైద్యశాలలో వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించండి.

### సూపర్వైజర్ పి. మేరీ పిలుపు.

ఉండి. జులై 5 ప్రభాత వార్త.: చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తే చదువుతోపాటు ఆరోగ్య వికాసం కలుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ పి మేరీ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చెరుకువాడ అంగన్వాడి కేంద్రం నందు చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలనే కార్యక్రమానికి ఐసిడిసి సూపర్వైజర్ మేరీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలను అంగనవాడి కేంద్రాలకు పంపించడం ద్వారా శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, మేధా అభివృద్ధి, జరుగుతుందన్నారు. ఆట, పాటల ద్వారా, మాట, కథలు, సంభాషణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీంతో పిల్లలు ఆసక్తిని పెంచుకొని చక్కగా విద్యను నేర్చుకుంటారన్నారు. ప్రతి నెల అంగన్వాడీ కేంద్రాలకు వైద్యులు హాజరై పిల్లల ఆరోగ్య స్థితిగతులను తెలుపుతారన్నారు. పరిసరాలు పరిశుభ్రత, చేతులు పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డయేరియా, డెంగ్యూ, అతిసారా గురించి కాచి చల్లార్చిన నీరు త్రాగాలని పిలుపునిచ్చారు. పిల్లలు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు చిన్నారులను అంగనవాడికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.లు ఏ. అనూష, ఎం. ఎల్. హెచ్. పి. ఎస్తేరు, ఎం. ఎస్. హెచ్. ఏ. కే. సుజనా, తో పాటుగా అంగన్వాడి కార్యకర్తలు గడి కుసుమ, విజయ్, ఝాన్సీ, మేరీ, మరియా, పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు పూర్తి స్థాయి పరిహారం ఇవ్వాలి



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం, కౌలు రైతు సంఘం, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రెండ్రోజులు పాటు నిర్వాసిత గ్రామాలు , పునరావాస కాలనీలోలో రాష్ట్ర నాయకత్వ బృందం ఆధ్వర్యంలో పర్యటన నిర్వహించడం జరిగింది. కుకునూరు, చిరవల్లి, కొత్తూరు, దాచారం, వేలేరుపాడు, రేపాక గొమ్ము, జీలుగుమిల్లి, టేకూరు, కొరుటూరు, గాజుల గొంది, సిరివాక గ్రామాల్లో పర్యటించడం జరిగింది. ఈస ందర్భంగా శ/క్రవారం స్థానిక సుందరయ్య భవనంలో వ్యవసాయ, కార్మిక, రైతు సంఘాల నాయకులు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎ.రవి, వి.శివనాగరాణి మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు సంవత్సరాలుగా గడుస్తున్నా పూర్తి సా& థయి పరిహారం అందలేదని విమర్శించారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. త్వరలోనే తాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని, అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాలను వినియోగించుకోవాలి



**పోడూరు, జూలై 5, ప్రభాత వార్త : జులై 6న ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం పోడూరు మండలములోని జిన్నూరు, పండితవిల్లూరు, పోడూరు, పెనుమదం పశువైద్యశాల్లో పంపుడు కుక్కలకు ఉచితముగా "రేబిస్ వ్యాధి" నిరోధక టీకాలు వేస్తామని, ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని పోడూరు మండల పశువైద్య శాఖ అధికారి ఎస్. మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుక్కల నుంచి మనుషులకు, పశువులకు వ్యాధి సోకుతుందన్నారు రేబిస్ వ్యాధి కుక్క కాటు వలన సంక్రమించే అవకాశము ఉన్నందున కుక్కల యజమానులు తమ పెంపుడు కుక్కలకు సమీప పశువైద్యశాల నందు టీకాలు వేయించుకోవలసినదని ఆయన కోరారు.**

## చేబ్రోలు పోలీసు సిబ్బందికి రివార్డు



ఏలూరు సిటీ, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం కంసాలిగుంట గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసి, రూ.8.45లక్షలు స్వాధీనం చేసుకున్న కేసులో కోర్టు పోలీస్ సిబ్బందికి రూ.1.65లక్షలు రివార్డు ప్రకటించారు. ఈ మొత్తాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఎస్సై స్వామి, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## సీసీ రోడ్డు పనులు వేగవంతం



జీలుగుమిల్లి-ప్రభాతవార్త :మండల కేంద్రం జీలుగుమిల్లి పంచాయతీలోని చంద్రమ్మ కాలనీ ప్రధాన రహదారి సీసీ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. శుక్రవారం సీసీ రోడ్డు పనులను స్థానిక జనసేన నేత చిర్రి శ్రీను తో కలసి పంచాయతీ కార్యదర్శి అశోక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కస్తూరి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులైన రూ.35.00 లక్షల నిధులతో 535 మీ. పొడవు, 3.75 మీ.వెడల్పు తో సిసి రోడ్డు నిర్మాణం సాగుతుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు మొడియం వెంకట కృష్ణ, చిర్రి రత్నం, గుత్తేదారు దాసరి నాని బాబు పాల్గొన్నారు.

## జనార్ధనవరంలో ఇళ్ల స్థలాలు పై విచారణ జరిపించండి

### - తెదేపా మహిళ అధ్యక్షురాలు చంద్రకళ - మంత్రి సారధికి విన్నపం



చాట్రాయి, జూలై 5, ప్రభాతవార్త : చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయాలంటూ మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పార్థసారధికి విన్నవించారు. జనాత్రవరం గ్రామంలో నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా పట్టాలు పంపిణీ చేయగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదలకు ఇచ్చిన పట్టాలను రద్దుచేసి ఇల్లు ఉన్న వారికే పట్టాలు పంపిణీ చేశారని దీనిపై వెంటనే విచారణ జరిపించి అనర్హులకు పట్టాలను రద్దుచేసి అర్హులందరికీ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆమె కోరారు. ఎంతోమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తుంటే ఇల్లు కట్టుకున్న వారికే స్థలాలు ఇచ్చారని అందువల్ల ఖాళీగా ఉండిపోయాయని ఆమె విజ్ఞప్తి చేశారు. అర్హులకు ఇవ్వలేదని గతంలో తాము పోరాటం చేసినప్పటికీ నాటి పాలకులు అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. గతంలో ఇచ్చిన పట్టాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి పేదలకు న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరగా మంత్రి పార్థసారథి సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు చంద్రకళ వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వంగల సుబ్బారావు, కలకొండ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కైకరం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం- ప్రారంభించిన ఎమ్మెల్యే ధర్మరాజు.



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరుమండలం. కైకరం గ్రామములో పీఎంపీ ల అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు అర్జున్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కైకరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా విచ్చేసి శిభిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉంగుటూరు పచ్చమట్ల ధర్మరాజు అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు అర్జున్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉంగుటూరు మండలం కైకరం గ్రామ వనచర్ల కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ పత్సమట్ల ధర్మరాజు ముఖ్య అతిధిగా పాల్గొనారు ఈ సందర్భంగా ధర్మరాజు రిబ్బన్ కట్ చేసి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం శిభిరానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యాన్ని అందించాలని కొరారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగల వైద్య నిపుణుల చేత ఎముకలు, గైనకాలజీ, కళ్ళు వివిధ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారికీ పరీక్ష చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన,టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## బాబురావు మృతికి పలువురు సంతాపం



ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం పట్టణ 14వ వార్డు అంకాని వారి పాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లు బాబురావు ఈరోజు అనారోగ్య రిత్యా మరణించినారు. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరిహోరామరాజు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర%శీ% పట్టణం అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ నరసాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు నరసాపురం మండలం అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వర రావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అధికారి అనంతరామారావు బూత్ కన్వీనర్ వాటాల శేఖర్ కోలచన పద్మా బొర్రా చిన్నయమ్మ తిరుమాని హేమంత్ కోరడ పాపారావు షేక్ హుస్సేన్ నాగబాబు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : చినబాబు



పోడూరు, జూలై-05, ప్రభాతవార్త:మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చినబాబు పిలుపునిచ్చారు. ఇలపకుర్రులో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రత్నరాజు అధ్యక్షతన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చినబాబు, రత్నరాజు లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ మందా కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. మాదిగల ఐక్యతకు ఈ వేడుక నిదర్శనమన్నారు. ఎస్సీ . వర్గీకరణ లక్ష్యంగా మాదిగ సోదరులంతా కదలిరావాలన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ ఎన్డీయే కూటమికి మద్దతుగా నిలవడం, అధికారంలోకి రావడం శుభపరిణామన్నారు. కొందరు నాయకులు ఎన్నికల్లో కూటమికి వ్యతిరేకంగా పనిచేసినవారు ఉండికి చెందిన కడలి నరేష్ నరసాపురానికి చెందిన ఎం.చిట్టిబాబు, బి ప్రభాకర్, భీమవరానికి చెందిన ఎం. రాజేష్లను తొలగిస్తూ ఎమ్మార్పీఎస్ చర్యలు తీసుకుందన్నారు. వారి స్థానంలో ఎమ్మార్పీఎస్ విధానాలకు కృషి చేసిన యువతకు పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. నరసాపురం నియోజకవర్గ గౌరవ అధ్యక్ష ఉపాధ్యక్ష సభ్యులుగా కొరమంచి అశోక్, కొరమంచి హరిబాబు, తెన్నేటి శేఖర్, పేరుపాలెం గ్రామాధ్యక్షుడిగా లక్కవరపు జక్కరయ్య, జిల్లా సహాయ కార్యదర్శిగా బాలం శ్రీను, పోడూరు మండల అధ్యక్షుడిగా రేచర్ల నరేంద్రబాబు నియమితులను చేస్తూ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షుడు శెట్టి జాన్సీ, సీనియర్ నాయకులు కాటూరి సువర్ణబాబు, ముసుకూడి ప్రవీణ్, ఉల్లంపర్తి ప్రభాకర్, సిద్దిల గాంధీ, ముసుకూడి సుదర్శనరావు, తన్నేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వేధింపుల నివారణ కమిటీ ఏర్పాటు



ఏలూరు సిటీ, ప్రభాతవార్త : పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కార్యాలయంలో మహిళా కమిటీ ఏర్పాటు చేశామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఏలూరు తన కార్యాలయంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై డీపీవో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు డీపీవో కార్యాలయంలో మహిళలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, న్యాయవాదితో ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు జరిపే వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. ఎన్జీవో ప్రతినిధి కృష్ణారావు, సీనియర్ సహాయకులు కిషోర్, సురేష్, సిబ్బంది సోములు, తాహేరా, చంద్ర, సత్య పులి తదితరులు పాల్గొన్నారు.


## ఒకే ప్రాంతంలో దుకాణ సముదాయం ఏర్పాటు చేయాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కార్పెంటర్లందరికీ ఒకే ప్రాంతంలో దుకాణాల సముదాయం ఏర్పాటు చేయాలని దుర్గా భవాని కార్పెంటరీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈర్ని సూరిబాబు కోరారు. ఈ మేరకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. తొలుత కూటమి ప్రభుత్వం గెలుపొందడంతో కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు శుభాకాంఓలుత ఎలిపారు. అనంతరం ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఎం.పీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యే రోషన్‌కుమార్ చిత్రపటాలకు కేక్ పెడుతూ వినూత్న రీతిగా సంబరాలు నిర్వహించారు. సంఘ గౌరవాధ్యక్షుడు పెసరగంటి త్రిమూర్తులు, తమరి సత్యనారాయణ, కోడూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కణితి బాలాజీ, కోశాధికారి యలమర్తి నాగవిశ్వనాథ్ ప్రకాష్, ఉపాధ్యక్షుడు కలవకంటి వీరవెంకటనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ రజిత వస్త్రానికి వెండి వితరణ


జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఇలవేల్పు శ్రీనూకాలమ్మ వారి రజిత వస్త్రానికి సాయిశ్రీరామ్ చరణ్,భానుప్రకాష్‌లు 15 తులాల వెండిని విరాళంగా అందజేశారని ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. అలాగే, పసుపులేటి వెంకటేశ్వరరావు - పద్మజ దంపతులు మరో ఐదు తులాల వెండి, వానపల్లి సూర్యనారాయణ - ధనలక్ష్మి దంపతులు ఐదు తులాల వెండి వెరసి 25 తులాల వెండిని సమర్పించారన్నారు. ఈ సందర్భంగా దాతలకు వేదాశీస్సులు అందజేశారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ మేనేజర్ చిటికిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో రక్తపింజరి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం లక్ష్మీ ఆసుపత్రి సమీపంలోని కురగంటి కళ్యాణ్ నివాసంలోని రెండవ ఫ్లోర్ మెట్ల పైకి ఎక్కుతున్న 3.5 అడుగులు, ఐదు కిలోల బరువున్న రక్తపింజరిని చూసి గృహ యజమాని భయభ్రాంతులకు గురయ్యాడు. ఈ విషయాన్ని స్నేక్ సేవియర్ సొసైటీకి సమాచారం అందించారు. సంస్థ అధ్యక్షుడు చదలవాడ క్రాంతి ఎవరికీ ఎటువంటి అపాయం జరగకుండా పామును సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టాడు. దీంతో గృహస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభుత్వం నిర్మించే ఇళ్ళు నాణ్యతతో వుండాలి :కలెక్టర్ నాగరాణి



భీమవరం జులై 5 ప్రభాతవార్త :ప్రభుత్వం నిర్మించే గృహములు నాణ్యతతో ఉండేలా గృహ నిర్మాణ శాఖా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు సి.నాగరాణి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 46వ హౌసింగ్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కేకును కట్ చేసి గృహ నిర్మాణ శాఖ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ అధికారులు సిబ్బంది ప్రభుత్వం పేదల కొరకు నిర్మించే గృహములు నాణ్యతతో ఉండేలా నిర్మించి, సమిష్టిగా పనిచేసి పశ్చిమగోదావరి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టరుకు జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఇన్చార్జి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈ.ఈ బి.వెంకట రమణ, వి.ఎన్.వేణుగోపాల్, డి.ఈలు ఎన్ వి ఎస్ గోపాల్ రాజు, ఆర్.త్రిమూర్తులు, పి.వెంకటేశ్వరరావు, పి.శివరామరాజు, కె కె డి టి వరప్రసాదు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డి.రామకృష్ణ, ఏ ఈ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు వ్యాక్సిన్.

అత్తిలి - జులై 5( ప్రభాత వార్త ): జూనోసిస్ దినోత్సవం సందర్భంగా అత్తిలి ప్రాంతీయ పశువైద్య శాలలో పెంపుడు జంతువులకు శనివారం వ్యాక్సిన్ వేస్తారని అత్తిలి లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు యాతం రాంబాబు తెలిపారు. అత్తిలి పరిసర గ్రామాల వారు తమ పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించి వ్యాధుల బా రిన పడకుండా రక్షణ పొందాలని కోరారు.


## కొత్త చట్టాలు రద్దు కోరుతూ న్యాయవాదుల నిరసన .

అత్తిలి - జులై 5( ప్రభాత వార్త ):ప్రభుత్వాన్ని విమర్శిస్తే కొత్త క్రిమినల్ చట్టాల ప్రకారము దేశం దేశద్రోహం గా క్రిమినల్ కేసును నమోదు చేయవచ్చని ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్త క్రిమినల్ చట్టాలను నిలుపుదల చేయాలని కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ మాట్లాడారు .కేంద్రలో ఉన్న బిజెపి ప్రభుత్వం కరోనా సమయములో ఎటువంటి చర్చ జరపకుండా పార్లమెంట్ లోని 140 మంది ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి క్రిమినల్ చట్టాలను ఆమోదింపజేసిందన్నారు . దీనివలన పౌర హక్కులకు, స్వేచ్ఛకు, వాక్ స్వతంత్రానికి భంగం కలిగించే కొత్త చట్టాలు ఇందులో ఉన్నవని వీటిని వెంటనే నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ వ్యక్తి అయినా 15 రోజులు రిమాండ్ కాలములో పోలీస్ కస్టడీకి గతంలో ఇచ్చే వారని ప్రస్తుత కొత్త చట్ట ప్రకారము 40 రోజుల నుండి 90 రోజులు వరకు పోలీస్ కస్టడీలో ఉండే అవకాశం ఉందన్నారు. ఇది వ్యక్తి హక్కుకు భంగ కరంగా ఉన్నదని మునిస్వామి అన్నారు. కొత్త చట్టాలపై ప్రజల్లోనూ న్యాయవాదులను ముందుగా చర్చించాలని, కేంద్ర ప్రభుత్వం చర్చించిన అనంతరం చట్టాలను మార్పు చేయాలని మునస్వామి అన్నారు. ఈ చట్టాలను వెంటనే నిలుపుదల చేయాల ని లేకుంటే న్యాయవాదులు ప్రజాక్షేత్రంలో ప్రజల సహకారంతో పోరాటాలు ఒకటే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు కౌరు వెంకటేశ్వర్లు న్యాయవాదులు బి .వి.వి. విక్టర్ బాబు, పి. ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డు మారమ్మత్తులు వెంటనే చేపట్టాలి :కలెక్టర్ నాగరాణి

భీమవరం జూలై 5 ప్రభాతవార్త :జిల్లాలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల ప్యాచ్ వర్క్ లను వెంటనే చేపట్టి, ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సి. నాగరాణి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలోని రహదారుల స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ రహదారులలో గుంతలను వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# చర్మ సంరక్షణ జాగ్రత్తలు !



చర్మ సంరక్షణ విషయంలో మనం ఓ రకంగా అదృష్టవంతులమే అని చెప్పు కోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓ సారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతో పాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్యనికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్ డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్ల తాగడం తప్పనిసరి.
- ఏ కాలమైనా సరే – బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.
- అదే విధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి–విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది.
- చర్మంలో తేమ స్థాయులు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి.
- రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది.



- మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. □

# పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దుతూ..

ఇంట్లో పాతబడిపోయిన ప్రతిదీ వృథాగానే పరిగణిస్తాంజ ఫర్నిచర్‌తో సహా! కొంతమంది వీటిని తక్కువ ధరకు అమ్మేసి కొత్తవి కొనుగోలు చేస్తే.. మరికొందరు పాతవి మాకెందుకులే అన్నట్లుగా బయటపడేస్తుంటారు. ఇలాంటి ఫర్నిచర్ పీసెస్ కొన్నిసార్లు రోడ్డు పక్కన కూడా దర్శనమిస్తుంటాయి. దీనివల్ల చెత్త పేరుకుపోవడంతో పాటు పర్యావరణానికీ నష్టం వాటిల్లుతుందని నగ్రహించిన ఓ అమెరికన్ మహిళ ఓ అద్భుతమైన ఆలోచన చేసింది. పాత ఫర్నిచర్‌ని సేకరించి.. వాటిని రీసైక్లింగ్ చేసి కొత్త హంగులద్దుతోంది. వీటిని విక్రయిస్తూ నెల తిరిగే సరికి లక్షలు సంపాదిస్తోంది. అటు వృథాను అరికడుతూనే ఇటు ఎకో–ఫ్రెండ్లీగా ఉండడం మంచి ఆలోచన అందరికీ నచ్చేస్తోంది. సోషల్ మీడియాలోనూ నెటిజన్ల ప్రశంసలందుకుంటోంది.

32 ఏళ్ల మోలీ హ్యారిన్ ప్రస్తుతం ఇద్దరు పిల్లలు తల్లి. అమెరికాలోని 'ఐవా' రాష్ట్రంలో నివసించేదామె. ఇల్లాలిగా, అమ్మగా తన బాధ్యతలు నిర్వర్తించేది. అయితే కొన్ని నెలల క్రితం ఆమె భర్తకు ఫ్లోరిడాలో ఉద్యోగం రావడంతో.. మోలీ కుటుంబం అక్కడికి మకాం మార్చింది. అక్కడ ఫెర్నాండినా బీచ్‌ను అనుకొని ఉన్న ఓ ఇంటిని కొనుగోలు చేసింది. ప్రస్తుతం మోలీ కుటుంబం ఈ ఇంట్లోనే నివసిస్తోంది.

**ఆ ఆలోచనతోనే!......** అయితే మోలీకి ఏదైనా కొత్తగా చేయాలన్న ఆసక్తి ఎక్కువ. కానీ ఇన్నేళ్లూ పిల్లల బాధ్యతల్లోనే నిమగ్నమైన ఆమె.. వారికి స్కూలుకెళ్లే వయసు రావడంతో తన అభిరుచిపై దృష్టి పెట్టాలనుకుంది. అంతేకాదు.. తాను చేసే పని వృథాను అరికట్టేలా, పర్యావరణహితంగా ఉండాలనుకుందామె. ఇదే తనతో ఫర్నిచర్ రీసైక్లింగ్ వ్యాపారం ప్రారంభించేలా చేసిందంటోంది మోలీ. ఫ్లోరిడాకొచ్చాకా.. నేను గుర్తించిన అంశాల్లో ఫర్నిచర్ వృథా ఒకటి. చాలామంది తమ ఇంట్లో పాతబడిపోయిన ఫర్నిచర్‌ను వీధుల్లో పడేయడం చూశా. వాటిలో విరిగిపోయిన బుక్‌షెల్ఫ, డ్రస్సింగ్ టేబుల్..వంటి పెద్ద వస్తువులు కూడా ఉన్నాయి. కొంతమంది చిన్న డ్యామేజ్ ఉన్నా వాటిని పక్కన పడేసేవారు. దీనివల్ల వృథా పెరిగిపోవడంతోపాటు పర్యావరణానికీ నష్టం వాటిల్లుతుందన్న విషయం నాకు అర్థమైంది. అందుకే వీటిని రీసైక్లింగ్ చేసి.. కొన్ని మరమ్మతులు చేసికొత్తవాటిలా మార్చాలన్న నిర్ణయానికొచ్చా. అయితే నా పిల్లల పసి వయసులో ఉన్నప్పుడు.. ఖాళీ సమయాల్లో పిల్లలకు సంబంధించిన కొన్ని అలంకరణ వస్తువుల్ని ఇలాగే కొత్త వాటిలా మార్చి విక్రయించేదాన్ని. ఆ ఆలోచనతోనే పెద్ద పెద్ద ఫర్నిచర్ పిపస్‌కూ హంగులద్దాలన్న ఆలోచన వచ్చింది. సోషల్ మీడియా వేదికగా ఈ వ్యాపారం ప్రారంభించింది.



**సొంతంగా నేర్చుకున్నా......** ఏ పని మొదలుపెట్టినా అందులో నైపుణ్యాలు గడిస్తేనే రాణించగలం. కానీ ఫర్నిచర్‌ను కొత్తవాటిలా మార్చే విషయంలో ఎలాంటి నైపుణ్యాలు, మెలకువలు తెలియకపోయినా.. తనదైన సృజనాత్మకతతో వాటికి హంగులద్దుతోంది మోలీ. 'పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దాలన్న ఆలోచన వచ్చిందే తడవు. దీనిపై చిన్న పాటి అధ్యయనం చేశా. యూట్యూబ్‌లో వీటికి సంబంధించిన కొన్ని ట్యుటోరియల్ వీడియోలు చూసి.. రీవ్యాంప్‌కు సంబంధించిన ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. 200 డాలర్లు (సుమారు రూ.16 వేలు) ఖర్చు చేసి శాండర్, స్ప్రేయర్, డ్రిల్ మెషీన్.. వంటివి కొనుగోలు చేశా. వీటి సహాయంతో డ్యామేజ్ అయిన ఫర్నిచర్ ఉత్పత్తుల్ని రిపేర్ చేస్తూనే.. పాత వాటికి కొత్త హంగులద్దుతున్నా.. వీటికి ఆధునికత తీసుకొచ్చేందుకు సొంత సక్రియేటివిటీతో పలు యాక్సెసరీస్‌నీ జోడిస్తున్నా. ఇలా నేను సేకరించిన పాత ఫర్నిచర్ వస్తువుల్లో సెకండ్ హ్యాండ్ ధరకు కొన్నవి కొన్నైతే.. రోడ్డు పక్కన పడేసినవి మరికొన్ని! వీటికి అవసరమైన మరమ్మతుల్ని బట్టి.. ఒక్కో ఫర్నిచర్ పీస్‌కు కొత్తదనం తీసుకురావడానికి కనీసం ఒక రోజు నుంచి గరిష్టంగా వారం రోజుల సమయం పడుతుంది.

మొదట్లో ఆర్థికంగా పలు సవాళ్లు ఎదురైనా.. ఆ తర్వాత నిలదొక్కుకోగలిగాను. ప్రస్తుతం నా వ్యాపారం నాకు సంతృప్తినిస్తోంది. కుటుంబానికి అదనపు ఆదాయంగానూ ఉపయోగపడుతోంది. ఇక మరోవైపు నా పిల్లలకూ తగిన సమయం కేటాయించగలుగుతున్నా. అంటోన్న మోలీ.. తాను రీవ్యాంప్ చేసిన ఫర్నిచర్‌ను తన వెబ్‌సైట్ వేదికగా, సోషల్ మీడియాలో విక్రయిస్తూ నెల తిరిగే సరికి రూ. లక్షన్నర వరకు సంపాదిస్తోందట!

**ఏదీ అసాధ్యం కాదు !.....** పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దతూ లక్షలు సంపాదిస్తోన్న మోలీ.. ఈ వ్యాపారం అంత కష్టమైంది కాదని, అలాగని సులభమూ కాదంటోంది. కొన్ని పనులు సులభంగా పూర్తవ్వచ్చు. మరికొన్ని కఠినంగా ఉండచ్చు. కానీ అసాధ్యమైతే కాదు. ఫర్నిచర్ రీసైక్లింగ్ కూడా అంతే! కొన్ని పీసెస్‌కు కొత్త హంగులద్దడం సులభంగా పూర్తవుతుంది. మరికొన్ని కష్టంగా అనిపిస్తాయి. భవిష్యత్తులో ఇలాంటి పాత ఫర్నిచర్‌కే ఆధునిక హంగులద్దుతూ మరింత కొత్తగా మార్కెట్లోకి తీసుకురావాలనుకుంటున్నా. అలాగే ప్రస్తుతం మేము ఉంటోన్న ఇంట్లోనూ కొన్ని మార్పులు చేర్పులు చేయాలి. వాటి పైన నా దృష్టి సారిస్తా. అంటోంది మోలీ. ఇలా ఆమె రీసైక్లింగ్ చేసిన ఫర్నిచర్ వస్తువులు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తన సృజనాత్మకతను చూసి చాలామంది నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తద్వారా అమెరికా వ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగానూ మోలీ గుర్తింపు సంపాదించుకుంది.

**ఆన్‌లైన్‌లో పాఠాలు..** పాత ఫర్నిచర్‌ను కొత్త వాటిలా మార్చే క్రమంలో తాను తీసిన వీడియోల్ని సోషల్ మీడియా, యూట్యూబ్‌లలో పోస్ట్ చేస్తూ.. నెటిజన్లనూ ఈ దిశగా ప్రోత్సహిస్తోందామె. అంతేకాదు. ఫర్నిచర్ రీసైక్లింగ్, ఇంటి అలంకరణ.. తదితర అంశాలో చిట్కాల్నీ అందిస్తోంది మోలీ. ఇలా ఆమె వద్ద మెలకువలు నేర్చుకున్న కొందరు మహిళలు. తమ ఇంట్లోని పాత ఫర్నిచర్‌ని తామే స్వయంగా కొత్తవాటిలా మార్చుకోవడం మొదలుపెట్టారు. మరికొందరు ఇలాంటి వ్యాపారం కూడా ప్రారంభించారు. ఇలా పరోక్షంగా తోటి మహిళల్లో వ్యాపార మెలకువలూ నేర్పుతోన్న మోలీ.. గతంలో తన భర్త ప్రారంభించిన ఇంటి పునర్నిర్మాణానికి సంబంధించిన వ్యాపారంలోనూ తన వంతుగా సహాయం చేసింది. □

# శారీనే స్టైయిల్ మారింది !

ఇదీ శారీనే కొంచెం స్టయిల్ మారిందంతే . సౌకర్యంగా ఉండే ఫ్యాషనబుల్ డ్రెస్సుల కోసం నవతరం ఎప్పుడూ వెతుకుతుంటుంది. అలాగని సంప్రదాయాన్ని వదిలిపెట్టదు. ఈ విషయాలపై స్పష్టత ఉన్న డిజైనర్లు చీరను ఎన్ని హంగులుగా తీర్చిదిద్దుతున్నారో చూడాల్సిందే! డ్రెస్‌ను పోలి ఉండేలా.. శారీ అనిపించేలా ఇండోవెస్ట్రన్ లుక్‌తో ఆకట్టుకునేలా యంగ్‌స్టర్స్ ఆలోచనలకు తగినట్టుగా డిజైన్ చేస్తున్నారు. అన్ని రకాల ఫ్యాబ్రిక్.. కాటన్, సిల్క్, చందేరీ.. ఏ ఫ్యాషన్ శారీ అయినా ఈ డిజైన్‌కు వాడచ్చు. పల్లూను కుర్తా స్టైల్ ధరించి, నడుము భాగంలో బెల్ట్‌సెట్ చేస్తే మరో శారీ స్టైల్ మీ సొంతం అవుతుంది.









# అనుకోని ఆవిష్కరణ



పుల్ల ఐస్‌ని ఎంతో ఇష్టంగా తింటాం కదూ! ఇంతకీ దాన్నెవరు కనిపెట్టారో తెలుసా.. 1905లో పదొకొండేళ్ల ఫ్రాంక్ ఎపర్సన్ ఓ సోడాలో పంచదార వేసి కలిపేందుకు పల్చటి ఉడెన్ స్పూన్ పెట్టాడు. ఆటలో పడి దాని సంగతి మర్చిపోయాడు. అక్కడి మంచి వాతావరణానికి అది కాస్తా గడ్డకట్టేసింది. దాన్ని తీయబోతే..కప్పులోంచి చెంచాతో సహా వచ్చేసరికి ఫ్రాంక్ ఆశ్చర్యపోయాడు, ఆనందించాడు. అలా అనుకోకుండా పుల్ల ఐస్ ఆవిష్కరణ జరిగింది. ఫ్రాంక్ దానికి 'ఎప్సికిల్' అని పేరు పెట్టారు. తనకెంతో నచ్చడంతో.. రోజూ ఐస్ పాప్‌లు చేసి బీచ్‌లో అమ్మేవాడు. ఎందరికో నచ్చడంతో దానికి డిమాండ్ పెరిగింది. ఎప్సికిల్‌కు పేటెంట్ తీసుకుని వ్యాపారం చేసి, విజయం సాధించాడు. □

## ఆరోగ్య భాగ్యం

# ఆకలి



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

ఆకలి మనుష్యుల జీవధర్మం. ఆకలి అంటే ఏదైనా తినాలి అనిపించే భావన. ఆకలి అనేది మనిషి ఆరోగ్యానికి ఒక సంకేతం. ఆకలి మరియు కడుపు నిండినట్లు సంతృప్తిని, తిన్న ఆహారం యొక్క శక్తి వినియోగాన్ని ఆహారం తీసుకోవడాన్ని మెదడులోని హైపోథాలమస్ గ్రంథితోపాటు జీర్ణకోశంలోని ఎంజైమ్స్, హార్మోన్స్ కాలేయంలోని సైకోజిన్‌స్థాయి, సెన్సరీ నర్వ్ రిసెప్టార్స్‌తో సమన్వయనంగా పనిచేస్తాయి. ఇదంతా ఒక మెకానిజమ్ లాంటిది ఇది వయస్సు,ఎత్తుకి తగ్గట్లు ఆకలి ఉండి, ఆహారం తీసుకోవడం, శరీర బరువు పెరగడం అంతా ఒక నిర్దిష్ట ప్రాణాళిక ప్రకారం జరుగుతుంది. హైపోథాలయస్‌లో రెండు ప్రక్కలా ఫీడింగ్ సెంటర్ ఆక్టివ్‌గా ఉండి ఆకలిని కల్గిస్తాయి. దీని పై మధ్య భాగంలో కడుపునిండినట్లుండే సంతృప్తి సెంటర్ ఉండి ఫీడింగ్ సెంటర్‌పై ప్రభావం చూపి కంట్రోల్ చేస్తుంది. కణాల్లో గ్లూకోజ్ చేరగానే సంతృప్తి చెందుతుంది. లివర్‌లోని హెపాటిక్ గ్లూకో రెసెప్టర్ న్యూరాన్స్ రక్తంలో గ్లూకోజ్‌ని నియంత్రణ చేయడం వల్ల ఆకలి అవుతుంది. ఆహారంలో క్రొవ్వు పదార్థాల్ని నియంత్రించినపుడు క్రొవ్వు డిపాజిట్స్ తగ్గి బాడీ వెయిట్ ఒకేలాగా ఉంటుంది. అలాగే ఈ ఈస్ట్రోజెన్ హార్మోన్ ఆకలిని తగ్గిస్తుంది. అందుకే గర్భిణీలు, బాలింతలు, మెనోపాజ్ తర్వాత బరువు పెరుగుతారు. టెస్టోస్టిరాన్ హార్మోన్ ఆకలిని కల్గిస్తుంది. హైపోథాలమస్‌లోని గ్రెలీన్ హార్మోన్ ఆకలిని కల్గిస్తుంది. ఆకలికి తిన్న తర్వాత కోలిసిస్టోకినిన్ (సిసికె) హార్మోన్ వల్ల కడుపు నిండినట్లు ఉంటుంది. లెప్టిన్ హార్మోన్ శక్తికి, జీర్ణక్రియకి , అవయావాల పనికి అవసరం. కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, క్రొవ్వులు, ఫైబర్, తగిన నీరు, సంతృప్తిగా, నెమ్మదిగా తినడం, రెగ్యులర్ ఎక్సర్‌సైజ్ వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. ప్రోటీన్, ఫైబర్ తగ్గడం, లైఫ్ స్టయిల్ అలవాట్లు, బిహేవియర్ ప్రాబ్లమ్స్ వల్ల, లెప్టిన్ హార్మన్ వల్ల, పాంక్రియాజ్‌లోని ఇన్సులిన్ హార్మోన్ వల్ల, హార్మోన్ల ఇంబాలెన్స్, పోషకాహార లోపం, అనారోగ్యాలు, నిద్రలేకపోయినా ఆకలిలో హెచ్చు తగ్గులుంటాయి. ఆకలి బాగా పెరిగినా తగ్గినా అనారోగ్యానికి సంకేతం. ఆకలి నియంత్రణ అనేది కాంప్లెక్స్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. ఆకలిలో మార్పులు అనారోగ్యం ప్రారంభ లక్షణాలు కావచ్చు. ఇవి తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. వయస్సు, ఎత్తు, బరువుకి తాకినట్లు తీసుకునే ఆహారం శక్తి వినియోగాన్ని బట్టి ఉంటుంది. దీన్నే బ్యాలన్స్ ఆకలి అంటారు. ఇది ఆరోగ్యవంతుల్లో కన్పిస్తుంది. ఇది టైమ్ ప్రకారం పోషకాహాన్ని సమపాళ్ళలో మితంగా తీసుకోవడం వల్ల జరుగుతుంది. ఆకలి లేకపోవడాన్ని అనాఫేసియా అని, ఆకలి ఎక్కువగా ఉండడాన్ని హైపర్ ఫేసియా అని అంటారు.



**ఆకలి పోటు:** గ్రెలీన్ హార్మోన్ కడుపు ఖాళీ కాగానే సిగ్నల్స్ పంపగానే కడుపులో ఆసిడ్స్ రిలీజ్ అయి జీర్ణాశయ పొరలపై ప్రభావం చూపడం వల్ల, కండరాల సంకోచం వల్ల నొప్పి వస్తుంది. దీన్నే హంగర్ పెయిన్ లేదా ఆకలిపోట్లు అంటారు. ఇది ఉపవాసం ఉన్నవారిలో, తిన్నా 12–24 గంటలకి వస్తాయి. ఆకలి సంకోచాలు 30 సెకన్లుండి 30–45 నిమిషాల వరకు ఉండి క్రమేణా తగ్గుతాయి. ఇవి కడుపు పైభాగంలో ఎడమ ప్రక్క ఉంటాయి. సహజంగా యుక్త వయస్కులో ఎక్కువగా ఉంటాయి. □

# నెయ్యితో ప్రయోజనాలు

వేడివేడి అన్నంలో కాస్త పప్పు, నెయ్యి వేసుకుని తింటే ఎంత రుచిగా ఉంటుంది? కానీ, ఇప్పుడంతా కెలోరీల లెక్కే. అందుకే, కాస్త ఘాటెక్కువగా ఉన్న కూరలో రెండు చుక్కల నెయ్యి వేస్తానన్నా.. వద్దనేస్తున్నాం, కానీ, రోజూ రెండు చెంచాల ఆవునెయ్యి తింటే మేలంటున్నాయి పలు అధ్యయనాలు. ఎందుకో తెలుసుకుందామా! తినేటప్పుడు మొదటి ముద్దలో రెండు చుక్కలు నెయ్యి కలుపుకొని తింటే సరి. తిన్నది త్వరగా జీర్ణమయ్యేలా చేయడమే కాదు. గ్యాస్ సంబంధిత సమస్యలనూ దరి చేరనివ్వదు.



- నెయ్యిలో పోషకాల మోతాదూ ఎక్కువేనట, ముఖ్యంగా కంటిచూపుని మెరుగుపరిచే విటమిన్ ఎ ఇందులో పుష్కలంగా దొరుకుతుంది. అంతేకాదు దీని నుంచి మనకి అందే మంచి కొవ్వులూ అధికబరువునీ అదుపులో ఉంచుతాయట. అలానే మిటమిన్ 'ఇ' కాలేయాన్ని కాపాడుతుంది. హార్మోన్ల సమతుల్యలత దోహదపడుతుంది.
- వ్యాధినిరోధక శక్తి తక్కు వుండేవారు, నెలసరి ఇబ్బందులతో బాధపడేవారు తప్పనిసరిగా రోజూ రెండు చుక్కలైనా నెయ్యివేసుకుని తీనిండి. ఇది అధిక రక్తస్రావాన్నీ, నొప్పులనీ నివారిస్తుంది. ఇందులో ఉండే బ్యూటెరిక్ ఆమ్లం వ్యాధినిరోధకం శక్తిని పెంచు తుంది. కాల్షియం దంత, ఎముక సంబంధిత సమస్యలనుతగ్గిస్తుంది. ఒంట్లోని మలినాలను పోగొడుతుంది. □

# ఆషాఢమాసం



ఆషాడం దక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్యుడు దక్షిణ దిశగా సంచరిస్తూ కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడు. దీనిని కర్కాటక సంక్రాంతి అని పిలుస్తారు. ఇది ఉత్తరాయణం తర్వాత సరిగ్గా ఆరు నెలల తర్వాత జరుగుతుంది. దక్షిణాయన సమయంలో భక్తులు సప్తమాతృక శక్తి దేవిని, భైరవ స్వామిని, నరసింహస్వామిని మహిషాసురుడిని పూజిస్తారు. చాతుర్మాస్య నాలుగు నెలల పవిత్రకాలం, ఆషాడ మాసంలో శయన ఏకాదశినాడు ప్రారంభమవుతుంది. శయనీ ఏకాదశి, మొదటి ఏకాదశి అని పిలుస్తారు. ఆషాడ మాసంలోని శుక్ల పక్షంలోని పదకొండవ చంద్రరోజునాడు జరుపుకుంటారు వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రకృతికి కొత్త జీవం పోసి రైతులు వరి, ధాన్యం పండిస్తారు. ఇది ఆషాఢ మాసం యొక్క ప్రధాన విశిష్టత. నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో రైతులు మట్టి పండుగలో పాల్గొని ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటూ రుతుపవనాలకు స్వాగతం పలికారు. ప్రజలు ఒకరికొకరు దహీ చియురా (పెరుగుతో కొట్టిన అన్నం) పంచుకోవడంతో పండుగ ముగుస్తుంది. ఇది అశుభకరమైన మాసం అని నమ్ముతారు. వివాహాలు, గృహప్రవేశం వంటి పవిత్రమైన సందర్భాలు నిర్వహించబడవు. కొత్తగా పెళ్లయిన జంటలు కలిసి ఉండేందుకు వీలులేదు. ఆషాఢమాసంలో గర్భందాల్చితే ఎండాకాంలోనే బిడ్డ పుడుతుందని దీని వెనుక శాస్త్రీయ కారణం ఉంది. కాబట్టి వేడి కారణంగా బిడ్డ మరియు తల్లి ఆరోగ్య సమస్యలకు గురవుతారు. ఆషాడ మాసం తర్వాత వచ్చే శ్రావణ మాసంలో దంపతులు మళ్లీ ఒక్కటవుతారు. బాలికలు మరియు మహిళలు తమ అరచేతులు మరియు పాదాలకు మెహందీని పూస్తారు. దీని వెనుక ఉన్న సిద్ధాంతం ఏమిటంటే, వాతావరణ మార్పు చర్మంపై ప్రభావం చూపుతుంది మరియు చర్మ సమస్యలను కలిగిస్తుంది. □

ఆధ్యాత్మికం

# చాడీలు వద్దు !

ఎంత ప్రాణ స్నేహితులైనా.. అప్పుడప్పుడూ వారి మధ్యా చిన్న చిన్న అపార్థాలు చోటుచేసుకుంటాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది ఈ గొడవలు గురించి ఇతర స్నేహితులతో పంచుకోవడం, వారి గురించి నెగెటివ్‌గా చెప్పడం, లేనిపోని చాడీలు చెప్పడం.. వంటివి చేస్తుంటారు. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడమంటే ఇదే అంటున్నారు నిపుణులు. దీనివల్ల మీ గురించి, మీ స్నేహం గురించి అవతలి వారికి నెగెటివ్ అభిప్రాయం ఏర్పడుతుంది. అలాగే మీ ప్రాణ స్నేహితురాలికీ మీపై ఉన్న సదభిప్రాయం దెబ్బతింటుంది. ఫలితంగా గొడవలు మరింత పెద్దవవుతాయి. మీ మధ్య స్నేహబంధమూ సన్నగిల్లుతుంది. ఇన్ని సమస్యలు కొనితెచ్చుకోవడం కంటే ఓపికతో మీరిద్దరే గొడవల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా మీ స్నేహబంధమూ మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. □



# ప్లేయర్ల శాలరీ క్యాప్ రూ.100 కోట్లకు పెంపు




## ఒక్కో ఫ్రాంచైజీ 25 మంది కొనుగోలుకు వీలు

## ఐపిఎల్ వేలానికి బిసిసి ఊహించని ట్విస్ట్

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈలోపే ఎడిషన్‌కు ముందుగా జరిగే ఆటగాళ్ల మెగా వేలం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో తొలి అడుగుగా ఇప్పుడు ఆటగాళ్ల శాలరీ క్యాప్, రిటైన్ తదితర అంశాలపై చర్చలు మొదలయ్యాయి. ఐపిఎల్ మెగా వేలం కోసం నిబంధనలను రూపొందించడానికి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఈ నెలాఖరులో సమావేశం కానుంది. ఇప్పటికే ఫ్రాంచైజీలు తమ డిమాండ్లను క్రికెట్ బోర్డు ముందుంచాయి. ఇందులో ప్రధాన డిమాండ్లను పరిశీలిస్తే జట్టులో 8 మంది ఆటగాళ్లను ఉంచుకోవడం, ఆర్‌టిఎం కార్డ్‌ను కూడా ఉపయోగించడం, వేలం మొత్తాన్ని (శాలరీ క్యాప్) 100 కోట్ల నుండి 120 కోట్ల రూపాయలకు పెంచడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబరులో జరగనున్న ఈ మెగా ఆక్షన్‌కు బోర్డు ఇప్పటికే కొన్ని షరతులు పెట్టింది. ఫ్రాంచైజీలతో జర్చలు జరిపిన క్రికెట్ బోర్డు ఆటగాళ్ల రిటైన్, శాలరీ క్యాప్ విషయంలో స్పష్టత తీసుకుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకూ ప్లేయర్ల శాలరీ క్యాప్ విషయంలో స్థిరంగా పెరుగుదల కనిపిస్తూ వచ్చింది.

2008లో ఈ మొత్తం 5 మిలియన్ డాలర్లుగా (41.75 కోట్ల రూపాయలు) ఉంటే ప్రస్తుతం అది 100 మిలియన్ డాలర్లకు (835.07 కోట్ల రూపాయలు) చేరింది. 2025 ఐపిఎల్ వేలానికి సంబంధించి ఫ్రాంచైజీల శాలరీ క్యాప్ 20 శాతం పెంచేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అన్ని ఫ్రాంచైజీల సిఇఒలు ప్లేయర్ల శాలరీ క్యాప్ పరిమితిని పెంచాలని క్రికెట్ బోర్డును ఇప్పటికే కోరాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 నుండి 2024 మధ్య కాలానికి ఫ్రాంచైజీలకు 5 శాతం శాలరీ క్యాప్ పెరగగా అంటే 95 కోట్ల రూపాయల నుండి 100 కోట్ల రూపాయలకు పెరగ్గా, ఇప్పుడు ఐపిఎల్-2025 మెగా వేలానికి ముందు జీతం పరిమితిని కనీసం 10 నుండి 20 శాతం పెంచాలని ఫ్రాంచైజీల హెడ్‌లు ప్రతిపాదించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను, 8 మంది విదేశీ ప్లేయర్లు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.

అంటే ఈ ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి ఫ్రాంచైజీలకు 110కోట్ల రూపాయల నుండి 120 కోట్ల రూపాయల వరకూ వ్యయం అవుతుంది. ఆమేరకు ఐపిఎల్- 2025 వేలానికి శాలరీ క్యాప్ నిర్ణయించేందుకు దాదాపు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇక కొనుగోలు పరిమితికి సంబంధించి ఆటగాళ్లలో కొంత మందిని అలాగే ఫాంచైజీలు ఉంచుకుం టాయి.



శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను సత్కరిస్తున్న మహారాష్ట్ర సిఎం షిండే

## రోహిత్ మరో ముగ్గురికి ఘనసత్కారం

### రూ.11 కోట్ల నజరానా అందించిన మహారాష్ట్ర సిఎం షిండే

**ముంబయి,జులై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించిన టీమిండియాను మహారాష్ట్ర ముఖ్యమంత్రి సత్కరించారు. వర్షా బంగ్లాలో శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ముగ్గురు టీమ్ సభ్యులను సత్కరించారు. రోహిత్‌శర్మతోపాటు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి ప్రభుత్వ గౌరవాన్ని, భారత్‌ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసారని ప్రశంసించారు. వర్షాబంగ్లాలో టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మను దుశ్శాలువ జ్ఞాపికతో సత్కరించారు. అలాగే టీమ్ సభ్యులు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా సత్కరించి వారి విజయపటిమను అభినందించారు. సిఎం షిండే సూర్యకుమార్‌యాదవ్ ప్రతిభను ప్రత్యేకించి ప్రశంసించారు. టి20 ఫైనల్‌మ్యాచ్‌లో సూర్యకుమార్ క్యాచ్‌తో మ్యాచ్ విజయం వరించిందని,అద్భుత ప్రతిభతో ఎస్కేవై పట్టిన క్యాచ్‌తీరును ప్రశంసించారు. అంతేకాకుండా షిండే ప్రభుత్వం టీమిండియా ప్రపంచకప్‌ను 17 ఏళ్ల తర్వాత సాధించి ప్రతిష్టను ఇనుమడింపచేసిందని చెపుతూ రూ.11 కోట్ల రూపాయలు నగదు పురస్కారాన్ని కూడాప్రకటించారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ప్రపంచకప్‌లో టీమిండియా ఓడించడం తనకెంతో సంతోషం కలిగించిందని అన్నారు. దక్షిణాఫ్రికాతోఫైనల్‌లోసూర్యకుమార్‌యాదవ్ బౌండరీలైన్ వద్ద పట్టిన అద్భుతక్యాచ్ మ్యాచ్ మలుపు తిప్పేసిందన్నారు. మహారాష్ట్ర క్రికెట్‌కు చెందిన పరాస్ మాంబ్రే, అరుణ్ కనాడేలు టీమిండియా సహాయక సిబ్బందిగా తమ పాత్రను విజయవంతంగా నిర్వర్తించారని సీఎం షిండే అభినందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మరికొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.

## కెనడా ఓపెన్‌లో రాణిస్తున్న భారత్ షట్లర్ ప్రియాన్షు

**న్యూ ఢిల్లీ:** కెనడా ఓపెన్ కప్-2024లో భారత్ యువ షట్లర్ తన్యా హేమంత్ రాణిస్తోంది. ఈ నేపథ్యంలో రెండో రౌండ్‌కు చేరింది. కెనడాలోని కల్గరిలో జరుగుతున్న మహిళల సింగిల్స్‌లో తన్యా హేమంత్ 21-11, 21-11తో ఐర్లాండ్‌కు చెందిన రాచెల్‌ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్ మరో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. తొలి రౌండ్‌లో డెన్మార్క్‌పై గెలిచి రెండో రౌండుకు చేరాడు. 39వ ర్యాంక్ రజావత్ 1721, 2116, 2114తో తన కంటే మెరుగైన ప్రత్యర్థి అయిన డెన్మార్క్‌కు చెందిన ఆటగాడు, 8వ సీడ్ రాస్మస్ జెమ్కెను ఓడించాడు.

## పారిస్ ఒలింపిక్స్‌కు ఇండియా అథ్లెటిక్స్ రెడీ



### మొత్తం 28 మందితో కూడిన ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందం

### 26 నుండి ఆగస్టు 11 వరకూ క్రీడలు

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్-2024 కోసం ఇండియా అథ్లెటిక్స్ టీమ్ సిద్దమైంది. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పారిస్ ఒలింపిక్స్ కోసం 28 మంది సభ్యులతో కూడిన భారతీయ ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందాన్ని శుక్రవారం ప్రకటించింది. భారత్ బృందానికి జూవెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా నాయకత్వం వహించనున్నాడు. ఈ విశ్వ క్రీడలు ఈ నెల 26 వ తేదీ నుండి ఆగస్టు 11 వరకూ జరగనున్నాయి. ఈ ఒలింపిక్స్‌లో భారత్‌నుండి 28మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈ బృందంలో 17 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు. ఈట్రాక్ ఫీల్డ్ కంటెంజెంట్‌లో భారత్ గోల్డెన్ బాయ్ మరియు పురుషుల జావెలిన్ త్రో డిఫెండింగ్ ఛాంపియన్ నీరజ్ చోప్రా కీలక పాత్ర వహించనున్నాడు. 26 ఏళ్ల నీరజ్ పారిస్‌లో ఆసియా క్రీడల రజత పతక విజేత కిషోర్ జెనాతో కలిసి పాల్గొననున్నాడు.అతను పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయబోతున్నాడు. అలాగే గత ఏడాది ఆసియా క్రీడల్లో బంగారు పతకంసాధించిన అన్నూరాణి మహిళల జావెలిన్ త్రోఈవెంట్‌లో పాల్గొననుంది. నీరజ్, అన్నుతో పాటు, అవినాష్ సేబుల్, ఆసియాలోని టాప్ పురుషుల షాట్‌పుట్ అథ్లెట్లలో ఒకరైన తజిందర్ పాల్ సింగ్ తూర, మహిళల రేస్ వాకర్ ప్రియాంక గోస్వామి, ముహహ్మద్ అనాస్, అమోజ్ జాకబ్ గత ఒలింపిక్స్ ఎడిషన్‌లో పోటీ పడ్డారు.

## కెనడా ఓపెన్ క్వార్టర్స్‌లోకి త్రిసా, జాలీ ద్వయం



**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక కెనడా ఓపెన్ కప్ మహిళల డబుల్స్‌లో భారత్ యువ షట్లర్ ద్వయం త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్‌లు క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. అలాగే పురుషుల విభాగంలో ప్రియాన్షు రజావత్ ముందంజలో ఉన్నాడు. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీ అదరగొట్టింది. తమ కంటే తక్కువ ర్యాంక్ ద్వయమంఐన నటస్జా అంథోనిసెన్-అలిస్సా ట్రిస్టోనెటోనో జోడీపై త్రిసా, గాయత్రీ ద్వయం విక్టరీ సాధించింది. తొలి సెట్ కోల్పోయినా పట్టు విడవక పోరాడిన త్రిసా, గాయత్రి జంట 17-21, 21-7, 21-8తో అలవోకగా గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కృష్ణ సాయి-అనుమ ద్వయం, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్-రుత్విక జంట ఓటమి పాలయింది. ఇక పురుషుల విభాగంలో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ సైతం క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టాడు. జపాన్‌కు చెందిన తకుమా ఒబయశినితో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో రజావత్ తన రాకెట్ పవర్ చూపించాడు. తన కంటే మెరుగైన ర్యాంకర్ అయిన తకుమాకు రజావత్ వరుస సెట్లలో చుక్కలు చూపించాడు. వరు సెట్లలో 21-19, 21-11తో జయభేరి మోగించి క్వార్టర్స్‌లోకి కాలు మోపాడు. తర్వాత రౌండ్‌లో నాలుగో సీడ్ అండర్స్ అంటోన్సెన్‌తో భారత్ షట్లర్ తలపడనున్నాడు.

## 'అదానీ'పై హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో చైనా హస్తం?:

### మహేశ్ జెర్మలానీ ఆరోపణలు!

**న్యూఢిల్లీ, జులై 5:** అదానీ గ్రూప్, హిండెన్‌బర్గ్ వివాదంపై ప్రముఖ న్యాయవాది మహేశ్ జెర్మలానీ కీలక వ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ నివేదిక వెనక చైనా వర్గాల హస్తం ఉందని ఆరోపించారు. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్, అదానీ గ్రూప్‌పై నివేదికను సిద్ధం చేసేందుకు హిండెన్‌బర్గ్‌ను నియమించుకున్నారని తెలిపారు. అదే సమయంలో దానీ షేర్లలో ట్రేడ్ చేసేందుకు కోటక్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌ను కూడా సంప్రదించారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్‌కు భారత మార్కెట్ల నియంత్రణాధికార సంస్థ సెబి గతవారం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విషయంలో 'సహేతకం కాని ట్రేడింగ్' జరిపిందని ఆరోపణలు చేసింది. నివేదిక విడుదలకు ముందే కింగ్‌డన్‌తో హిండెన్‌బర్గ్ అనుబంధం మొదలైందని అందులో పేర్కొంది. తద్వారా అదానీ కంపెనీల షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకుని నివేదిక విడుదల చేశాక వాటిని వదిలించుకోవడం ద్వారా కింగ్‌డన్ సొమ్ము చేసుకున్నారని ఆరోపించింది. ఇది హిండెన్‌బర్గ్, కింగ్‌డన్ కుట్రలో భాగమని పేర్కొంది. ఈ పరిణామాల ఆధారంగా మహేశ్ జెర్మలానీ తాజాగా ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. అది జెర్మలానీ మాటల్లోనే..హిండెన్‌బర్గ్‌ను అదానీ గ్రూప్‌పై నివేదికను రూపొందించడానికి అమెరికన్ వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్ నియమించారు. అదానీ షేర్లలో ట్రేడింగ్ కోసం ఆఫ్‌షోర్ ఫండ్, ఆఫ్‌షోర్ ఖాతాల ఏర్పాటుకు కోటాక్ మహీంద్రా ఇన్వెస్ట్‌మెంట్‌ని కింగ్‌డన్ సంప్రదించారు.




అలా కోటాక్ ఇండియా ఆపర్చునిటీ ఫండ్ (కెఐఒఎఫ్) ఉనికిలోకి వచ్చింది. హిండెన్‌బర్గ్ నివేదిక తయారీకి ముందే మారిషస్ మార్గంలోఅదానీ షేర్లలో కెఐఒఎఫ్ పెద్ద షార్ట్ పొజిషన్‌లను తీసుకుంది. దీని కోసం 'కింగ్‌డన్ మాస్టర్ ఫండ్' నిధులు అందించింది. ఈ ఫండ్‌లో కింగ్‌డన్ భార్య అన్లాచెంగ్‌తో సహా ఆయన కుటుంబానికి గణనీయ వాటాలున్నాయి. అన్లా చెంగ్ ఒక చైనీస్ అమెరికన్. అమెరికాలో చైనీస్ ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఆమె చైనా ప్రాజెక్ట్ అనే చైనా అనుకూల మీడియా సంస్థలను నిర్వహించారు. వీటికి అక్కడి కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధం ఉందని ఆరోపణలు రావడంతోఅవి మూతపడ్డాయి అంటూ హిండెన్‌బర్గ్ వెనక చైనా వర్గాల హస్తం ఉందని జెర్మలానీ ఆరోపించారు.

## వరల్డ్‌లోనే ఫస్ట్ సిఎన్‌జి బైక్..

**ముంబై, జులై 5:** ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి బైక్‌ను ప్రముఖ ఆటో దిగ్గజం బజాజ్ ఆటో శుక్రవారం విడుదల చేసింది. ఫ్రీడమ్ 125 పేరుతో దీన్ని లాంచ్ చేసింది. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఉపరిత రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. సిఎన్‌జితో పాటు పెట్రోల్‌తో కూడా నడిచే విధంగా ట్విన్ ట్యాంక్‌ను అమర్చారు. పెరిగిన పెట్రోల్ ధరల నుంచి వాహనదారులకు ఈ బైక్ ఊరట నిస్తుందని బజాజ్ ఆటో తెలిపింది. ఫ్రీడమ్ 125 బైక్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. ఫ్రీడమ్ డిస్క్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ వేరియంట్లలో ఈ బైక్ లభిస్తుందని బజాజ్ ఆటో పేర్కొంది. డ్యూయల్ టోన్ కలర్‌తో ఏడు రంగుల్లో ఈ బైక్ లభిస్తుందని తెలిపింది. 125 సిసి ఇంజిన్ కలిగిన ఫ్రీడమ్ 125లో 2 కేజీల సిఎన్‌జి ట్యాంక్, 2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్ ఉంటుంది. రెండూ కలిపి 330 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఇంజిన్ 9.5 పిఎస్ పవర్, 9.7 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తు చేస్తుంది. సిఎన్‌జి, పెట్రోల్ ట్యాంక్‌ను సీటు కింద అమర్చారు. ఈ బైక్ 11 రకాల సేఫ్టీ టెస్టుల్లో పాస్ అయ్యిందని కంపెనీ తెలిపింది. ప్రమాదాలు జరిగినప్పుడు సిఎన్‌జి లీక్ కాకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. సాధారణ పెట్రోల్ బైక్‌తో పోలిస్తే 50శాతం తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో ఈ బైక్ నడుస్తుందని, కేవలం ఐదేళ్లలోనే రూ.75 వేల వరకు దీంతో ఆదా చేసుకోవచ్చని బజాజ్ ఆటో పేర్కొంది. సిఎన్‌జి, పెట్రోల్ మోడల్ ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చని కంపెనీ చెబుతోంది. బైక్‌ను ఆపకుండానే ఫ్యూయెల్ ఆప్షన్‌ను మార్చుకోవచ్చని తెలిపింది. బ్లూటూత్ కనెక్టివిటీతో కన్సోల్, మోనో షాక్ సస్పెన్షన్, పొడమైన సీటుతో ఈ బైక్ వస్తోంది. ఎల్ఇడి రౌండ్ హెడ్‌ల్యాప్ అమర్చారు.



## గ్యాస్ సిలిండర్లకు క్యూఆర్ కోడ్!


**న్యూఢిల్లీ, జులై 5:** లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి) సిలిండర్లకు త్వరలో క్యూఆర్ కోడ్‌లతో వస్తాయని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. సిలిండర్లకు క్యూఆర్ కోడ్ చర్చ కొనసాగుతోందని చెప్పారు. క్యూఆర్ కోడ్ ఇవ్వడం వల్ల సిలిండర్ల సరఫరాలో అవకతవకలు తగ్గుతాయని అన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ల ట్రాకింగ్, ట్రేసింగ్, ఇన్వెంటరీ నిర్వహణను మెరుగుపరచడంలో సహాయపడతాయని వివరించారు. సిలిండర్ల క్యూఆర్‌కోడ్ ముసాయిదా గ్యాస్ సిలిండర్ రూల్స్ (జిసిఆర్)లో పొందుపరిచినట్లు వివరించారు. తుది నోటిఫికేషన్ త్వరలో వెలువడుతుందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పెట్రోలియం పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పనితీరులో సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో పెట్రోలియం, పేలుడు పదార్థాలు, బాణసంచా, ఇతరసంబంధిత పరిశ్రమల ప్రముఖులనుంచి అభిప్రాయాలను కోరేందుకు దేశ రాజధానిలో జరిగిన వాటాదారుల సంప్రదింపులలో మంత్రి ఈ ప్రకటన చేశారు. ఈసమావేశాన్ని పరిశ్ర మల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) ఏర్పాటు చేసింది. డిపిఐఐటి కింద పనిచేసే పెసో, 1884 ఎక్స్‌ప్రోజిన్స్ చట్టం, 1934పెట్రోలియం చట్టం నిబంధన లను నియంత్రించే కీలక బాధ్యతను పర్యవేక్షిస్తుంది. సమావేశంలో గోయల్ పిఇఎస్ఒ ద్వారా మంజూరు చేయబడిన లైసెన్సుల కోసం లైసెన్సింగ్ ఫీజులో మహిళా పారిశ్రామిక వేత్తలకు 80శాతం, ఎంఎస్ఎంఇలకు 50శాతం రాయితీని ప్రకటించారు.



# వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి కొనుగోళ్ల మద్దతుతో కాస్త గట్టెక్కాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లలో అమ్మకాలు సూచీలను పడేయగా, జియో ఐపిఒ వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు సూచీలను కొంతవరకు నిలబెట్టాయి. సెన్సెక్స్ ఉదయం 79,778.98 పాయింట్ల వద్ద ఆరంభంలోనే నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,478.96 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివర్లో కోలుకుని చివరికి 53.07 పాయింట్ల లాభంతో 79,996.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.70 పాయింట్ల లాభంతో 24,323.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48 గా ఉంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 87.30 డాలర్లు, బంగారం ఔన్సు 2371 డాలర్ల వద్ద ట్రేడయింది.

## ఎయిర్‌టెల్ కస్టమర్ల డేటా లీక్!

**ముంబై, జులై 5:** ప్రముఖ టెలికం సంస్థ భారతీఎయిర్‌టెల్ ఓ వివాదం చుట్టుముట్టింది. దాదాపు 37.5 కోట్ల మంది కస్టమర్ల వ్యక్తిగత వివరాలు హ్యాకింగ్‌కి గురైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా వీటిని ఎయిర్‌టెల్ తీవ్రంగా ఖండించింది. 'న్యూజెన్' పేరుతో ఉన్న హ్యాకర్, ఓ డేటాబేస్‌ను ఉంచాడు. దాన్ని ఎయిర్‌టెల్ కస్టమర్లకు సంబంధించిన డేటాగా పేర్కొన్నాడు. దాంట్లో యూజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి తదితర వివరాలు ఉన్నాయని తెలిపాడు. కావాల్సిన వారు 50 వేల డాలర్లు చెల్లించి యాక్సెస్ చేసుకోవచ్చని చెప్పుకొచ్చాడు. అఇయతే ఆ డేటా బేస్‌లో నిజంగానే కస్టమర్ల వ్యక్తిగత వివరాలు ఉన్నాయా? అనేది ఎవరూ ధ్రువీకరించలేదు. ఈ వార్తల్ని ఎయిర్‌టెల్ అధికార ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. తమ సెక్యూరిటీ వ్యవస్థలోకి ఇతరులు చొరబడిన ఆనవాళ్లు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తి చేశామని తెలిపారు. ఎలాంటి లోసుగులు గుర్తించలేదన్నారు. సంస్థ ప్రతిష్టను దిగజార్చడానికి కొంతమంది చేస్తున్న కుట్రగా ఆయన అభివర్ణించారు.




## క్షీణించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేరు

**ముంబై, జులై 5:** ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన మొదటి వ్యాపార అప్డేట్స్ నివేదించిన తర్వాత, అడ్వాన్సులు, డిపాజిట్లు రెండింటిలో వరుస పతనాన్ని చూపించిన తర్వాత శుక్రవారం ప్రారంభ ఒప్పందాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్ దర 4శాతానికిపైగా క్షీణించింది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అడ్వాన్సులు 0.8శాతం క్వార్టర్ ఆన్ క్వార్టర్ (క్యూఒక్యూ) మార్చి 2024 చివరి నాటికి రూ.25.1 లక్షల కోట్ల నుంచి జూన్ 2024 చివరి నాటికి రూ.24.87 లక్షల కోట్లకు పడిపోయాయి. ఏదేమైనా, బ్యాంకు అడ్వాన్సులు సంవత్సరానికి ఆధారంగా రూ.16.30 లక్షల కోట్ల నుంచి 52.6శాతం పెరిగాయి. 2025 మొదటి త్రైమాసికంలో డిపాజిట్లు రూ.23,79,000 కోట్లు, రూ.19,13,100 కోట్ల నుంచి 24.4శాతం వృద్ధిని నమోదు చేశాయి. మొత్తం డిపాజిట్ల మార్చి 31, 2024 నాటికి ఊ.23,79,800 కోట్లతో పోలిస్తే డిపాజిట్లు ఒకేస్థాయిలో ఉన్నాయి. జులై 2023 విలీన ప్రభావం మినహా బ్యాంకు డిపాజిట్లు జూన్ 30, 2023 కంటే 16.5శాతం పెరిగాయని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తక్కువ ధర డిపాజిట్ల కరెంట్, సేవింగ్స్ ఖాతాల నిష్పత్తి నిష్పత్తి మార్చి 2024చివరి నాటికి 38.2శాతంనుంచి జూన్ 2024 చివరినాటికి 36.3 శాతం తగ్గింది. మొదటి త్రైమాసికంలో లిక్విడిటీ కవరేజ్ నిష్పత్తి మునుపటి త్రైమాసికంలో 115 శాతంతో పోలిస్తే 123 శాతానికి మెరుగుపడింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.